
epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

నల్లగొండ

బుధవారం 30 ఆగస్టు 2017



20

## తాగునీటికి

# ప్రత్యామ్నాయం



**నల్లగొండకు సాగర్ నుంచి, హైదరాబాద్‌కు సింగూరు జలాలు**

**మంగళవారం రాత్రి నుంచే పాటించాలని సీఎం ఆదేశం**


**డిసెంబర్‌కు ఉదయసముద్రం సిద్ధం చేయాలి : మంత్రి హరీష్‌రావు**

జిల్లాలో నీటి ఎద్దడిపై సీఎం కేసీఆర్ స్పందించారు. మంగళవారం హైదరాబాద్‌లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో తాగునీటికి ప్రత్యామ్నాయ మార్గాలు సూచిస్తూ మంగళవారం అర్ధరాత్రి నుంచే అమలు చేసేలా ఆదేశాలు జారీ చేశారు.

20

## రాచమార్గానికి

# రాజముద్ర కరువు




**మిర్యాలగూడ-సూర్యాపేట రహదారికి దక్కని ఎన్‌హెచ్ గుర్తింపు**

**రెండు వాణిజ్య పట్టణాల మధ్య ప్రయాణానికి ఇక్కట్లు**

**సిరిసిల్ల-పేట రహదారిని శెట్టిపాలెం వరకు విస్తరిస్తే ప్రయోజనం**


**అద్దంకి-నార్కట్‌పల్లి రోడ్డుకు అనుసంధానం**

**మెరుగుపడనున్న రవాణా సౌకర్యం**

(మిర్యాలగూడ)

ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదించిన మిర్యాలగూడ-సూర్యాపేట రోడ్డుకు జాతీయ రహదారి (ఎన్‌హెచ్) హోదా దక్కకపోగా, విస్తరణకు సైతం నోచుకోక రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మహారాష్ట్రలోని సీరోంచ పట్టణం నుంచి కరీంనగర్, జనగాం, సూర్యాపేట, మిర్యాలగూడ మీదుగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టు వరకు జాతీయ రహదారిగా మార్చాలన్న ఉమ్మడి రాష్ట్రంలోని ప్రతిపాదన ప్రస్తుతం మరుగున పడింది.

7



**రైతులు, మూగజీవాలను బలిగొంటున్న విద్యుత్ తీగలు**

**పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడుతున్న కుటుంబాలు**

**క్షేత్ర స్థాయిలో పట్టించుకోని సిబ్బంది**

## ఉసురు తీస్తున్న

# యమపాశాలు

(నల్లగొండ టౌన్)

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. నాసి రకం పరికరాలు రైతన్నల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. తెగి పడుతున్న తీగల కారణంగా ఏటా విద్యుదాఘాతానికి గురై రైతులతోపాటు మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి. క్షేత్ర స్థాయి సిబ్బంది సకాలంలో స్పందించక పోవడంతో రైతులే స్తంభాలు ఎక్కి మరమ్మతులు చేసుకోవాల్సి వస్తుండటంతో విద్యుదాఘాతానికి గురవుతున్నారు. గడిచిన ఏడాది కాలంగా అధికారిక లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో 39 మంది విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు.

7



తిప్పర్తి మండలంలో విద్యుదాఘాతానికి గురైన రైతు మృతదేహంతో బంధువుల ఆందోళన (ఫైల్)

## జిల్లాకు రూ.22కోట్ల

# సీఎం నిధులు

- పాలమూరు-డిండి నీళ్లపై ప్రభుత్వం ప్రత్యేక ప్రతిపాదన
- కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో భిక్షమెత్తుకోవాల్సిందే
- ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి

6 లో

## కడుపుకోత మిగులుస్తున్న

# ర్యాగింగ్

- బాధితులుగా నిన్న రిషితికేశ్వరి, నేడు సహస్ర
- సరదాపేరుతో ర్యాగింగ్ చేస్తే అరెస్టులు, శిక్షలు తప్పవంటున్న పోలీసులు

స్పెషల్...

# నీలగిరిని ముంచెత్తిన వాన



నల్లగొండలో కురుస్తున్న వర్షం

20

# ఉచ్చు బిగుస్తోంది!

**మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రెండు ఇంక్రిమెంట్లు కట్**

**ఫీజులు మింగిన సూత్రధారి సస్పెన్షన్‌కు రంగం సిద్ధం**

6

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రభుత్వాలు వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులు పోరుబాట పట్టారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నిర్బంధంగా అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తూ ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయంపై ప్రభుత్వ ఉద్యోగులు భగ్గుమంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానం ప్రకటించిన అనంతరం ఉద్యోగుల కోసం వివిధ రకాల ప్రయోజనం కలిగించే విధంగా ఫ్యామిలీ పెన్షన్, డెత్ గ్రాట్యుటీలకు సంబంధించిన జీవోలు జారీ చేసినప్పటికీ ఉద్యోగులు మాత్రం సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వ ఉద్యోగులంతా ఏకమై దీనిపై సమర శంఖం పూరిస్తున్నారు. ఈ విధానాన్ని పూర్తిగా రద్దు చేసే వరకు పోరాటాలను విడిచేది లేదని స్పష్టం చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే జిల్లాలో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు అనేక రూపాల్లో నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టారు. సీపీఎస్ రద్దు కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు 19 ఉపాధ్యాయ సంఘాలు ఏకమై (జాక్టో)ను ఏర్పాటు చేశాయి. జాక్టో పిలుపు మేరకు సెప్టెంబర్ 1వ తేదీన ఉపాధ్యాయులంతా సామూహిక సెలవులు పెట్టేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ రోజును పెన్షన్ విద్రోహదినంగా పాటించడానికి సిద్ధమవుతున్నారు.

- (నల్లగొండ విద్య/ సూర్యాపేట అర్బన్)



# పెన్షన్.. టెన్షన్..

- రద్దు కోసం ఉద్యోగుల పోరు బాట
- సెప్టెంబర్ 1న సామూహిక సెలవు
- సీపీఎస్ రద్దు చేసే వరకు ఉద్యమం ఆగదంటున్న ఉద్యోగులు

## సీపీఎస్ అంటే..

సీపీఎస్ అంటే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్. దీన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఉద్యోగుల భవిష్యనిధి(పీఎఫ్) స్థానంలో ఈ సరికొత్త విధానాన్ని కేంద్రప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రవేశపెట్టింది. దీని ప్రకా రం 2004 సంవత్సరం తర్వాత నియామకమైన ఉద్యోగులంతా ఈ స్కీమ్ పరిధిలోకి వస్తారు. ఈ స్కీమ్‌ను కేవ లం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసమే ప్రవేశ పెట్టినప్పటి కీ ఆ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ విధానాన్ని అనుసరించవచ్చని సూచించటంతో తెలంగాణ ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా అమలు చేసింది. ఈ విధానంపై పూర్తి విచక్షణాధికారం రాష్ట్ర ప్రభుత్వంపై ఉం టుంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు సీపీఎస్‌ను రాష్ట్రాల్లో అమలు చేయాలని లేకున్నా ప్రభుత్వం సీపీఎస్‌ను ఉద్యోగులపై రుద్దటంతో ఉద్యోగ సంఘాలు పోరాటానికి సిద్ధమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల అనాలోచిత నిర్ణయాల ఫలితంగా తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు ఈ విధానంలోకి వచ్చారు. ఈ విధానాన్ని అమలు చేసే ముందు ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ సంఘాల అభిప్రాయాన్ని తీసుకోకుండా ఏకపక్షంగా అమలు లోకి తీసుకు రావటంతో ఆ ఉద్యోగుల్లో ఆగ్రహం వెల్లువెత్తుతోంది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ, ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్నారు.

## సీపీఎస్ కంటే పాత విధానమే మేలు..

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం కంటే పాత పెన్షన్ విధానమే ఉద్యోగులకు మేలు చేకూరుస్తుందని పలువురు ఉద్యోగుల పేర్కొంటున్నారు. పాతవిధానం ప్రకారం ఉద్యోగులు భవిష్య నిధి కోసం ప్రతి నెల కొంత మొత్తాన్ని పొదుపు చేస్తే .. దీనికి ప్రభుత్వం కొంత మ్యాచింగ్ కలిపి జమచేస్తుంది. ఉద్యోగి పదవీ విరమణ అనంతరం వడ్డీతో సహా దాచుకున్న మొత్తం సొమ్మును పొందటంతో పాటు క్యాడర్‌ను బట్టి నిర్ణీత గ్రాట్యుటీ, పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్, కమ్యూటేషన్‌ను పొందేవారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సీపీఎస్ విధానం పాత పెన్షన్ విధానానికి పూర్తి విరుద్ధంగా ఉంది. ఈ విధానం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో నష్టపోయే ప్రమాదంతోపాటు ఉద్యోగ విరమణ అనంతరం ఎలాంటి ప్రయోజనాలను పొందే అవకాశం లేకుండా పోయింది. క్యాడర్‌ను బట్టి ఉద్యోగి బేసిక్‌లో డీఏ 10శాతం ఎంతైతే అంత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు వేసి ఆ మొత్తాన్ని శాశ్వత ఉద్యోగ విరమణ ఖాతాలో జమ చేస్తుంది. ఈ ఖాతాలో ఉన్న సొమ్మును ఎన్ఎస్‌బీఎల్ అనే ప్రైవేట్ సంస్థ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడుతుంది. ఈసంస్థకు చెందిన ఫండ్ మేనేజర్లు రకరకాల సంస్థల్లో పెట్టుబడులు పెడతారు. మన రాష్ట్రంలో ఎక్కువగా ఎల్ఐసీ, యూటీఐ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌తో పాటు వివిధ కంపెనీల్లో పెట్టుబడులు పెడతారు.

## సీపీఎస్ రద్దు కోసం అనేక పోరాటాలు..

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీపీఎస్ రద్దు కోసం వివిధ ప్రభుత్వఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలో అనేక రకాల పోరాటాలను నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సీపీఎస్ రద్దు కోసం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు మండల స్థాయినుంచే పోరుబాట పట్టారు. మండల, జిల్లా కేంద్రాల్లో ఆయా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.అందులో భాగంగా జాక్టో ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అదే విధంగా సెప్టెంబర్ 1వ తేదీన అన్ని సంఘాలఆధ్వర్యంలో ఉద్యోగులు సామూహిక సెలవును పెట్టి తమ ఆకాంక్షను తెలియజేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

## 19 సంఘాలతో జాక్టో ఆవిర్భావం..

సీపీఎస్ విధానం రద్దు కోసం ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున పోరు బాట పట్టారు. ప్రభుత్వంపై ఉద్యమించి సీపీఎస్‌ను రద్దు చేసేందుకు పోరాటాలు ముమ్మరం చేశారు. అందులో భాగంగా 19 ఉపాధ్యాయ సంఘాలకు పోరాటాలను ఉధృతం చేసేందుకు 'జాక్టో'ను ఏర్పాటు చేశారు. ఇందులో ఎస్టీయూటీఎస్, టీపీఆర్‌టీయూ, టీటీయూ, టీఆర్‌టీయూ, టీటీఎఫ్, బీటీఏ, టీడీటీఎఫ్, టీఎస్‌టీఎఫ్, ఎస్ఎల్‌టీఏ, టీఎస్‌టీయూ, ఏటీఏ, ఎస్‌యూపీఏ, ఏటీజీ, టీజీహెచ్ఎం, టీఏటీజీ, పీటీఏటీఎస్, ఎంటీయూ, టీఎస్‌టీ, డబ్ల్యూటీయూ సంఘాలు ఈ జాక్టోలో భాగస్వాములుగా ఉన్నారు.

## సీపీఎస్‌తో ఉద్యోగులకు తీవ్ర నష్టం..

సీపీఎస్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఈ విధానంలో గ్రాట్యుటీ, పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్, కమ్యూటేషన్ల వంటివి ఉద్యోగులు పొందే అవకాశం లేదు. ఉద్యోగి చనిపోతే దహన సంస్కారాలకు రూ.15 వేలు మినహా అదనపు ప్రయోజనం ఈ విధానం ద్వారా లేదు. ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగి తను దాచుకున్న సొమ్ము పూర్తిగా తీసుకోవటానికి వీల్లేదు. ఉద్యోగి వాటా 60 శాతంలో 30 శాతం ట్యాక్సు మినహాయింపు పోను మిగిలిన సొమ్ము అందిస్తారు. దీని ప్రకారం ఓ ఉద్యోగి రూ.60 లక్షలు దాచుకుంటే అందులో 30 శాతం అంటే రూ.18 లక్షలు పోగా రూ.42 లక్షలు మాత్రమే ఇస్తారు. మిగిలిన 40 శాతం ఉద్యోగుల పొదుపును షేర్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టి వచ్చే వడ్డీని 12 నెలల దామాషాలో విభజించి ఏడాదికి పింఛన్ ఇస్తారు.

ఈ విధానంలో ఉద్యోగుల సొమ్మును స్టాక్ మార్కెట్‌లో పెట్టటం ద్వారా మార్కెట్ ఒడిదుడుకుల మీద ఆధారపడి ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాలు ఉంటాయి. జాతీయ, అంతర్జాతీయ అంశాలతో ప్రభావితమయ్యే మార్కెట్ కుప్పకూలితే ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతినే అవకాశాలుంటాయి.

## సీపీఎస్ రద్దు చేసేంతవరకు పోరాటం..



ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదు. సీపీఎస్ విధానంతో ఎంతో మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముంది. ఇందుకోసం అనేక రకాల పోరాటాలు నిర్వహించాం. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు 19 ఉపాధ్యాయ సంఘాలతో జాక్టోను ఏర్పాటు చేశాం. సెప్టెంబర్ 1వ తేదీన జాక్టో పిలుపు మేరకు ఉద్యోగులంతా సామూహిక సెలవు పెట్టనున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగులకు న్యాయం చేయాలి.

**- గణపురం భీమయ్య, టీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి**

## పాత పెన్షన్ విధానం కొనసాగించాలి..



ఉద్యోగుల కుటుంబాలకు ప్రమాదకరంగా పరిణమించిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలి. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలి. ప్రభుత్వం ఉద్యోగులకు న్యాయం చేయాలి. తక్షణమే 653, 654, 655 జీవోలను రద్దు చేసి సీపీఎస్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ సదుపాయం కల్పించాలి.

**- పడిదల సురేష్, తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు**

---

మన దేవాలయం

# పిలిస్తే పలికేతల్లి పొలిమేర ముత్యాలమ్మ



**దామరచర్ల :** మండలకేంద్రం శివారులో కొలువైన పొలిమేర ముత్యాలమ్మ తల్లి నిత్యపూజలతో విరాజిల్లుతుంది. పొలిమేరలో ఉంటూ ప్రజలను దుష్టశక్తుల భారీనుంచి కాపాడుతుందని ప్రజల నమ్మకం. దామరచర్ల, తాళ్లవీరప్పగూడెం గ్రామాల ప్రజలు గత పాతికేళ్ల క్రితం అమ్మవారికి ఆలయం నిర్మించారు. ప్రతియేడు అమ్మవారి జాతరను ఘనంగా జరుపుకొంటారు. ఈసందర్భంగా ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. దామరచర్ల- తాళ్లవీరప్పగూడెం రోడ్డుగుండా శుభకార్యాలకు వెళ్లే ప్రజలు అమ్మవారి దర్శనం చేసుకొని ఆశిస్సులు పొందుతారు. కోరిన కోర్కెలు తీర్చేతల్లిగా భక్తుల విశ్వాసం.

## ప్రజల సహకారంతో అభివృద్ధి..

పరిసర గ్రామాల ప్రజల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం. నిత్యం అమ్మవారిని దర్శించుకొనేందుకు భక్తులు వస్తుంటారు. రైతులు వ్యవసాయ సాగుకు ముందు అమ్మవారి ఆశిస్సులు పొందుతారు.

**- గడ్డం వెంకటేశ్వర్లు, ఆలయ నిర్వాహకుడు**

---

# రెగ్యులర్ కోసం కార్మికుల ఆవేదన




దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల్లో వివిధ ప్రభుత్వరంగ సంస్థల్లో సుమారు 100 మంది కార్మికులు కాంట్రాక్ట్ పద్దతిన విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రెగ్యులర్ చేస్తామని చెప్పటంతో కార్మికుల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. విద్యుత్, గురుకుల, కస్తూర్బాలతోపాటు పలు శాఖల్లో కాంట్రాక్ట్ పద్దతిలో కార్మికులు అటెండర్ మొదలుకొని విద్యాబోధన వరకు విధులు నిర్వహిస్తున్నారు. గడచిన మూడేళ్ల కాలంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న కొందరు కార్మికులకు మాత్రమే రెగ్యూలర్ చేశారు. దీంతో మిగిలిన కార్మికులు రెగ్యూలర్ కోసం ఎదురుచూస్తున్నారు.

## ఎన్నికల హామీని అమలు చేయాలి



తక్కువ వేతనాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హత కలిగిన ప్రతి కార్మికుడ్ని రెగ్యులర్ చేస్తామని ప్రకటించింది. ప్రభుత్వం ఆదిశగా ముందుకు కదలి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి.

**- పాపానాయక్, సీపీఎం నాయకులు**

## అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడంటూ హెచ్‌ఎంపై విద్యార్థినుల ఫిర్యాదు

**హాలియా:** విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడంటూ హాలియా హైస్కూల్ హెచ్ఎం గుండా కృష్ణమూర్తిపై ఆ పాఠశాల 8, 9వ తరగతి విద్యార్థినిలు అనుముల ఎంఈవో తరి రాముకు ఫిర్యాదు చేశారు. మరో ఫిర్యాదు కాపీని డీఈవోకు మంగళవారం పంపారు. కొన్ని నెలలుగా సదరు హెచ్ఎం రెండు తరగతుల విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్నాడని, ఇంటి దగ్గర చెప్తే టీసీలు ఇచ్చి పంపిస్తానంటూ బెదిరిస్తున్నాడని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ హెచ్ఎం మాకొద్దని విద్యార్థినులు ఫిర్యాదులో తెలిపారు. ఇదే విషయంపై పాఠశాలలో మంగళవారం బయట వ్యక్తులు వచ్చి గొడవ చేసి 100 కాల్ కు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సదరు హెచ్ఎంని స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని, కేసు నమోదు చేయలేదని ఎస్ఐ సతీష్ వివరణ ఇచ్చారు. ఇదే విషయంపై ఎంఈవో వివరణ కోరగా పాఠశాల విద్యార్థినులు ప్రధానోపాధ్యాయుడిపై ఫిర్యాదు చేశారని ఇదే విషయాన్ని డీఈవోకు తెలియపరిచానని దీనిపై సమగ్ర విచారణ జరపనున్నట్లు తెలిపారు.

## మహిళపై దాడి చేసిన యువకుడి అరెస్ట్

**తిరుమలగిరి(సాగర్):** మహిళపై కత్తితో దాడి చేసిన యువకుడిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఏఎస్ఐ ఎల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం అల్వాల గ్రామానికి చెందిన పగిడిమర్రి జ్యోతిపై అదే గ్రామానికి చెందిన దోరేపల్లి చంటి అనే వ్యక్తి సోమవారం కత్తితో దాడి చేశాడని బాధితురాలి భర్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయంలో దర్యాప్తు చేసిన పోలీసులు అత్యాచార, హత్యాయత్నం కేసు నమోదు చేసి, నిడమనూరు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా అతడిని మిర్యాలగూడ జైలుకు రిమాండ్ చేశారు.

## రామగిరిలో పోలీసుల తనిఖీలు

**నల్లగొండ క్రైం :** జిల్లా కేంద్రంలోని రామగిరిలో నల్లగొండ టూ టౌన్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకుండా ముందస్తుగా సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహనదారులను, ఆటోవాలాలను, కార్లను తనిఖీ చేసి వారి వివరాలను సేకరించారు. వినాయక ఉత్సవాల ముగింపు వరకు జిల్లా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**కనగల్ :** మండలంలోని పగిడిమర్రి గ్రామ వాగు నుంచి ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం దర్వేశిపురం స్టేజీ సమీపంలో పట్టుకున్నట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

# నకిలీ సర్టిఫికెట్లు విక్రయించి .. పోలీసులకు చిక్కి

**● బీఈడీ కోర్సులో సీట్లిప్పిస్తానని బడా మోసం ● సోమవారిగూడెం హెచ్ఎం బాగోతం బట్టబయలు ● జైలు పాలైన పెద్ద సారు**

**నిడమనూరు:** విద్యార్థులను తీర్చి దిద్ది వారిని భావి పౌరులుగా తయారు చేయాల్సిన ఉపాధ్యాయుడు నకిలీ ధ్రువపత్రాల తయారీ ముఠాలో సభ్యుడిగా చేరాడు. నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తూ ఎంతో మందిని మోసం చేశాడు. ఏడాదిలో ఉద్యోగ విరమణ కూడా చేయనున్న అతడు చివరికి పోలీసులకు చిక్కి సస్పెండై జైలు పాలయ్యాడు. నిడమనూరు మండల పరిధిలోని ముప్పారం శివారు సోమవారిగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కస్తూరి నందికేశ్వర్ నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠాలో గతంలోనూ పోలీసులకు చిక్కి ఉద్యోగం నుంచి సస్పెండ్ అయ్యాడు. ఓ ఏడాదిలో పదవీ విరమణ చేయనున్న దశలో తాజాగా మరోసారి పోలీసులకు చిక్కి అరెస్టయ్యాడు. బీఈడీలో సీట్లు ఇప్పిస్తానని ఎంతో మంది అమాయక విద్యార్థులను మోసగించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

***పక్కా ప్రణాళికతో మోసం..***

నల్లగొండకు చెందిన నందికేశ్వర్ ముప్పారం ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా పని చేస్తున్న సమయంలో అంజనపల్లికి చెందిన వంగాల లచ్చిరెడ్డితో పరిచయం ఏర్పడింది. ఆయన ప్రకాశం జిల్లాలోని ఓ బీఈడీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ మిర్యాలగూడలో ఒకేషనల్ సంస్థను ఏర్పాటు చేశారు. లచ్చిరెడ్డి, నందికేశ్వర్ కలిసి హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ కు చెందిన హంసరాజు, సుభాష్ వద్ద నకిలీ రబ్బరు స్టాంపులు తయారు చేయించుకొని నకిలీ ధ్రువపత్రాలు తయారు చేసి విక్రయించే వారు. హైదరాబాద్‌లోని వనస్థలిపురంకు చెందిన నందికేశ్వర్ బంధువు కార్తీక్ కూడా ఈ ముఠాలో సభ్యుడు. ధ్రువపత్రాలు విక్రయిస్తున్నందుకు కార్తీక్‌కు కమీషన్లు ఇచ్చేవారు. విశ్వ విద్యాలయాల పేరుతో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి విక్రయించారు. నకిలీ సర్టిఫికెట్లతో మోసపోయిన కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడంతో ఉద్యోగం నుంచి సస్పెండ్ అయ్యాడు. కొంతకాలం ఇంటి వద్దనే ఉన్నాడు. ఎలాగోలా మునుగోడు మండలంలోని ఓ పాఠశాలలో చేరి అనంతరం ఉపాధ్యాయ కౌన్సెలింగ్‌లో బదిలీపై సోమవారిగూడెం పాఠశాలలో హెచ్ఎంగా చేరాడు. కానీ నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠాలో తాజాగా మళ్లీ పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ నెల 14న హైదరాబాద్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు నకిలీ ధ్రువపత్రాలు తయారు చేస్తున్న ముఠాను పట్టుకున్నారు. ముఠాలోని నందికేశ్వర్, లచ్చిరెడ్డి సహా ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద అధిక సంఖ్యలో నకిలీ ధ్రువపత్రాలు, ఇతరత్రా ప్రింటింగ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ అంబేద్కర్ కళాశాల, తెలంగాణ అంబేద్కర్, తెలంగాణ ఎస్ఎస్‌సీ, ఏపీ ఇంటర్, అన్నామలై యూనివర్సిటీ, ఉత్తర్‌ప్రదేశ్ హిందీ విద్యాలయం, మదురై కామరాజ్, గుంటూరు, నాగార్జున, బెంగుళూరు తదితర విద్యాలయాల పేరిట నకిలీ ధ్రువపత్రాలు తయారు చేసి అమాయక విద్యార్థులకు విక్రయించి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.



పోలీసులు అరెస్ట్ చేసిన నకిలీ ధ్రువపత్రాల తయారీ ముఠా(ఫైల్)

# మాంసం తరలిస్తున్న వాహనం పట్టివేత

**కొర్లపహడ్(కేతేపల్లి):** హైదరాబాద్‌కు మాంసం లోడుతో వెళుతున్న ఓ వాహనాన్ని కేతేపల్లి పోలీసులు పట్టుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మాంసం లోడుతో వెళుతున్న మినీ వ్యానును కొర్లపహడ్ టోల్‌ప్లాజా వద్ద పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న కేతేపల్లి ఎస్ఐ కోమండ్ల రజనీకర్ హుటాహుటిన టోల్‌ప్లాజాకు చేరుకుని వాహనంలోని మాంసాన్ని పరిశీలించి అనుమానాస్పదంగా ఉండడంతో విషయాన్ని ఉన్నతాధికారులకు అందించి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం శాలిగౌరారం సీఐ విశ్వప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని మాంసాన్ని పరిశీలించారు. అప్పటికే మాంసం వాసన పట్టి ఉండడంతో పరిశీలనకు పంపడానికి మాంసం నమూనాలు సేకరించి వాహన డ్రైవర్‌తో రాతపూర్వక పూచీకత్తు, వాహన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకుని వాహనాన్ని వదిలేశారు.



పోలీసులకు పట్టుబడిన మాంసం వాహనం

### గంగదేవమ్మ ఆలయంలో చోరీ: వెండి, బంగారం, నగదు అపహరణ



చోరీ జరిగిన ఆలయం

**కనగల్ :** మండలంలోని దోరెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల లింగాల గూడెం స్టేజీ వద్ద గంగదేవమ్మ ఆలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ తాళం తొలగించి లోపలికి ప్రవేశించారు. ఆలయంలోని హుండీ తలుపులను పగలగొట్టి అందులో ఉన్న అమ్మవారి బంగారం వెండి పుస్తె మెట్టెలను, సుమారు 12 వేల నగదును ఎత్తుకెళ్లారు. స్థానిక భక్తుడు ఒకరు ఉదయం ఆలయం వద్దకు చేరుకోగా చోరీ సంఘటన వెలుగు చూసింది.

## బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు : తహసీల్దార్

**మర్రిగూడ :** అక్రమంగా బెల్టుషాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మర్రిగూడ తహసీల్దార్ బీఆర్ అంబేద్కర్ హెచ్చరించారు. మంగళవారం మండలంలో అక్రమంగా బెల్టుషాపులు నిర్వహిస్తున్న నిర్వాహకులు 15 మందిని ఎస్ఐ కొండల్‌రెడ్డి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తే వారి సమాచారాన్ని అందజేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలను నిర్వహించాలని కోరారు.

# అన్నదాతల ఆర్థిక పరిపుష్టికి రైతు సమాఖ్యలు



నాంపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

### ● ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

**నాంపల్లి:** అన్నంపెట్టే అన్నదాతలు ఆర్థిక పరిపుష్టిని సాధించేందుకే సీఎం కేసీఆర్ సారథ్యంలో టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి రైతు సమాఖ్యలను ఏర్పాటు చేస్తోందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గ్రామ రైతు సమాఖ్యల ఏర్పాటు, విధివిధానాలపై మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ గ్రామాల్లో 15మంది సభ్యులతో గ్రామ సమాఖ్య, 24 మందితో మండల సమాఖ్యను ఏర్పాటు చేయాలన్నారు. సమాఖ్యలో అన్ని సామాజిక వర్గాలతో పాటు మహిళా రైతులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. రైతు సమాఖ్యల ద్వారానే విత్తనాల సరఫరా, దిగుబడుల కొనుగోలు, గిట్టుబాటు ధర, నిల్వ కార్యకలాపాలు నిర్వహిస్తారని తెలిపారు. ఏడాదికి రెండు పంటలకు ఎకరాకు రూ.8వేలు ఎరువుల కోసం పెట్టుబడి సహాయం అందజేస్తూ, వచ్చే రెండేళ్లలో బ్యాంకర్లే అన్నదాతల ఇళ్లకు వెళ్లి అప్పులు తీసుకోండని కోరేలా వారి ఆర్థిక స్థితిని మెరుగు పరచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భూరికార్డులను సరిచేసేందుకు రైతు సమాఖ్యలే వేదిక కానున్నాయని తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ ఏడుదొడ్ల శ్వేత, వైస్ ఎంపీపీ బి.కవిత, సర్పంచ్‌లు పోగుల వెంకట్‌రెడ్డి, వి.సుధాకర్, టి.శ్రీరాంరెడ్డి, కె.దుర్గయ్య, జి.రామలక్ష్మి, వేముల మల్లయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్ష్యుడు పానగంటి వెంకన్నగౌడ్, నాగులవంచ నరేంధర్‌రావు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** రాష్ట్రంలో ప్రతి రైతును రాజును చేయడానికి టీఆర్ఎస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జరిగిన టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రధానధ్యేయం గా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రైతు సమన్వయం గ్రామ కమిటీలను సెప్టెంబర్ 6 వరకు కమిటీలను వేయాలని సూచించారు. సమావేశంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దంతు జగదీశ్వర్, ఎంపీటీసీల ఫోరం అధికార ప్రతినిధి ఐతేగోని పద్మ, సర్పంచ్‌లు మునగాల అంతిరెడ్డి, రాజునాయక్, గంట కృష్ణ, సురేందర్‌రెడ్డి, నర్సింహా, పందుల రాములు, చింతకుంట్ల రాంరెడ్డి, మాకం చంద్రశేఖర్, ఊరే రమేష్ పాల్గొన్నారు.

మండలంలోని వట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధి లోని ఆశపురి కాలనీకి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త కొర్ర శ్రీను రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో పార్టీ బీమా పథకం కింద ఆయన భార్యకు రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మారేగోని వెంకటయ్య, గోపినాయక్, చంద్రకళ, చెరుకు లింగం, చాపల మల్లయ్య, హనుమంతు పాల్గొన్నారు.

కుదాబాక్షుపల్లి సర్పంచ్ పాశం సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాస్‌రెడ్డి, లాలునాయక్, చింతకుంట్ల ముత్యంరెడ్డి, నాగరాజు, శ్రీకాంత్, నవీన్ తదితరులు ఉన్నారు.



దీక్షలో పాల్గొన్న గ్రామస్థులు

## 'మాట తప్పిన వారికి గుణపాఠం చెబుతాం'

**చండూరు :** మండలం ఏర్పాటు విషయంలో మాట తప్పిన వారికి ప్రజా కోర్టులో తగిన గుణపాఠం చెబుతామని గట్టుప్పల్ మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన గట్టుప్పల్ మండల సాధన 323వ రోజు దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిదులు మండల విషయంలో రోజుకో మాట మాట్లాడుతున్నారన్నారు. ఇకనైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీమగాని మల్లేశం, బీపీఎల్ గౌడ్, మాదగోని నర్సింహ, వెల్మకన్నె శ్రీకాంత్, సాయిగణేష్, హన్మంతు, కిషన్ నాయక్, పర్వానాయక్, శివ, పరందాములు, సత్తయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

## 'విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి'

**పెద్దఅడిశర్లపల్లి :** తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ యువమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం పీఏపల్లి మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 17న గ్రామస్థాయిలో జెండాలు ఎగురవేయాలని కార్యకర్తలను కోరారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ నాయకులు ఎర్ర వెంకటేశ్వర్లు, సైదులు, పోతం కర్ణాకర్, మలిగిరెడ్డి వెంకట్‌రెడ్డి, సునిత తదితరులు పాల్గొన్నారు.

# ఊహల పల్లకిలో ఊరేగిస్తున్న కేసీఆర్ : గంగిడి

**చండూరు:** కేసీఆర్ తన మాయమాటలతో తెలంగాణ ప్రజలను ఊహల పల్లకిలో ఊరేగిస్తున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ అతడి భజనపరులు ఎన్నికల హామీల్లో 99 శాతం పూర్తి చేశామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఇచ్చిన హామీల్లో డబల్‌బెడ్ రూంలు, దళితులకు 3 ఎకరాల భూమి, లక్ష ఉద్యోగాలు మొదలైన హామీలు నేటికి ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదన్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ చౌటుప్పలను రూర్బన్ క్లస్టర్ కింద ఎంపిక చేసిందని, దీనివల్ల చౌటుప్పల పరిధిలోని పలు గ్రామాలు పూర్తిస్థాయిలో అబివృద్ధి చెందుతాయన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి మాట్లాడుతు సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 8న రన్‌ఫర్ భారత్, 11న కలెక్టరేట్ ముట్టడి, 17న పోలింగ్ బూత్ పరిధిల్లో జాతీయ జెండాలను ఎగరవేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ మంచుకొండ రామూర్తి, పార్టీ జిల్లా నాయకులు వెంకటాచారి, దోనూరి వీరారెడ్డి, సముద్రాల వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, యాస అమరేందర్‌రెడ్డి, కోమటి వీరేశం, దూడల బిక్షం, సోమ నర్సింహ, రావిరాల శ్రీను, అన్నెపర్తి యాదగిరి, సామ రఘుమారెడ్డి, రాపోలు సగదీశ్వర్, నకిరేకంటి లింగస్వామిగౌడ్, కర్నాటి శ్రీనివాసులు, రావిరాల ఓంకారం, దూస గణేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి



దీక్షలో పాల్గొన్న రైతులు

## నష్టపరిహారం అందేవరకు దీక్షలు

**మర్రిగూడ :** చర్లగూడ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బాధిత నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం అందించేవరకు దీక్షలు విరమించమని బాధిత రైతులు బండ లక్ష్మమ్మ, ఎడ్ల పద్మమ్మ, ఊసరగోని మారమ్మ అన్నారు. మంగళవారం డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా రిజర్వాయర్ పనుల వద్ద 6వ రోజు వెంకేపల్లి, వెంకేపల్లితండా, చర్లగూడెం, నర్సిరెడ్డిగూడెం, శివన్నగూడ గ్రామ మహిళలు పెద్దఎత్తున దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చెప్పింది ఒకటి చేసేది మరొకటని, సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రిజర్వాయర్ పనుల్లో బ్లాస్టింగ్ చేయడం వల్ల ఇళ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయని, పునరావాసం, ఎకరాకు రూ.15లక్షల నష్టపరిహారం కల్పించాలని డిమాండ్ చేశారు.దీక్షలో మారమ్మ, కొమరయ్య, వెంకట్‌రెడ్డి, రామలింగం, వెంకటయ్య, శేఖర్‌రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర : ఏబీవీపీ

**చండూరు :** విద్యార్థి ఉద్యమాల్లో కీలకపాత్ర పోషిస్తున్నామని ఏబీవీపీ జిల్లా సంఘటన మంత్రి మహిపాల్ అన్నారు. మంగళవారం చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమిటీ ఎంపిక కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. డిగ్రీ కళాశాల అధ్యక్షుడిగా కిరణ్, ఉపాధ్యక్షులుగా రజిత, జయ, శ్రీకాంత్, కార్యదర్శులుగా శేఖర్, సంధ్య, కావ్య, అనురాధలను ఎన్నుకున్నారు. ఎంపిక కార్యక్రమంలో బాగ్ కన్వీనర్ పేర్ల గణేష్, పగిళ్ళ పవన్, ఎర్రజెల్ల శివ పాల్గొన్నారు.

## సరంపేట కార్యదర్శి సస్పెన్షన్

**మర్రిగూడ :** మండలంలోని సరంపేట గ్రామపంచాయతీరాజ్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎ.మనోహర్‌రావు విధుల పట్ల అలసత్వం వహించినందుకు కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇంచార్జ్ ఎంపీడీవో రామకృష్ణ శర్మ మంగళవారం తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులకు మనోహర్‌రావు అందుబాటులో లేకపోవడం, కార్యదర్శిగా పనిచేస్తున్న లెంకలపల్లి, సరంపేట, దామెర భీమనపల్లి గ్రామాలకు ఎస్సీ కార్పోరేషన్ కింద మంజూరైన రుణాలపై స్పందించలేదని, దీంతో గ్రామపంచాయతీ సభ్యులు ఫిర్యాదు మేరకు ఈవోఆర్డీ ఎన్.భారతి ఇచ్చిన నివేదిక ఆధారంగా కార్యదర్శిని కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

## కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

**నాంపల్లి:** సీపీఎస్ రద్దు, పాతపెన్షన్ విధానం పునరుద్ధరణకు సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ కలెక్టరేట్ ఎదుట ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో ధర్నా పోస్టర్‌ను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్య ఉద్యమాలతోనే సీపీఎస్ విధానం అంతమవుతుందన్నారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ ఉపాధ్యాయులందరూ సంఘాలకు అతీతంగా ధర్నాలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షుడు లలిత్‌మోహన్, మణెమ్మ, నారాయణ, బి.దీవంత, విజయభాస్కర్, అనిల్ కుమార్, జ్ఞానేశ్వరి, యాదగిరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై అధికారుల సర్వే

**మర్రిగూడ :** భూ సమస్యలపై రెవెన్యూ అధికారులు సర్వేలను కొనసాగిస్తున్నారు. మంగళవారం మండలంలోని అజలాపురం, మర్రిగూడ, మేటిచందాపురం గ్రామాల్లో డిప్యూటీ తహసీల్దార్ శేషగిరిరావు ఆధ్వర్యంలో సిబ్బంది రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు భూసమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. భూమి ఉండి పట్టాలు ఉండకపోవడం, పహాణీలు రాకపోవడం, మృతిచెందిన వారి పేరుమీద భూమి ఉండడం తదితర సమస్యలు ఉంటే భూసమగ్ర సర్వేలో పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు.

## పనులను త్వరగా పూర్తి చేయాలి

**కట్టంగూరు:** వినాయక నిమజ్జనం సందర్భంగా పనులను వేగవంతం చేయాలని నల్లగొండ ఆర్డీవో వెంకటాచారి అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జన ఏర్పాటులో భాగంగా మండలంలోని పామనగుండ్ల గచ్చుగురు చెరువు వద్ద జరుగుతున్న పనులను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట జడ్పీటీసీ మాద యాదగిరి, నర్సింహ, శ్రీను, సైదులు ఉన్నారు



# తప్పులు లేకుండా సర్వే చేయాలి

**● జాయింట్ కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**కట్టంగూరు:** క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి తప్పులు లేకుండా రికార్డులను సరిచేయాలని జాయింట్ కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. కట్టంగూరులోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ప్రతి వీఆర్వో ఇంటింటికి తిరిగి పాసు బుక్‌లను పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో భూమిని సర్వే చేసి నిజమైన రైతుల పేర్లు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ఎలాంటి తప్పులు దొర్లినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయిటిపాముల గ్రామ రెవెన్యూ రికార్డులు సక్రమంగా లేకపోవడంతో ఆ గ్రామ వీఆర్వో మల్లయ్యను మందలించారు. భవిష్యత్‌లో రికార్డుల్లో తప్పులు దొర్లితే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. అనంతరం కార్యాలయంలోని కంప్యూటర్లు, రెవెన్యూ రికార్డులను, కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు రెవెన్యూ కార్యాలయాలకు వచ్చిన వెంటనే వేగంగా పనులు చేసిపెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశం, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ, ఆర్ఐ జాని షరీఫ్, సీనియర్ అసిస్టెంటు జ్యోతి తదితరులు ఉన్నారు.



కట్టంగూరు తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న జేసీ

## ● రాంకీ నుంచి భూములు రాబడుతాం: ఎమ్మెల్యే

**చిట్యాల:** మండలంలోని వెల్మినేడులో రైతుల నుంచి రాంకీసంస్థ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను తిరిగి స్వాధీనం చేసుకుని రైతులకు అప్పగిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. మండలోని వెల్మినేడు గ్రామంలో నల్లగొండ ఆర్డీవో వెంకటచారితో కలిసి మంగళవారం బాధిత రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు భూములను తిరిగి అప్పగించిన తర్వాత అక్రమాలకు కారకులైన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. రైతులకు న్యాయం చేస్తామని ఆందోళన చేయవద్దని కోరారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ శేపూరి రవీందర్, తహశీలాద్ర్ విశాలాక్షి, సర్పంచ్ మద్దెల మల్లయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## ● రైతు సంఘం సమావేశం రేపు

**కట్టంగూరు:** కట్టంగూరులోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 31న మండల రైతు సంఘం సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు తెలిపారు. కట్టంగూరులో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో మండల రైతు సంఘం కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొంటారన్నారు. మండలంలోని రైతులు, టీఆర్ఎస్ అనుబంధ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గణపతి బప్పా.. మోరియా..!



నకిరేకల్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

**నార్కట్‌పల్లి:** గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక తిరుమల కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని ప్రతిమ వద్ద మంగళవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమంలో ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, సర్పంచ్ పుల్లెంల అచ్చాలుగౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ రహీంఖాన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు సత్తయ్య, పుల్లెంల ముత్తయ్య, పాల్వాయి భాస్కర్‌రావు, యామ దయాకర్, షరాబు శ్రీనివాస్, మీలా సోమయ్య, రంగా కృష్ణయ్య, రంగా శేఖర్, పసునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లిలో పాల్గొన్న బండ నరేందర్‌రెడ్డి

**నకిరేకల్:** పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో జయ శంకర్ స్ఫూర్తి ఆటో యూనియన్, ఇడ్లీబండి యూనియన్ల ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుల వద్ద ఎమ్మెల్యే వేముల వీరేశం, సీఐ సుబ్బరామిరెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని కడపర్తి, మంగళపల్లి గ్రామాల్లోని గణపతుల వద్ద మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కటికం సత్తయ్యగౌడ్ పూజలు చేశారు. ఎస్సీ కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథు డి వద్ద పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దైద రవీందర్ అన్నదానం చేశారు. కార్యక్రమాలలో కడపర్తి ఎంపీటీసీ పల్లెబోయిన అంజమ్మ, స ర్పంచ్ దుబ్బాక మంగమ్మ కొం డ వెంకన్న, శిగ శ్రీను, చింతల యాదయ్య, పందిరి శంకర్ స హదేవ్, రవి, సోమయ్య, గుం డ్లపల్లి యాదగిరి, పల్లె విజ య్, ఆరుట్ల శ్రవణ్, వంటెపాక నరేష్, తిరుమలేష్‌తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో పూజల్లో పాల్గొన్న చిరుమర్తి లింగయ్య

## ● 'రైతు కమిటీల్లో అందరికీ ప్రాతినిధ్యం కల్పించాలి'



కేతేపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**కేతేపల్లి:** పంట పెట్టుబడుల పంపిణీకి ప్రభుత్వం చేపట్టిన రైతు కమిటీల ఎన్నిక ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించి అందరికీ ప్రాతినిధ్యం కల్పించాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రం కేతేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే వివిధ కులాల మధ్య చిచ్చుపెట్టిన సీఎం కేసీఆర్ తాజాగా రైతుల మధ్య వైషమ్యాలు పెంచే దిశగా రైతు కమిటీలను ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. రైతుల కమిటీలు ఏకపక్షంగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయన్నారు. మూడేళ్ళుగా రాష్ట్రంలో ఏ ఒక్కరి సమస్యా పరిష్కారం కాలేదన్నారు. . రైతు కమిటీలను నామినేటెడ్ పద్ధతిన ఏర్పాటు చేసి టీఆర్ఎస్ పార్టీ నాయకులను రైతుల నెత్తిన రుద్దేందుకు ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకుడు కటికం సత్తయ్యగౌడ్, మండల అధ్యక్షుడు కోట పుల్లయ్య, నాయకులు చల్లా కృష్ణారెడ్డి, కర్ర ప్రభాకర్‌రెడ్డి, ఎం.పరశురాములు, దండు ఆరోగ్యం, కోట పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ● గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

**శాలిగౌరారం:** బక్రీద్ పండుగ (సెప్టెంబర్ 2) పురస్కరించుకుని ఎవరైనా గ్రా మాల్లో ఆవులను, గేదెలను తరలించినా, మాంసాన్ని విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని శాలిగౌరారం ఎస్ఐ శ్రీరాముల అయో ధ్య హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

## ● పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక

**శాలిగౌరారం:** పీఆర్‌టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీని మంగళవారం శాలిగౌరారంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పున్న శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా లోకసాని రవికాంత్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా పి.వెంకటరమణ, ఎస్‌కె.ఫజల్‌పాషా, కార్యదర్శులుగా ఎం.యాదగిరి, జి.శ్రీనివాస్‌రెడ్డి, కె.శీనయ్య, రవికుమార్, వీరాచారి, కృష్ణయ్య, మహిళా కార్యదర్శులు కె.సబిత, నాగమణి, సునీత, లక్ష్మీ, ఉపాధ్యక్షులుగా పద్మ, ఆరోగ్యమేరి, సీహెచ్.రామలింగం, సోమనర్సయ్య, సైదులను ఎన్నుకున్నారు.



పున్న శ్రీనివాస్



రవికాంత్

## కూరగాయల ధరలు

**కిలో:** దోస రూ.25, బెండ 40, కాకర 40, బీర 35, ఆలుగడ్డ 18, దొండ 25, వంకాయ 30, గోకరకాయ 30, చిక్కుడు 50, టమాట 60, సొరకాయ 25, క్యాప్సికం 50, మిర్చి 60, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 55, కీర 30, మునగ 80

## సినిమాలు

**నకిరేకల్**

రామకృష్ణ - అర్జున్ రెడ్డి

-వెంకటేశ్వర - జయ జానకి నాయక

**చిట్యాల**

సుజన - నేను రాజు.. నేనే మంత్రి

## రైతు కమిటీల ఏర్పాటుకు సహకరించాలి: ఎమ్మెల్యే



కేతేపల్లిలో అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం

**కేతేపల్లి:** రైతాంగ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రైతు కమిటీల ఏర్పాటుకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. మంగళవారం పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట పెట్టుబడులు రైతులకు సత్వరం అందేందుకు వీలుగా గ్రామ, మండల స్థాయి రైతు కమిటీలను ఏర్పాటు చేస్తున్నానమన్నారు. సమావేశంలో ఎంపీపీ మంజుల, మందడి వెంకట్రాంరెడ్డి, కె.మోహన్, వెంకటమ్మ, బొజ్జ సుందర్, చిమట వెంకన్న, పాల్గొన్నారు.

**చిట్యాల:** రైతు కమిటీలను రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే వీరేశం అన్నారు. మంగళవారం చిట్యాలలో జరిగిన అవగాహన సదస్సులో మాటా్లడారు. ఒకటో తేదీ నుంచి 9 రోజులపాటు నియోజకవర్గంలోని 100 గ్రామాల్లో పర్యటిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం, ఎంపీపీ బట్టు అరుణ,జడ్పీటీసీ శేపూరి రవీందర్, సర్పంచ్ శ్రీలక్ష్మిలు పాల్గొన్నారు.

## పారిశుధ్యాన్ని మెరుగుపరచుకోవాలి

**పెద్దవూర:** ప్రభుత్వం గ్రామాల్లో ఉన్న చెత్తను తొలగించుటకు కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పారిశుధ్యాన్ని మెరుగుపరచుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌కర్నాటి లింగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన చెత్త తరలించే ట్రైసైకిళ్లను గ్రామపంచాయితీలకు పంపిణీచేసిన అనంతరం మాట్లాడారు. గ్రామ పంచాయితీల్లో ఉన్న చెత్తను ట్రైసైకిళ్ల ద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలించుటకు ఉపయోగపడుతాయన్నారు. 15 గ్రామ పంచాయితీలకుగాను 60 ట్రైసైకిళ్ళు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వస్త్రపురి మల్లిక, శంకర్ నాయక్, ఎండీవో రఫీఖున్నీసా,ఆయాగ్రామ పంచాయితీల సర్పంచ్‌లు తదితరులున్నారు.

# అంగన్‌వాడీలకు అద్దె భవనాలే దిక్కు

- ● కేంద్రాల్లో కొరవడిన కనీస సౌకర్యాలు
- ● దశాబ్దాలుగా పక్కా భవనాలు నిర్మించని వైనం

**తిరుమలగిరి(సాగర్):** ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా జాతీయ సమగ్ర శిశుసంరక్షణ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రారంభించి దశాబ్దాలు కావస్తున్నా నేటికి అంగన్‌వాడీలకు శాశ్వత భవనాలు నిర్మించలేదు. మండల పరిధిలోని పలు గ్రామాలు, తండాల్లో మొత్తం 70 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో తిరుమలగిరి సెక్టార్ కింద సొంత భవనాల్లో 8, అద్దె భవనాల్లో 10, ప్రభుత్వ పాఠశాలలోని అదనపు గదుల్లో 6, రాజవరం సెక్టార్‌లో సొంత భవనాల్లో 6, అద్దె భవనాల్లో 4, పాఠశాలల అదనపు గదుల్లో 13, నెల్లికల్లు సెక్టార్‌లో సొంత భవనాల్లో 7, అద్దె భవనాల్లో 10, పాఠశాలలో అదనపు గదుల్లో 4 అంగన్‌వాడీలు నిర్వహిస్తున్నారు.

### కనీస సౌకర్యాలు లేక ఇక్కట్లు

గత ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులు, ప్లాన్ ప్రకారం నిర్మించిన సొంత భవనాలు ప్రస్తుత అవసరాలకు సరిపోవడం లేదు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహాణకు కనీసం ఒక గది, ప్రీ స్కూల్ తరగతుల నిర్వహణకు, ఆడుకోవడానికి చిన్నారుల కోసం విశాలమైన హాల్, వంట గది, స్టోర్ రూం, పిల్లలు ఆడుకోవడానికి సరిపోయే, బహిరంగ ఆటస్థలం ఉండాలి. కానీ ప్రస్తుతం ఉన్న సొంత భవనాల్లో కూడా అలాంటి సౌకర్యాలు లేవు.



అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

మారుమూల గ్రామాలు, తండాలు, చాలా చోట్ల ఒక్క గదిలోనే వంట చేయడం, పిల్లలు, గర్భిణీలకు అక్కడే ఆహారం పంపిణీ చేయడం, మైదానం లేకపోవడంతో చిన్నారులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని గ్రామాల్లో భవనాలు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లోని అదనపు తరగతుల్లో కేంద్రాలను నిర్వహిస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కరువవడంతో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను బోధించి, వారిని పాఠశాలకు సంసిద్ధం చేసే లక్ష్యం నెరవేరడం లేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి, అంగన్‌వాడీలకు కావాల్సిన నిధులు వెచ్చించి అన్ని సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

### ఇప్పటికి నాలుగు చోట్ల కేంద్రాన్ని మార్చాల్సి వచ్చింది



తండాలో అంగన్‌వాడీ కేంద్రం స్థాపించినప్పటి నుంచి ఇప్పటికి నాలుగు చోట్లకు మార్చాల్సి వచ్చింది. సరైన వసతి లేకపోవడం, యజమానులు ఖాళీ చేయించడంతో పలు చోట్లకు కేంద్రాన్ని మార్చాల్సి వచ్చింది. అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

**- ఆంగోతు ముత్యాలు, ఆయా**

### శాశ్వత భవనాల కోసం ప్రతిపాదనలు చేస్తున్నాం



మండల పరిధిలో ప్రభుత్వ భవనాలు లేక అద్దె భవనాల్లో కేంద్రాలను నిర్వహించాల్సి వస్తుంది. శాశ్వత భవనాలు, అవసరమైన కేంద్రాలకు సంబంధించి ఎప్పటికప్పుడు పైఅధికారులకు సమాచారం అందిస్తూ ప్రతిపాదనలు చేస్తునే ఉన్నాం.

**- గంధం పద్మావతి, సీడీపీవో**

ఇంటర్వ్యూ



### చదువులో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం

**- తరి రాము, మండల విద్యాధికారి**

**ఆంధ్రజ్యోతి:** మండల పరిధిలోని పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి

**ఎంఈవో:** టాయిలెట్స్ లేని పాఠశాలలను గుర్తించి వెంటనే అక్కడ టాయిలెట్‌లను నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఉమ్మడి మండలంలో 22 వంట గదుల నిర్మాణానికి అ నుమతి వచ్చింది. మంచినీటి వసతి సదు పాయాలను మెరుగుపరుస్తున్నాం. తిరుమలగిరి, రంగుండ్ల ప్రాథమిక పాఠశాలలకు నూతన బిల్డింగ్‌లు మంజూరయ్యాయి.

**ఆంధ్రజ్యోతి:** కస్తూర్బా పాఠశాలల్లో సమ స్యలపై చర్యలు తీసుకుంటున్నారా.?

**ఎంఈవో:** ఈ విద్యాసంవత్సరంలో మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కస్తూర్బా అద్దె భవనంలో నిర్వహిస్తున్నాం. ప్రస్తుతం మంచినీటి సమస్య ఉన్నందున తీర్చేందుకు అదనంగా బోరు వే యించడం, గ్రామ పంచాయతీ ద్వారా మం చినీటిని అందించేలా చర్యలు తీసుకుంటు న్నాం.

**ఆంధ్రజ్యోతి:** సమయపాలన విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుం టున్నారు.

**ఎంఈవో:** బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి:** వెనుకబడిన విద్యార్థులకోసం ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు.?

**విద్యాధికారి:** ఆరు నుంచి తొమ్మిది వరకు విద్యార్థులను గ్రూపులుగా విభజించి చదవడం, రాయడం, గణిత శాస్త్రంలో నైపుణ్యాలను పెంచేందుకు 60 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నాం.

**తిరుమలగిరి(సాగర్)**

### గ్యాస్ సమాచారం

టమాట: 40, వంకాయ: 30, పచ్చిమిచ్చి 60, బెండకాయ 25, దొండకాయ, 30, దోసకాయ 15, గోకర 35 అలుగడ్డ 25, చామగడ్డ 30 ఉల్లిగడ్డ 25, కీరా 40, క్యారెట్ 60, బీట్‌రూట్ 50.

**-హాలియా**

### గ్యాస్ సమాచారం

**వివేకానంద గ్యాస్‌ఏజెన్సీ (హాలియా)**
**ఫోన్ నెంబర్: 08680 278999**

ఆగస్టు 17 వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

### సినిమాలు

**అచ్చిరెడ్డి:** లై

## ఎన్‌ఎస్‌పీ క్యాంపులో కోర్టు స్థలం పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

**నిడమనూరు:** మండల కేంద్రంలో మున్సిఫ్ కోర్టు పక్కా భవనం కోసం ఎస్‌ఎస్‌పీ క్యాంపు ఆవరణలో కేటాయించనున్న స్థలాన్ని మంగళవారం స్థానిక తహసీల్దార్ మందడి నాగార్జున్‌రెడ్డి పరిశీలించారు. కోర్టు కోసం 29 గుంటల ఎన్‌ఎస్‌పీ స్థలాన్ని కేటాయిస్తున్నట్లు తెలిపారు. స్థలాన్ని ఎన్‌ఎస్పీ శాఖ నుంచి రెవెన్యూ శాఖకు అప్పగించగానే కోర్టుకు స్థలం కేటాయించడం జరుగుతోందన్నారు. త్వరితగతిన కోర్టుకు స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ సైదులు, ఎన్‌ఎస్‌పీ వర్క్ ఇన్‌స్పెక్టర్ శర్ఫోద్దీన్, సీనియర్ అసిస్టెంట్ సైదులు, వీఆర్వో పూర్ణచందర్‌రావు ఉన్నారు.

## గ్రామపంచాయతీ ఎదుట దరఖాస్తు దారుల ధర్నా

**గుర్రంపోడు:** ఎస్సీ కార్పోరేషన్ రుణాల కోసం లబ్ధిదారుల ఎంపికలో జాప్యాన్ని నిరసిస్తూ మంగళవారం కొప్పోలు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట దరఖాస్తుదారులు ఆందోళన నిర్వహించారు. కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ఎంపీటీసీ ఐతేగోని శంకర్ మాట్లాడుతూ గత ఏడాది లబ్ధిదారులను రాజకీయ కారణాలతో ఎంపిక చేయకపోవడంతో ఏడు యూనిట్లకు సంబంధించి రూ. 11 లక్షలు మురిగి పోయాయని, ఈ సారి మంజూరైన యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరపాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రెండోసారి లబ్ధిదారుల ఎంపిక గ్రామసభకు సర్పంచ్, ఈవోఆర్డీ, బ్యాంక్ మేనేజర్ హాజరు కాలేదన్నారు. వార్డు సభ్యులందరికీ సమాచారం అందించి మరోమారు గ్రామసభ నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ముత్తయ్య తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులకరం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంట రక్షణకు చర్యలు తీసుకోవాలి

**తిరుమలగిరి(సాగర్):** ప్రస్తుత సీజన్‌లో సాగు చేస్తున్న పత్తి పంటలో వచ్చే తెల్లదోమ, రసం పీల్చే పురుగు నివారణకు రైతులు తగిన సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి జానకిరాములు సూచించారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పత్తి పంటకు వస్తున్న తెగుళ్ల గురించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రసం పీల్చే పురుగు నివారణకు ఎస్టామాప్రైడ్ 0.5 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని, గులాబి రంగు పురుగు నివారణకు థైయాడీకార్ప్ మందును 1.5 గ్రాములను ఒక లీటరు నీటిలో పిచికారి చేస్తే వాటిని నివారించవచ్చని రైతులకు వివరించారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

# రుణాల అక్రమాలపై కలెక్టర్‌కు పిర్యాదు



కలెక్టరేట్‌లో పిర్యాదు చేస్తున్న దృశ్యం

**త్రిపురారం:** మండల కేంద్రంలోని బుడిగజంగాలకు ఇచ్చిన రుణాల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని కెవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ముకుందాపురం ఆంధ్రాబ్యాంకు త్రిపురారం పరిధిలో లేనప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా వ్యక్తిగత రుణాలు మంజూరు చేసిందని, ఎస్సీ కార్పోరేషన్ రుణాల ను దుర్వినియోగం చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో కెవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, జిల్లా నాయకులు చిన పాక లక్ష్మినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ద్రైద శ్రీను, గాదె నర్సింహ, బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం

**హాలియా:** మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బీసీ విద్యార్థి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్ధన్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు సమస్యలపై స్పందించి పోరాటం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు అందించే వరకు బీసీ విద్యార్థి సంఘం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో మధుకుమార్, ఆవుల నరేందర్, ఎడ్ల సోమయ్య, గోపిశెట్టి సైదులు, రామస్వామి, సైదులు, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
dvk.abn
@gmail.com
5 దేవరకొండ
నల్లగొండ ● బుధవారం 30 ఆగస్టు 2017 * *
దేవరకొండ । పీఏ.పల్లి । చింతపల్లి । డిండి । చందంపేట । నేరేడుగొమ్ము । కొండమల్లేపల్లి

## దేవరకొండ ముఖ్య ప్రజాప్రతినిధులు, అధికారుల ఫోన్ నెంబర్లు

| | | | | | |
|---|---|---|---|---|---|
| జడ్పీ చైర్మన్ | నేనావత్ బాలూనాయక్ | 9440867082 | నగర పంచాయతీ | వైస్‌చెర్మన్ జాన్‌యాదవ్ | 9440113830 |
| ఎమ్మెల్యే | ఆర్.రవీంద్రకుమార్ | 9440140755 | దేవరకొండ డీఎస్పీ | రవికుమార్ | 9440795638 |
| ఎంపీపీ | శ్రీనివాస్ యాదవ్ | 9949014329 | దేవరకొండ ఆర్డీఓ | లింగ్యానాయక్ | 8332843720 |
| నగరపంచాయతీ చైర్మన్ | మంజ్యానాయక్ | 9618455166 | జడ్పీటీసీ | ఆలంపల్లి నర్సింహా | 9440335121 |

# వెలగని హైమాస్ట్ లైట్లు

● నిర్వహణ మరిచిన అధికారులు
● లక్షల రూపాయల నిధులు వృథా
● ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**చింతపల్లి :** చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఐదు సంవత్సరాల క్రితం చింతపల్లితో పాటు మండలంలోని ఘడియగౌరారం, వింజమూరు, కుర్మపల్లి, కుర్మేడ్, వీటీనగర్ తదితర గ్రామాల్లో సుమారు 50వేల నుంచి లక్ష రూపాయల వ్యయంతో ఎంపీ, ఎమ్మెల్యేలతో అట్టహాసంగా హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. కాగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు కొద్ది రోజులు మాత్రమే వెలిగాయి. వింజమూరు, కుర్మపల్లి, వీటీనగర్‌లలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు వెలగకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళల్లో మహిళలు, విద్యార్థినులు, పిల్లలు బయటకు రావాలంటే భయాందోళన చెందుతున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను నిరుపయోగంగా వదిలేయడంపై పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులు వాటి నిర్వహణ మరచిపోవడం శోచనీయమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు చేసి వెలిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

### లైట్లకు మరమ్మత్తులు చేపట్టాలి



గ్రామాల్లో ఏర్పాటు చేసిన హైమాస్ట్‌లైట్లు తరచుగా వెలగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. సాయంత్రం సమయంలో బయటకు రావాలంటే విద్యార్థినులు, మహిళల ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి అన్ని గ్రామాల్లో ఉన్న హైమాస్ట్‌లైట్లకు మరమ్మత్తులు చేయించాలి.

**- జమ్ముల వెంకటయ్య, గొడుకొండ్ల**



గొడుకొండ్ల గ్రామంలో వెలగని హైమాస్ట్‌లైట్లు

ఇంటర్వ్యూ



### ఖాతాదారులకు

## మెరుగైన సేవలు

**శ్రీకాంత్, ఎస్‌బీఐ మేనేజర్**

**ఆంధ్రజ్యోతి :** ఖాతాదారులకు బ్యాంకు ద్వారా ఎలాంటి సేవలు అందిస్తున్నారు?

**మేనేజర్ :** బ్యాంకు ఖాతాదారులకు అన్ని రకాల రుణాలు ఇస్తున్నాం. మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి :** ఏఏ గ్రామాలకు సేవలు అందిస్తున్నారు?

**మేనేజర్:** నసర్లపల్లి, నెల్వాలపల్లి, తీధేడు, మల్లారెడ్డిపల్లి, చింతపల్లి, వింజమూరు గ్రామపంచాయతీలకు సేవలు అందిస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి :** 2016-17 సంవత్సరంలో బ్యాంకు ద్వారా ఎన్ని రుణాలు అందించారు?

**మేనేజర్ :** 2016-17 వ్యవసాయదారులకు రూ.78లక్షలు, వ్యాపారస్తులకు రూ.కోటి 39లక్షలు, గృహ నిర్మాణాలకు రూ.కోటి 42 లక్షలు రుణాలు అందించాం.

**- చింతపల్లి**

### చింతపల్లిలో

## ఎమ్మెల్యే పర్యటన నేడు

**చింతపల్లి :** చింతపల్లి మండలంలో ఈనెల 30న ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పర్యటించనున్నట్లు టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు నట్వ గిరిధర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన స్త్రీశక్తి భవన్‌ను ప్రారంభించడంతోపాటు వింజమూరులో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. టీఆర్‌ఎస్ నాయకులు ఎల్లంకి అశోక్, ఎండీ ఖాలేద్, ఎ.భాస్కర్‌శర్మ, ఎ.చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

# పోటీలు నిర్వహించడం అభినందనీయం

**కొండమల్లేపల్లి :** కబడ్డీ పోటీలను నిర్వహించడం అభినందనీయమని దేవరకొండ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఒక్కరోజు నిర్వహించే డివిజన్‌స్థాయి కబడ్డీ పోటీల్లో 10మండలాల నుంచి 40టీంలు పాల్గొన్నాయి. ప్రతి మండలం నుంచి నాలుగు టీం లను నిర్ణయించారు. విజేతలుగా నిలిచిన వారిని జిల్లాస్థాయికి ఎంపిక చేస్తామని స్కూల్‌గేమ్స్ కార్యదర్శి పీడీ భావన తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహా, సర్పంచ్ అందుగుల ముత్యాలు, ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ వస్కుల తిరుపతమ్మ కాశయ్య, ఎంఈవో నర్ర గోపాల్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ మాదాసు సుబ్బారావు, ఉపాధ్యాయులు పెద్దన్న, కొర్ర లోక్యా, పీఈటీలు నర్సింహారావు, చంద్రయ్య, ఎల్లయ్య, జయ, నాగేశ్వర్, ఇద్దయ్య, బాబు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రజాప్రతినిధులు

# సమగ్ర సర్వేకు రైతులు సహకరించాలి



రైతు సమగ్రసర్వే నిర్వహిస్తున్న అధికారులు

**చింతపల్లి :** గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ ఎం.దేవదాస్ అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో వీఆర్‌వోలు రైతు సమగ్రసర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం రైతులకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించేందుకు రైతు సమగ్ర సర్వేను నిర్వహిస్తుందన్నారు. చింతపల్లిలో జరిగిన సమగ్ర సర్వే కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మల్లారెడ్డి, చింతపల్లి వీఆర్‌వో సింగం సత్తయ్య యాదవ్, రెవెన్యూ సిబ్బంది శివ, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ క్రీడల్లో రాణించాలి : సీఐ

**దేవరకొండ :** విద్యార్థులు, యువకులు క్రీడల్లో రాణించి గుర్తింపు సాధించాలని సీఐ రామకృష్ణ అన్నారు. మంగళవారం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ, మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు ఏదో క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలని పేర్కొన్నారు. పట్టణంలో ఇండేర్ స్టేడియం నిర్మాణానికి క్రీడాకారుల సంఘం సభ్యులు కృషి చేయాలన్నారు. క్రీడాకారులకు ప్రోత్సహం అందించాలని కోరారు. ర్యాలీలో స్పోర్ట్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు ఎన్ వీటీ, సభ్యులు కృష్ణకిషోర్, శ్రీధర్‌గౌడ్, రమేష్, చందు, లక్ష్మన్, నాగార్జున, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న సీఐ, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు

### ఓపెన్‌స్కూల్

## దరఖాస్తులకు గడువు పొడిగింపు

**కొండమల్లేపల్లి :** ఓపెన్‌స్కూల్లో 10వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చేనెల 4వరకు గడువు పొడిగించినట్టు జడ్పీ ప్రధానోపాధ్యాయుడు నర్ర గోపాల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 14 సంవత్సరాలు నిండి చదువుకు దూరమైనవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓపెన్ 10 దరఖాస్తులను కొండమల్లేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో అందజేయాలని కోఆర్డీనేటర్ తెలిపారు. అపరాధ రుసుముతో సెప్టెంబర్ 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు.

### డీఎస్సీ నోటిఫికేషన్

## విడుదల చేసి నిర్వహించాలి

**పెద్దఅడిశర్లపల్లి :** డీఎస్సీని నోటిఫికేషన్ విడుదల చేసి వెంటనే నిర్వహించాలని దేవరకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నాటి రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు డీఎస్సీ నిర్వహించలేదన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని వాగ్దానాలు చేసి నెరవేర్చలేదన్నారు. ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

### కార్పొరేషన్ రుణాలను లబ్ధిదారులు

## సద్వినియోగం చేసుకోవాలి

**కొండమల్లేపల్లి :** లబ్దిదారులు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కొండమల్లేపల్లి సెంట్రల్‌బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పొందేందుకు వచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఏడు యూనిట్లకు 37 దరఖాస్తులు వచ్చాయని, ఒక్క యూనిట్‌కు లక్ష రూపాయలు రుణం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అందుగుల ముత్యాలు, ఈవో వీరబాబు, ఎంపీటీసీ తిరుపతమ్మ, వార్డుసభ్యులు ఎంఏ కైసర్‌ఖాన్, ఎలిమినేటి సాయి పాల్గొన్నారు.

## బీసీల సమస్యలను పరిష్కరించాలి

**దేవరకొండ :** బీసీల సమస్యలు పరిష్కరించాలని బీసీ సంక్షేమసంఘం డివిజన్ అధ్యక్షుడు సరికొండ జనార్ధన్‌రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బీసీసంఘం నాయకుడు ముషిని సత్తయ్యను ఘనంగా సన్మానించారు. నిరుపేద కుటుంబానికి చెందిన సత్తయ్య తన కుమారులను ఉన్నత చదువులు చదివించడం అభినందనీయమన్నారు. సత్తయ్య కుమారులు వైద్యులుగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సిరందాసు కృష్ణయ్య, నేతాళ్ళ వెంకటేష్ యాదవ్, ఎన్‌ఎన్‌చారి, వెంకటయ్య, శ్రీను పాల్గొన్నారు.

### కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి70, బెండకాయ40, కాకరకాయ40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

### సినిమాలు

దేవరకొండ

**మనోజ్** - అర్జున్‌రెడ్డి
**శ్రీవెంకటేశ్వర** - జయ జానకి నాయక

### గ్యాస్ సమాచారం

ఈనెల 23వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు చింతపల్లి మండలంలో బుధవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

## రైతు సంఘాల ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం : చాడ

**నల్లగొండ అర్బన్:** రైతుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంఘాలను ఏర్పాటు చేయడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయమని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి మంగళవారం ఆయన నివాసంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం, సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘాలను ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ ప్రజలు హర్షిస్తున్నారన్నారు. దేశంలో ఇప్పటి వరకు కార్మిక, ఉద్యోగ, మొదలైన సంఘాలు ఉన్నాయి కాని రైతు సంఘాలు మాత్రం లేవన్నారు.

# ధ్యాన్‌చంద్ క్రీడాకారులకు స్ఫూర్తి : కలెక్టర్



హాకీ పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

**నల్లగొండ స్పోర్ట్స్:** హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌ను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధ్యాన్‌చంద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ ఒలంపిక్ క్రీడల్లో వరుసగా పాల్గొని బంగారు పతకాలు సాధించి భారత్‌దేశానికి పేరు ప్రఖ్యాతులను సంపాదించి పెట్టారని అన్నారు. విద్యార్థులు ఆసక్తి ఉన్న క్రీడల్లో పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలన్నారు. జిల్లా యువజన క్రీడల అధికారి ఎండి.మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ధ్యాన్‌చంద్ పుట్టిన రోజు సందర్భంగా టోర్నమెంట్ నిర్వహించుకున్నట్లు తెలిపారు. అనంతరం ఇండోర్, అవుట్ డోర్ స్టేడియాల్లో అండర్-14, 17బాల, బాలికల బ్యాడ్మింటన్, హాకీ విభాగాల్లో పోటీలు జరిగాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి బాల, బాలికలు పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇండోర్, అవుట్ డోర్ స్టేడియాల్లో పోటీలు సాగాయి. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు అవుట్ డోర్ స్టేడియంలో బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జ్యూడో, బ్యాడ్మింటన్ నిర్వాహకులు సలీం, యానాల ప్రభాకరరెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నాగిరెడ్డి, టేబుల్ టెన్నిస్ కోచ్ ఆనంద్‌బాబు, డీఆర్‌డీవో అంజయ్య, అమరేందర్‌రెడ్డి, సీనియర్ క్రీడాకారులు కలీం, కోచ్ రామకృష్ణ, నారాయణ, నజీర్ పాల్గొన్నారు.

## ఈశ్వర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



ఈశ్వర్ స్మారకస్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

**తిప్పర్తి:** యువజన, విద్యా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడి హత్యకు గురైన డీవైఎఫ్ఐ నాయకుడు కాసాని ఈశ్వర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఈశ్వర్ 7వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువకులు, నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఉద్యోగ నియామకాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని ఆరోపించారు. అంతకుముందు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొట్ల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ హక్కుల కోసం యువత పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బీమగాని గణేష్, మన్నెం బిక్షం, గడ్డం హరీష్, పోకల శశిధర్, శ్రీకర్, సైదులు, గుణశేఖర్, సుమన్, శంకర్, మల్లేష్ పాల్గొన్నారు.

### నీటి సమాచారం

**ఉదయం:** హైదరాబాద్ రోడ్, సూర్యనగర్ కాలనీ, ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ, విద్యుత్‌కాలనీ, వీటీకాలనీ, ఎన్టీఆర్ కాలనీ, మాన్యంచల్క, హైదర్‌ఖాన్‌గూడ, ఆనంద్ నగర్, మారుతి నగర్, చైతన్యపురి కాలనీ, శాస్త్రీనగర్, కనకదుర్గ కాలనీ, నీలగిరి, రెడ్డి కాలనీ, రాక్‌హిల్స్ కాలనీ.

**సాయంత్రం:** రామగిరి, బోయవాడ, విద్యుత్ నగర్, ఆండాళ్‌వీధి, శ్రీనివాస కాలనీ, గొల్లగూడ, మునిసిపల్ క్వార్టర్స్, గ్రీన్‌ల్యాండ్ ఏరియా, టీచర్స్ కాలనీ, శాంతినగర్, శ్రీరాంనగర్, సిద్ధార్థ కాలనీ, రహమాన్ బాగ్, రామకృష్ణ కాలనీ.

### కూరగాయల ధరలు

ఆలుగడ్డ-30, దోసకాయ-40, సొరకాయ-40, బెండకాయ-40, దొండకాయ-30, వంకాయ-40, పొట్లకాయ-40, కాకరకాయ-60, బీరకాయ-60, టమాటా-60, క్యాప్సికం-60, గోకరకాయ-40, పచ్చిమిర్చి-40, క్యారెట్-40, క్యాబేజీ-50, బీట్‌రూట్-60, బీన్స్-60, ఉల్లిగడ్డ-25.

### గ్యాస్ సమాచారం

**భారత్ గ్యాస్:** ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684), ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

**హైదరాబాద్ రోడ్డు:** ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

**హెచ్‌పీ:** ఒకరోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. 08682-248587 ఆన్‌లైన్ 9666023456

**ఇండేన్:** ఒకరోజు ముందు బుక్‌చేసు కున్న వారికి (08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

### సినిమాలు

నటరాజ్- జయ జానకి నాయక
తిరుమల- ఫిదా
వెంకటేశ్వర- ఆనందోబ్రహ్మ
వీవీఎన్- నేనే రాజు నేనే మంత్రి
(రామగిరి)

# రుణాల్లో అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**నల్లగొండ రూరల్:** త్రిపురారం మండల కేంద్రంలోని బుడిగ జంగాల కాలనీకి చెందిన 31కుటుంబాలకు 2015-16లో తుమ్మడం బ్రాంచ్ ఆంధ్రా బ్యాంక్, ముకుందాపురంలో వ్యక్తిగత లోన్ల మంజూరులో అవక తవకలు జరిగాయని కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌కు వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా కేవీపీఎస్ ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రుణాలు తీసుకున్న లబ్ధిదారుల వద్ద మధ్య దళారులు కమీషన్‌గా ఒక్కొక్కరి దగ్గర రూ.50 వేలు చొప్పున తీసుకున్నారని ఆరోపించారు. విచారణ చేపట్టి బాధితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కొండేటి శ్రీను, చినపాక లక్ష్మీనారాయణ, దైద శ్రీను, గాదె నరసింహ, రవీందర్ పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో ఫిర్యాదుచేస్తున్న కేవీపీఎస్ నాయకులు

## కౌన్సిల్ అత్యవసర సమావేశం రేపు

**రామగిరి:** ఈ నెల 31న ఉదయం 11 గంటలకు మునిసిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు మునిసిపల్ కమిషనర్ గాడిపల్లి రాజేందర్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిల్ సభ్యులందరూ సమావేశానికి సకాలానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## చిన్నాయిగూడెంలో ఎంఆర్ టీకాల పంపిణీ

**తిప్పర్తి:** మండలంలోని చిన్నాయిగూడెం గ్రామంలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మీజిల్స్ రూబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మోష మాట్లాడుతూ భవిష్యత్‌లో మీజిల్స్ రూబెల్లా వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు తండు నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

# డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి : టీవీవీ

**నల్లగొండ అర్బన్:** రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానాని కనుగుణంగా ప్రాథమిక విద్యా రంగంలో, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్య లోనూ డిటెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో టీవీవీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఉచిత నిర్బంధ విద్యను కాలరాస్తూ ప్రాథమిక విద్యా రంగంలో డిటెన్షన్ పేరుతో 5, 6, 7 తరగతుల విద్యార్థులను తప్పని సరి ఉత్తీర్ణత పేరుతో మధ్యలో చదువును దూరం చేసే విధంగా ప్రభుత్వ ధోరణి ఉందన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను, మౌలిక వసతులను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. డిగ్రీ లోనూ, ఇంజనీరింగ్ లాంటి ఉన్నత చదువుల్లోనూ గ్రేడ్స్ విధానం ప్రవేశ పెట్టటం వల్ల వేలాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యేలా ఉందన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల కార్పొరేట్ శక్తులు మరింత బలమయ్యే అవకాశం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ వ్యతిరేక విధానాలు మానుకుని కామన్ స్కూల్ విధానం అమలు చేసి నాణ్యమైన విద్యనందించాలని ఉద్యమం చేశారు. సమావేశంలో టీవీవీ జిల్లా అధ్యక్షుడు వి.గోపీనాథ్, సంతోష్, ఉపేందర్, సురేష్, శ్రవణ్, అశోక్, రవి పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభ

**తిప్పర్తి:** ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల కోసం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జాకటి మోష అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్పొరేషన్ రుణాలకు 9 యూనిట్లకు గానూ 82మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను సంబంధిత బ్యాంకుకు పంపిస్తున్నట్లు తీర్మా నించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కిన్నెర అంజి, వార్డు సభ్యులు తండు నర్సింహ గౌడ్, ఇంజమూరి వెంకన్న, నిర్మల పాల్గొన్నారు.

### ఘనంగా వీడ్కోలు వేడుకలు

**నల్లగొండ కల్చరల్:** పట్టణంలోని గోకుల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో 2015-17 విద్యా సంవత్సరం బీఈడీ పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు మంగళవారం కళాశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ యాదాచారి, అధ్యాపకులు సందీప్‌రెడ్డి, మురళీ, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



# పీఆర్‌టీయూ మండల నూతన కమిటీ ఎన్నిక

**కనగల్:** పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తిరందాసు సత్తయ్య, కాలం నారాయణ రెడ్డి నియమితులయ్యారు. నూతన కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంగళవారం ప్రకటించారు. అధ్యక్ష కార్యదర్శులతో పాటు అసోసియేట్ అధ్యక్షులుగా రవి శంకర్, కోటయ్య, ఉపాధ్యక్షులుగా ఉస్మాన్, జావీద్, ప్రవీణ్ కుమార్, స్వరూప్‌రెడ్డి, కార్యదర్శులుగా ఎల్లేందర్‌రెడ్డి, నర్సింహారావ్, మహిళా ఉపాధ్యక్షురాలు సురయాబిల్కిస్, మహిళా కార్యదర్శులుగా సగుణమ్మ, స్వర్ణలతలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సత్తయ్య, నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటు సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు. నూతన కమిటీని ప్రకటించిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బిక్షంగౌడ్, నర్సింహారెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



సత్తయ్య, నారాయణరెడ్డి

## గోగువారిగూడెంలో అన్నదానం

**మిర్యాలగూడ రూరల్:** గణేష్ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని గోగువారిగూడెం గ్రామంలో యాదవ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ సీఐ రవిందర్ హాజరయ్యారు.

## పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి



దామరచర్లలో ఎంఆర్ వ్యాక్సిన్ ను పరిశీలిస్తున్న సంజీవ్‌పాండే

**దామరచర్ల :** పిల్లలకు తప్పకుండా ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించాలని యూనిసెఫ్ కన్సల్‌టెంట్ సంజీవ్‌పాండే తల్లిదండ్రులను కోరారు. మంగళవారం మండలకేంద్రంలో ఎంఆర్ వ్యాక్సిన్ విధానాన్ని పరిశీలించారు. పూర్తిస్థాయిలో చిన్నారులను గుర్తించి వ్యాక్సిన్‌ను వేయాలని సిబ్బందికి సూచించారు. ఆయనవెంట వైద్యాధికారి శంకర్‌నాయక్, క్లస్టర్ సీహెచ్‌వో శ్రీనివాసస్వామి ఉన్నారు.

కుండపోత వానతో..

# శివార్లు జలమయం

## వీధుల్లో పోటెత్తిన వరద



నల్లగొండ రోడ్డుపై ప్రవహిస్తున్న వరదనీరు



రాజీవ్‌చౌక్ వద్ద నిలిచిన వరదనీరు

**మిర్యాలగూడ అర్బన్ :** పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు కుండపోత వర్షం కురిసింది. దాదాపు 4సెం.మీ మేరకు వర్షపాతం నమోదు కావచ్చని అధికారులు చెబుతున్నారు. భారీ వర్షం కారణంగా ప్రధాన వీధులన్ని జలమయం అయ్యాయి. పట్టణంలోని శివారుకాలనీల్లో వరద నీటితో నిండిపోయాయి. డ్రైనేజీలు పూడిపోవడంతో సుందర్‌నగర్, గాంధీనగర్, బంగారుగడ్డ, సీతారాంపురం తదితర కాలనీల్లో ఇండ్లల్లోకి వరదనీరు వచ్చిచేరింది. సాగర్‌రోడ్డుతోపాటు కోదాడ, నల్లగొండరోడ్డుకు ఇరువైపుల ఉన్న చిన్నపాటి డ్రైనేజీల్లో వరదనీటి ప్రవాహం కాక రోడ్లపై సుమారు అడుగుమేర వరదనీరు పారింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఏళ్లతరబడి కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను పూర్తిచేయకపోవడంతో చిన్నపాటి వర్షానికే వీధుల్లో వరదనీరు పొటేత్తుతోంది. యూజీడీ పనులను వేగవంతం చేసి వరద నీటి కష్టాలు తప్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## క్రీడలకు అధిక ప్రాధాన్యం: చైర్‌పర్సన్



క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందిస్తున్న చైర్‌పర్సన్

**మిర్యాలగూడ టౌన్:** ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని మునిసిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో రాణిస్తున్న క్రికెట్ క్రీడాకారులు ఎస్‌కె. ఫయాద్, కంచుకొమ్ముల గణేష్‌లకు స్థానిక కౌన్సిలర్ మలగం లక్ష్మి అందించిన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మలగం రమేష్, రామకృష్ణ, సైదులు, వెంకన్న, నాగరాజు, కళావతి, ఫయాజ్ పాల్గొన్నారు.

## దామరచర్ల వీఆర్‌ఏ అనారోగ్యంతో మృతి

**దామరచర్ల :** మండలకేంద్రంలో వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్న అదే గ్రామానికి చెందిన పల్లా సంధ్య మంగళవారం అనారోగ్యంతో మృతిచెందింది. గత మూడేళ్లగా వీఆర్‌ఏగా సంధ్య విధులు నిర్వహిస్తుంది. ఇటీవల అనారోగ్యానికి గుర్తై హైదరాబాద్‌లో చికిత్సపొందుతూ మృతిచెందింది. అనారోగ్యంతో మృతిచెందిన సంధ్య మృతదేహాన్ని సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు జూలకంటి రంగారెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఘనంగా తెలుగుభాషా దినోత్సవం



తెలుగుభాషాదినోత్సవం సందర్భంగా నాటక ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థులు

**మిర్యాలగూడ టౌన్:** తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఎస్పీఆర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నీలిమారెడ్డి విద్యార్థులకు తెలుగు భాషా ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆయ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగ భాషదినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం జరిగిన సంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పలు నాటక పదర్శనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్‌లు శ్రీపతిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ భవాని, అయ్యన్న, శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీపీఎస్ ఉద్యోగులు సామూహిక సెలవులు పెట్టాలి



సామూహిక సెలవు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మిర్యాలగూడ టౌన్ :** సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1ని సీపీఎస్ విద్రోహ దినంగా భావించి ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవులు పెట్టాలని సీపీఎస్ ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్రా కృష్ణకాంత్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య పార్కులో సామూహిక సెలవు పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు నర్సింహాస్వామి, సైదులు నాయక్, సతీష్, రవికాంత్ పాల్గొన్నారు.

### కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.70, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండ 40, దొండ 20, దోసకాయ20, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ14, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

### మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.140

### గ్యాస్ సమాచారం

**ఇండేన్:** ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

**హెచ్‌పీ:** ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

### సినిమాలు

రాఘవ — జయ జానకి నాయక
శ్రీనివాస — ఫిదా
వెంకటేశ్వర — నేనే రాజు నేనేమంత్రి

● మిర్యాలగూడ టౌన్

## ఇంటింటి సర్వేకు రైతులు సహకరించాలి



శెట్టిపాలెంలో వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్

**వేములపల్లి:** సమగ్ర భూసర్వేలో భాగంగా గ్రామాల్లో చేపడుతున్న ఇంటింటి సర్వేకు రైతులు తమ పట్టాదారి పాసుపుస్తకాలలోని వివరాలను అందిస్తూ సహకరించాలని తహసీల్దార్ దేశ్యానాయక్ కోరారు. మంగళవారం మండలంలోని బుగ్గబావిగూడెం, వేములపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేవిధంగా చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఏమైన సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వీఆర్‌వోలు దుర్గా సింగ్, శ్యామ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలి



డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**మిర్యాలగూడ టౌన్:** దామరచర్ల మండలం తిమ్మాపురం గ్రామపంచాయతిలోని పడమటితండాకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ దామరచర్ల మండల టీఆర్‌ఎస్ యూత్ నాయకులు మంగళవారం ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అశోక్, శంకర్, హతిరామ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దేశమంతా ఒకే విద్య.. ఒకే ఫీజు విధానం తీసుకురావాలి



వినాయక విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**మిర్యాలగూడ అర్బన్:** దేశవ్యాప్తంగా ఒకే విద్య.. ఒకే ఫీజు విదానం చట్టాన్ని తీసుకురావాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజురియబర్స్‌మెంట్ 2వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినాయక విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం సుప్రీంకోర్టు తీర్పు మేరకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25శాతం సీట్లను బడుగు, బలహీన వర్గాలకు ఉచితంగా కేటాయించాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్ చారి, బంటు సైదులు, సంతోష్‌కుమార్, అనిల్, రాజేష్, నాగరాజు, రాకేష్, సత్యచంద్ర, బంటు రాము, కిరణ్ తదితరులున్నారు.

# 'నల్లగొండ'కు రూ.22కోట్ల సీఎం నిధులు

- పాలమూరు-డిండి నీళ్లపై ప్రభుత్వం ప్రత్యేక ప్రతిపాదన
- కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో బిక్షమెత్తుకోవాల్సిందే
- ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

నల్లగొండ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్ తన ప్రత్యేక నిధుల నుంచి రూ.22 కోట్లు మంజూరు చేశారని ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నల్లగొండలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలో బీటీ రోడ్డు చూడని 12 గ్రామాలకు సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు మంజూరు చేశారని, సమస్యలు లేని నియోజకవర్గంగా నల్లగొండను రూపుదిద్దడమే లక్ష్యమని ఎంపీ తెలిపారు. నాలుగుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొంది, మంత్రిగా పనిచేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన నియోజకవర్గంలో కనీసం బీటీ రోడ్డు వేసుకోలేకపోయారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే నిధులు కేటాయించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్లు, సిరోంచా నుంచి నల్లగొండ పట్టణం, నాగార్జునసాగర్ మీదుగా ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. నార్కట్‌పల్లి-అద్దంకి రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా మార్చే కార్యక్రమం ఉందన్నారు. అమృత్ పథకం కింద నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేట నియోజకవర్గాలకు రూ.165 కోట్లతో ఇంటింటికి మంచినీటిని అందించే కార్యక్రమం మొదలైందని, ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని మునిసిపల్ మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభిసారని పేర్కొన్నారు. ఐపీడీఎస్ పథకం కింద రూ.66 కోట్లతో నల్లగొండ పట్టణంలో అదనపు సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యుత్ షాక్‌లతో రైతుల మరణాలు, లూప్ లైన్లను సరిచేసేందుకు దీన్‌దయాళ్ గ్రామీణ యోజన కింద రూ.100 కోట్ల నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. నల్లగొండ, మిర్యాలగూడ పట్టణాల్లో అపరిష్కృతంగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు పూర్తి చేసేందుకు రూ.66 కోట్ల నిధులను సీఎం కేసీఆర్ కేటాయించారని తెలిపారు. నల్లగొండ పట్టణానికి సంబంధించి కొత్తగా విలీనమైన కేశరాజుపల్లి, చర్లపల్లి, శేషమ్మగూడెం అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించామన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని పెద్దవూర వయా మొసంగి మీదుగా గుర్రంపోడు వరకు రహదారి నిర్మాణానికి సీఎం కేసీఆర్ తన నిధుల నుంచి రూ.1.90 కోట్లు కేటాయించారని తెలిపారు. నియోజకవర్గ దుబ్బాక నర్సింహారెడ్డి నాయకత్వంలో సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు రైతు గ్రామ సభలు జరుగుతాయన్నారు. జిల్లాలో 90 శాతం రెవెన్యూ సర్వే పూర్తయిందని, వీరికి ప్రభుత్వం అందించే ఎకరాకు రూ.4వేల పరిహారం అందుతుందని తెలిపారు. పది శాతం భూములు ఇంకా కోర్టు కేసులు, భూ తగాదాలతో నిలిచిపోయాయని, వీటిని సైతం పరిష్కరించుకుని అధికారులకు తెలియజేస్తే వారికి ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి అందుతుందన్నారు. కార్యక్రమం దేశంలోనే చేపట్టిన మొదటి రాష్ట్రం మనదని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో తిరుగుతూ బిక్షమెత్తుకోవాల్సిందేనని, వారు ఈ జన్మలో అధికారంలోకి రారని అన్నారు.

కృష్ణా జలాలు లేక రాష్ట్ర ప్రజ లు అల్లాడుతుంటే తమ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకకు ఒక ప్రతినిధి బృందాన్ని పంపాలన్న సోయి కాంగ్రెస్ పెద్దలకు లేకుండా పోయిందని ఆరోపించారు. సమావేశంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి, తిప్పర్తి ఎంపీపీ పాశం రాంరెడ్డి, జడ్పీటీసీ తుమ్మల రాధాలింగస్వామి, నాయకులు అబ్బగోని రమేష్, జయప్రకాశ్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ సుఖేందర్‌రెడ్డి

## మినీ లోకం




ఇకనైనా పాఠాలు నేర్చుకోండి!!

## మంచి మాట



ముందు నీ లక్ష్యాన్ని నిర్ణయించుకో, తర్వాత దాన్ని సాధించడం కోసం కృషి చేయాలి

● బ్రూస్‌లీ

## 2015-హైకోర్టు ఉద్యోగాల నోటిఫికేషన్ రద్దు

**నల్లగొండ లీగల్:** 2015- హైకోర్టు ఉద్యోగాల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి తిరుమల్‌రావు తెలిపారు. ఉమ్మడి జిల్లా హైకోర్టులో ఉద్యోగాల నియామకం కోసం 2015లో ఉద్యోగాల నియామకం నోటిఫికేషన్ వేసింది. ఆ నోటిఫికేషన్‌ను మంగళవారం రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. తదుపరి ఉత్తర్వులు ఎప్పుడు జారీ చేసేది తెలియజేస్తామని పేర్కొన్నారు.

## కొవ్వొత్తుల ప్రదర్శన

**నల్లగొండ స్పోర్ట్స్:** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ట్రస్మా, శివాజీ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ సెంటర్‌లోని అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తుల, కాగడాల ప్రదర్శన నిర్వహించారు. టీఆర్ఎస్ నల్లగొండ నియోజకవర్గ దుబ్బాక నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు బండారు ప్రసాద్, కిన్నెర శ్రీనివాస్, యానాల ప్రభాకర్ రెడ్డి, గిరిబాబు, అజీజ్, వెంకన్న, అశోక్ పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి : టీపీటీఎఫ్

**నల్లగొండ రూరల్:** సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పన్నాల గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ కె.రత్తయ్య, సి.సత్యనారాయణ, కోట వెంకన్న, హమీద్ అలీ పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి మంత్రి సన్మానం

**నల్లగొండ స్పోర్ట్స్:** జాతీయ స్థాయిలో ఎస్‌జీఎఫ్ అండర్-16 విభాగంలో జరిగిన కబడ్డీ పోటీల్లో నల్లగొండకు చెందిన దుగ్యాల సాయి కిరణ్ బంగారు పతకం సాధించారు. పతకం సాధించిన క్రీడాకారున్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ మంగళవారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాశ్, ముదిరాజ్ సంఘం యువత జిల్లా అధ్యక్షుడు బొళ్ళ వెంకట్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పాముల అశోక్, కోచ్ గిరిబాబు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీని రద్దు చేయాలి

**నల్లగొండ విద్య:** ఆల్ఫా స్వయం శక్తి సంఘం ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గండిచెర్వు వెంకన్న గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ గురుకులాల్లో జూనియర్ అసిస్టెంట్, అటెండర్ పోస్టులను ఔట్ సోర్సింగ్ ద్వారా రూ.2లక్షల నుంచి రూ.3లక్షల వరకు అమ్ముకున్నారని ఆరోపించారు.

# బిగుస్తున్న ఉచ్చు..

- మహిళా డిగ్రీ కళాశాలలో ఫీజుల చేతివాటంపై చర్యలు
- ప్రిన్సిపాల్ రెండు ఇంక్రిమెంట్లు కట్
- సూత్రధారిపై సస్పెన్షన్‌కు రంగం సిద్ధం

**నల్లగొండ విద్య:** జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఫీజుల చేతి వాటంపై ఉన్నతాధికారులు సీరియస్‌గా స్పందిస్తున్నట్లు తెలుస్తోంది. కళాశాలలో నాలుగేళ్ల ఫీజులను పక్కదారి పట్టించిన అధికారులకు సంబంధించి ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టినట్లు తెలిసింది. అందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్‌ను సోమవారం హైదరాబాద్‌కు పిలిపించి ఉన్నతాధికారులు తమదైన శైలిలో ప్రశ్నించినట్లు సమాచారం. ఈ విషయంపై ఉన్నతాధికారులు ప్రిన్సిపాల్‌కు సంబంధించిన రెండు ఇంక్రిమెంట్లను కట్ చేసినట్లు కూడా విశ్వసనీయ సమాచారం. 2009-2013 విద్యా సంవత్సరం వరకు విద్యార్థుల ఫీజులకు సంబంధించి అక్రమాలు జరిగాయని, గతంలో కళాశాలలో ఆడిట్ నిర్వహించిన అధికారులే తేల్చారు. ఈ విషయంపై ఇప్పటి వరకూ ఇద్దరు కింది స్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఆర్‌జేడీ కార్యాలయం నుంచి ఆదేశాలు కూడా జారి అయ్యాయి. ఫీజుల చేతివాటంపై ఉన్నతాధికారులు కళాశాలలో పనిచేస్తున్న ఉన్నత ఉద్యోగులపై కూడా అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ సమయంలో కళాశాలలో అకౌంటెంట్‌గా పనిచేసిన ఉద్యోగి పాత్రపై కూడా విచారణ చేపట్టినట్లు తెలిసింది. ఫీజుల చేతి వాటంపై సదరు ఉద్యోగి హస్తం కూడా ప్రముఖంగా ఉన్నట్లు గుర్తించిన అధికారులు ఆ అధికారిపై కూడా సస్పెన్షన్ వేటు వేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఫీజుల చేతివాటంలో సుమారు 8మంది ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం సస్పెన్షన్‌కు గురైన ఇద్దరు ఉద్యోగులు ఫీజుల సెక్షన్‌కు సంబంధం లేని కింది స్థాయి ఉద్యోగాల్లో పనిచేస్తున్నారు. వీరినే సస్పెండ్ చేసిన అధికారులు ఆ సెక్షన్‌లో పనిచేస్తున్న అధికారుల పాత్రను కూడా గుర్తించి వారిపై కూడా వేటు వేసేందుకు చర్యలు చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయంపై రెండు మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో స్పష్టత రానుంది. ఉన్నతాధికారులు చేస్తున్న విచారణతో ఆ సమయంలో ఫీజుల చేతివాటంలో ఉన్న అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ వ్యవహారం తేలితే తమపై చర్యలు తప్పవని నిర్ధారణకు వచ్చిన సదరు అధికారులు అధికార పార్టీ ప్రజాప్రతినిధులతో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఏదీ ఏమైనా ఫీజులచేతివాటం ప్రదర్శించిన అధికారులపై ఖచ్చితంగా వేటు అవకాశాలు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# విద్యార్థుల్లో కళా నైపుణ్యాన్ని పెంపొందించాలి

- డీఈవో చంద్రమోహన్

**నల్లగొండ విద్య:** విద్యార్థుల్లో కళా నైపుణ్యాన్ని పెంపొందించి ఉన్నతంగా రాణించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఈవో ఏలె చంద్రమోహన్ అన్నారు. ఎస్‌సీఈఆర్‌టీ సహకారం మేరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక డైట్ సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి జానపద నృత్య పోటీల ఎంపిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో నైపుణ్య శక్తిని పెంపొందించి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల్లో సామాజిక రుగ్మతలను రూపొందించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి మాట్లాడుతూ జానపద నృత్యాల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు జిల్లా స్థాయి పోటీలను నిర్వహించామని, వచ్చే నెలలో హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నట్లు తెలిపారు. శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్ విద్యార్థులు తెలంగాణ చరిత్రపై నృత్య ప్రదర్శన, జడ్పీహెచ్ఎస్ మర్రిగూడ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, చందంపేట కేజీబీవీ విద్యార్థులు హరితహారం, కేతేపల్లి మండలం చెరుకుపల్లి కేజీబీవీ విద్యార్థులు పర్యావరణం పచ్చదనం, దేవరకొండ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు వ్యవసాయంపై నృత్య ప్రదర్శన చేశారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి చందంపేట కేజీబీవీ విద్యార్థులు, ద్వితీయ బహుమతి జీహెచ్ఎస్ దేవరకొండ విద్యార్థులు, తృతీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ మర్రిగూడ విద్యార్థులు గెలుపొందారు. వీరికి జీసీడీవో అరుణ శ్రీ ప్రశంసా పత్రాలతోపాటు నగదు బహుమతులను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో చంద్రమోహన్

## ఎంప్లాయిమెంట్ కార్డులను రెన్యువల్ చేసుకోవాలి

**నల్లగొండ విద్య:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ల్యాప్స్ అయిన ఎంప్లాయిమెంట్ కార్డులను రెన్యువల్ చేస్తామని, ఆసక్తి గల అభ్యర్థులు రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి అక్బర్ హబీబ్ ఒక ప్రకటనలో తెలిపారు. 01.01.2000 నుంచి జూలై 2017 వరకు ఎంప్లాయిమెంట్ కార్డులను రెన్యువల్ చేస్తామని పేర్కొన్నారు. ల్యాప్స్ అయిన ఎంప్లాయిమెంట్ కార్డుతోపాటు పదో తరగతి మెమో జీరాక్స్ జత చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## సామూహిక సెలవుకు జాక్టో మద్దతు

**నల్లగొండ విద్య:** సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న ఉద్యోగులు నిర్వహించనున్న సామూహిక సెలవుకు జాక్టో సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం జరిగిన జాక్టో స్టీరింగ్ కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వంటెద్దు బిక్షంరెడ్డి, కె.వీరరాఘవులు, ఎన్.చంద్రశేఖర్‌రావు, శంకర్, కంకణాల లింగారెడ్డి, గణపురం బీమయ్య, బుచ్చిరాములు, ప్రభాకర్, బాకి యాదగిరి, అలీం, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎంజీయూ సీబీసీఎస్ సిలబస్‌పై ఓయూలో సమావేశం

- వీసీ సమక్షంలో సిలబస్‌కు ఆమోదం

**నల్లగొండ విద్య:** మహాత్మాగాంధీ యూనివర్సిటీ సీబీసీఎస్ సిలబస్‌పై హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో మంగళవారం సమావేశం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీబీసీఎస్ సిలబస్‌కు ఆమోదం తెలిపారు.

డిగ్రీ, పీజీ కోర్సులకు సంబంధించిన సిలబస్‌పై ఆమోదం తెలిపే పలు అంశాలను ఆమోదించారు.

## మిర్యాలగూడ-సూర్యాపేట రహదారికి

# దక్కని ఎన్‌హెచ్ హోదా

**రెండు వాణిజ్య పట్టణాల మధ్య ప్రయాణానికి ఇక్కట్లు**

**సిరిసిల్ల-పేట రహదారిని శెట్టిపాలెం వరకు విస్తరిస్తే ప్రయోజనం**

**అద్దంకి-నార్కట్‌పల్లి రోడ్డుకు అనుసంధానం**

**మెరుగుపడనున్న రవాణా సౌకర్యం**

(మిర్యాలగూడ)

ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదించిన మిర్యాలగూడ-సూర్యాపేట రోడ్డుకు జాతీయ రహదారి (ఎన్‌హెచ్) హోదా దక్కకపోగా, విస్తరణకు సైతం నోచుకోక రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక పలు రాష్ట్ర, ఆర్అండ్‌బీ రోడ్లను జాతీయ రహదారులుగా గుర్తించేందుకు ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. దీంతో రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలో 2,915 కిలోమీటర్ల విస్తరించి ఉన్న 21 ప్రధాన రహదారులను జాతీయ రహదారులుగా మార్చేందుకు కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. వీటిలో పలు రహదారుల అభివృద్ధికి టెండర్లు సైతం పిలవగా, రోడ్డు విస్తరణ పనులు జోరుగా సాగుతున్నాయి. అయితే నూతనంగా ఏర్పాటైన సూర్యాపేట జిల్లా నుంచి ప్రముఖ వాణిజ్య పట్టణమైన మిర్యాలగూడను కలిపే 31 కిలోమీటర్ల రోడ్డు జాతీయ రహదారిగా గుర్తింపునకు నోచుకోలేదు. మహారాష్ట్రలోని సీరోంచ పట్టణం నుంచి కరీంనగర్, జనగాం, సూర్యాపేట, మిర్యాలగూడ మీదుగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టు వరకు జాతీయ రహదారిగా మార్చాలని ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిపాదన రూపొందించింది. ఈ ప్రతిపాదనను ఎన్‌హెచ్ఏ(నేషనల్ హైవే అథారిటీ)కు కూడా సమర్పించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విభజన జరగడం, కొత్త ప్రభుత్వం రావడం, ఆ తరువాత పలు రహదారులకు జాతీయ హోదా దక్కినా సూర్యాపేట-మిర్యాలగూడ రోడ్డుకు మాత్రం ఆ అవకాశం కలగలేదు.

### రెండు పట్టణాల మధ్య రాకపోకలకు ఇక్కట్లు

జిల్లా కేంద్రమైన సూర్యాపేట, వాణిజ్య పట్టణమైన మిర్యాలగూడ మధ్య రాకపోకలకు తీవ్ర ఇక్కట్లు పడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో మంత్రి జగదీష్‌రెడ్డి చొరవతో సూర్యాపేట-మిర్యాలగూడ వయా భీమారం రహదారిని డబుల్ రోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయించగా, ఏడాది కాలంగా విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఈ పనులు సగం మేర కూడా పూర్తికాలేదు. కాగా, ఈ రహదారికి జాతీయ హోదా దక్కితే రవాణా అభివృద్ధికి అవకాశం కలుగుతుంది. మిర్యాలగూడ, సూర్యాపేట పట్టణాల మీదుగా ఇప్పటికే పలు జాతీయ రహదారులు వెళ్తున్నాయి. హైదరాబాద్-విజయవాడ ఎన్‌హెచ్-65 జాతీయ రహదారి సూర్యాపేట మీదుగా వెళ్తుండగా తాజాగా సిరిసిల్ల-సిద్దిపేట మీదుగా వచ్చే జనగాం-అర్వపల్లి 184 కిలోమీటర్ల రహదారిని సూర్యాపేట వరకు పొడిగించి జాతీయ రహదారిగా గుర్తించి ఎన్‌హెచ్-65కు అనుసంధానం చేశారు. ఈ రహదారిని ఎన్‌హెచ్-65 మీదుగా పిల్లలమర్రి స్టేజీ నుంచి కుసుమవారిగూడెం, భీమారం, ఆమనగల్లు, రావులపెంట, మొల్కపట్నం మీదుగా శెట్టిపాలెం వద్ద నార్కట్‌పల్లి-అద్దంకి రోడ్డుకు కలుపుతూ 31 కిలోమీటర్లు పొడిగిస్తే రెండు జాతీయ రహదారులను అనుసంధానం చేయడంతోపాటు రెండు పట్టణాల మధ్య రవాణా సౌకర్యం కూడా మెరుగుపడుతోంది. మిర్యాలగూడ పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో శెట్టిపాలెం-సూర్యాపేట రోడ్డు ఉంది. అదేవిధంగా సూర్యాపేట పాత బస్టాండ్ నుంచి పిల్లలమర్రి స్టేజీ కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ రోడ్డును పొడిగిస్తే అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై ఉన్న వాడపల్లికి కలపడం ద్వారా రెండు రాష్ట్రాలను అనుసంధానం చేసే జాతీయ రహదారిగా కూడా గుర్తింపు పొందే అవకాశం కూడా ఉంటుంది.



విస్తరణకు నోచుకోని సూర్యాపేట-భీమారం సింగిల్ రోడ్డు

**● జాతీయ హోదాలో మొండిచేయి**

రాష్ట్ర రహదారి అయిన అద్దంకి-నార్కట్‌పల్లిపై 55 కిలోమీటర్లు విస్తరించి ఉన్న నార్కట్‌పల్లి-మిర్యాలగూడ రోడ్డు పూర్తిస్థాయిలో జాతీయ రహదారిగా గుర్తింపు పొందలేదు. కేవలం మిర్యాలగూడ-వాడపల్లి (తెలంగాణ సరిహద్దు) వరకు 26 కిలోమీటర్ల మేర మాత్రమే జాతీయ రహదారి హోదా దక్కింది. నార్కట్‌పల్లి-మిర్యాలగూడ, సూర్యాపేట-మిర్యాలగూడ ప్రధాన రహదారులకు ఎన్‌హెచ్ హోదా దక్కకపోవడంతో పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో అభివృద్ధి చెందిన మిర్యాలగూడకు తీరని అన్యాయం జరిగిందని వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సిరిసిల్ల-సూర్యాపేట వరకు గుర్తించిన 184 కిలోమీటర్ల జాతీయ రహదారిని అద్దంకి-నార్కట్‌పల్లి రహదారి వరకు పొడిగిస్తే రెండు పట్టణాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడుతుందంటున్నారు. మిర్యాలగూడ పట్టణంలో 132 రైస్ మిల్లులుండగా, జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో భారీ గోదాంలు ఉన్నాయి. అంతేగాక సూర్యాపేట-మిర్యాలగూడ మధ్య ఏళ్ల తరబడి వర్తక, వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. గతంలో తిప్పర్తి-నకిరేకల్ మీదుగా 82 కిలోమీటర్లు ప్రయాణించి మిర్యాలగూడ నుంచి సూర్యాపేటకు వెళ్లేవారు. ఆ తరువాత గరిడేపల్లి నుంచి దురాజ్‌పల్లి వరకు రోడ్డు విస్తరణ చేయడంతో 48 కిలోమీటర్ల దూరం ప్రయాణించి పేటకు చేరుకుంటున్నారు. పదహారేళ్ల క్రితం మూసీనదిపై భీమారం వద్ద లోలెవల్ వంతెన నిర్మాణం జరగడంతో భీమారం మీదుగా 35 కిలోమీటర్ల దూరంతో ఈ రెండు పట్టణాల మధ్య వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. రెండు ప్రధాన పట్టణాల మధ్య ఉన్న ఈ 35 కిలోమీటర్ల రహదారి సింగల్ రోడ్డు. దీంతో దూరభారమైనప్పటికీ గరిడేపల్లి మీదుగానే పేటకు వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. పిల్లలమర్రి-వెదిరెవారిగూడెం వయా భీమారం మీదుగా శెట్టిపాలెం వరకు 31 కిలోమీటర్ల రోడ్డును జాతీయ రహదారిగా మారిస్తే దూరభారం తగ్గడంతోపాటు రెండు పట్టణాల మధ్య రవాణా సౌకర్యం మరింతగా మెరుగుపడుతుంది.

# ఉసురు తీస్తున్న యమపాశాలు

**● రైతులు, మూగజీవాలను బలిగొంటున్న విద్యుత్ తీగలు**

**● పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడుతున్న కుటుంబాలు**


**● క్షేత్ర స్థాయిలో పట్టించుకోని సిబ్బంది**

(నల్లగొండ టౌన్)

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. నాసి రకం పరికరాలు రైతన్నల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. పొలాల్లో తెగి పడుతున్న విద్యుత్ తీగల కారణంగా ఏటా విద్యుదాఘాతానికి గురై రైతులతోపాటు మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి. నాణ్యత లేని పరికరాలు, తక్కువ ఎత్తులో ఎల్‌టీ లైన్ తీగలు వేలాడుతుండటం, దానికి తోడు క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది సకాలంలో స్పందించక పోవటంతో దిక్కు లేక రైతులే స్తంభాలు ఎక్కి మరమ్మతులు చేసుకోవాల్సి వస్తుండటంతో రైతులు మృత్యువాత పడుతున్నారు. అయితే వాటిని విద్యుత్ అధికారులు గుర్తించకుండా తూతూ మంత్రంగా లెక్కలు వేసి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గడిచిన ఏడాది కాలంలో అధికారుల లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో కేవలం 39 మంది విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. దీంతోపాటు 122 మూగ జీవాలు గురై మృత్యువాత పడ్డట్టు లెక్కలు చెబుతుండటంగా, అనధికారికంగా మాత్రం ఆ సంఖ్య రెట్టింపు స్థాయిలో ఉన్నట్టు సమాచారం.

### రోడ్డున పడుతున్న రైతు కుటుంబాలు

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతు కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడుతున్నాయి. విద్యుదాఘాతంతో మృతి చెందిన వారు కాంట్రాక్ట్ కార్మికులైనా, ఇతరులైనా రూ.4లక్షలు, మూగ జీవాలైతే రూ.40 వేలు ఎక్స్‌గ్రేషియాగా చెల్లించాలని రెండేళ్ల క్రితం విద్యుత్ నియంత్రణ మండలి డిస్కమ్‌లను ఆదేశించింది. అయితే గడచిన ఏడాది జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం విద్యుదాఘాతంతో 39 మంది, 122 మూగ జీవాలు మృతి చెందినట్లు అధికారులు నివేదికను డిస్ట్రిబ్యూటరీ కంపెనీలకు పంపారు. అందులో ఇప్పటి వరకు కేవలం 19 మంది రైతులకు చెందిన కుటుంబాలకు మాత్రమే రూ.4లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 7 గురు మృతి చెందగా, 25 మూగ జీవాలు మృత్యువాత పడ్డాయి. దీనికి సంబంధించి ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా నష్ట పరిహారం చెల్లించలేదు. దీంతో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాయి.



### పరిహారానికి ఎన్నో అడ్డంకులు

విద్యుదాఘాతంతో మృతి చెందిన రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లింపులో అధికారులు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తొలుత విద్యుదాఘాతంతో మృతి చెందాడని నిర్ధారించాకే అధికారులు వారి రిజిస్టర్‌లో కేసు నమోదు చేసుకుంటారు. ఆ సమయంలోనే నానా కొర్రీలు పెట్టి కేసును నీరు గారుస్తున్నారని విమర్శలు ఉన్నాయి. తీరా కేసు నమోదయ్యాక పంచనామా, పోస్ట్‌మార్టం రిపోర్టు, ఎఫ్ఐఆర్, లీగల్ ఏయిడ్ సర్టిఫికెట్ ఇతరత్రా పత్రాలు జత చేయాలన్న నిబంధనల కారణంగా మృతుల కుటుంబాలు పరిహారానికి నోచుకోలేకపోతున్నాయి. ఆయా పత్రాలను జారీ చేసేందుకు రెవెన్యూ, పోలీసు యంత్రాంగాలు సైతం సహకరించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

### క్షేత్ర స్థాయిలో సిబ్బంది కొరత

విద్యుత్ శాఖను ఎంతో కాలంగా క్షేత్రస్థాయి సిబ్బంది కొరత పట్టి పీడిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తిన సమయంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది సకాలంలో స్పందించక పోవడంతో రైతులే స్వయంగా మరమ్మతులు చేసుకోవాల్సి వస్తోంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో జేఎల్ఎం, ఏఎల్ఎంల కొరత అధికంగా ఉండటంతో ఉన్న కొద్దిపాటి సిబ్బంది కూడా స్తంభాలెక్కి మరమ్మతులు చేసే పనులను పూర్తిగా మానేశారు. దీంతో రైతులు, గ్రామస్థులే ట్రాన్స్‌ఫార్మర్లు విద్యుత్ స్తంభాలు ఎక్కి మరమ్మతులు చేసుకుంటున్నారు. దానికితోడు ఇటీవల కాలంలో ట్రాన్స్‌ఫార్మర్లకు న్యూటల్ వైరు లాగడం మానేసి ఎర్తింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఎర్తింగ్‌లో లోపాలు, నిర్వహణ సరిగా లేకపోవడంతో ఊరంతా షాక్ కొట్టిన సందర్భాలు ఉన్నాయి. ఇటీవల తిప్పర్తి మండలంలో ఇదే తరహాలో ఓ వ్యక్తి విద్యుదాఘాతానికి గురయ్యాడు.

### ఇంకెన్నాళ్లు ఈ మృత్యుఘోష?

ఏటా వర్షాకాలానికి ముందే విద్యుత్ సరఫరాలో లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉన్నా, క్షేత్ర స్థాయిలో అలాంటి ఆ ప్రయత్నాలు జరగడటం లేదు. దీంతో పంట పొలాల్లోనే రైతన్నలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బలవుతున్నారు. వ్యవసాయానికి ప్రభుత్వం 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నప్పటికీ తీసుకోవాల్సిన భద్రతా చర్యలను పాటించకపోవడం, లోపాలను సరిదిద్దుకోకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ రంగ సంస్థలు భద్రతా చర్యలు తీసుకొని సరఫరాలోని లోపాలను గుర్తించి సరిదిద్దాలని, క్షేత్ర స్థాయిలో సిబ్బంది కొరతను తీర్చాలని రైతులు కోరుతున్నారు.

**● యాదాద్రి సమాచారం**



**ఉదయం :** 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

**● సాగర్ సమాచారం**



**నాగార్జునసాగర్ :**

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.00 (అడుగులు) (115.31 టీఎంసీలు)

**నీటి విడుదల**

| | |
|---|---|
| ఎడమ కాల్వ | నిల్ |
| కుడి కాల్వ | నిల్ |
| జలవిద్యుత్ కేంద్రం | నిల్ |
| ఎస్ఎల్‌బీసీ | 636 క్యూసెక్కులు |
| అవుట్ ఫ్లో | 850 క్యూసెక్కులు |
| ఇన్‌ఫ్లో | 850 క్యూసెక్కులు |
| శ్రీశైలం నీటిమట్టం | 785.00 అడుగులు |

**● మూసీ సమాచారం**




| | |
|---|---|
| నిల్వ సామర్థ్యం | 645 అడుగులు |
| ప్రస్తుతం | 640.5 అడుగులు |
| ఇన్‌ఫ్లో | 1560 క్యూసెక్కులు |
| అవుట్ ఫ్లో | 250 క్యూసెక్కులు |

**● పులిచింతల సమాచారం**



| | |
|---|---|
| పూర్తిస్థాయి నీటి నిల్వ | 45 టీఎంసీలు |
| ప్రస్తుత నీటి నిల్వ | 4.99 టీఎంసీలు |
| ఇన్‌ఫ్లో | 1582 క్యూసెక్కులు |
| అవుట్ ఫ్లో | నిల్ |

**● శాలిగౌరారం ప్రాజెక్టు**



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.



# సాగు చేస్తేనే... సాయం..

- సమన్వయ సమితులే కీలకం
- సెప్టెంబర్ 9లోగా ఏర్పాటుకు సన్నాహాలు
- కౌలు రైతులకు స్థానమేదీ..?

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

వర్షాభావం.. ప్రకృతి వైపరీత్యాలు.. గిట్టుబాటులేని ధరలతో నానాటికీ సంక్షోభంలో కూరుకుపోతున్న రైతులకు ఊరట కలిగించడానికి వచ్చే ఖరీఫ్ నుంచి ప్రారంభించనున్న ఎకరానికి రూ.4వేల సాయంపై రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను నిర్దేశించింది. సాగు చేసే విస్తీర్ణం మేరకే పెట్టుబడి సాయం అందించే విధంగా రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములు, వ్యవసాయేతర భూములు, వివాదాల్లో గల భూములకు సాయం అందించబోమని మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. సాగుచేసే భూములకు పెట్టుబడి సాయం అందించడంలో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి రైతు సమన్వయ సమితులు కీలకంగా మారనున్నాయి. అయితే వ్యవసాయమే జీవనాధారంగా బతుకులు వెళ్లదీస్తున్న కౌలు రైతులకు ఈ మాత్రం పెట్టుబడి సాయం అందకుండా పోతోంది. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల్లో సాగుచేసే భూములు గల పట్టాదారులనే సభ్యులుగా చేర్చుకోవాలనే నిబంధనలతో భూమికి కౌలు చెల్లించి.. ఆరుగాలం శ్రమించి పంట సాగు చేస్తే.. కాలం కలిసి రాకపోతే నష్టపోయే కౌలు రైతుల విషయం పట్టించుకోకపోవడంతో కౌలు పెట్టుబడి సాయంలో కౌలురైతుల పరిస్థితిపై అయోమయం నెలకొంది.

### సమన్వయ సమితులే కీలకం

రైతుల పంటల సాగుకు పెట్టుబడి సాయం పథకంలో రైతు సమన్వయ సమితులు కీలకం కానున్నాయి. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో రైతు సమన్వయ సంఘాల ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభం కానున్నాయి. సమన్వయ సంఘాల ప్రాముఖ్యత, వాటి ఏర్పాటుపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా టీఆర్ఎస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఏర్పాటు చేసి మంత్రులకు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించారు. గ్రామస్థాయిలో 15 మంది, మండల, జిల్లా స్థాయిలో 24మంది, రాష్ట్రస్థాయిలో 42మంది సభ్యులతో ఏర్పాటు చేయనున్నారు. సమన్వయ కమిటీ సభ్యుల్లో మూడింట ఒక వంతు మహిళా రైతులకు ప్రాతినిధ్యం కల్పిస్తారు. అదే విధంగా అన్ని కులాలకు అవకాశం కల్పించనున్నారు. గ్రామ స్థాయి రైతు సమన్వయ సమితిలో భూమి పట్టా కలిగి ఉండి సంబంధిత గ్రామ నివాసిగా ఉన్నవారికే అవకాశం కల్పించనున్నారు. ప్రతి సమన్వయ సమితికి ఒక్కో సమన్వయకర్త ఉంటారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సమన్వయ కమిటీ సభ్యులను, సమన్వయకర్తలను ప్రభుత్వమే నామినేట్ చేయనుంది. సమితి సభ్యులే ప్రభుత్వం అందించే ఎకరానికి రూ.4వేల సాయం పథకంతో పాటు క్రాప్ కాలనీలు, పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కేవిధంగా మార్కెటింగ్ సదుపాయాల వంటి అంశాలను పర్యవేక్షించనుంది. సమన్వయ సమితిల ఏర్పాటుకు అధికార పార్టీ నేతలు సన్నాహాలు ప్రారంభించారు. సెప్టెంబరు 9వ తేదీలోపు వీటిని ఏర్పాటు చేయడానికి యాదాద్రి భువనగిరి జిల్లాకు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఎమ్మెల్యేల సూచనల మేరకు రెవెన్యూ గ్రామాల వారీగా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. సమన్వయ సమితిలో ప్రాతినిధ్యం కోసం గ్రామ, మండల స్థాయి నాయకులు ఎమ్మెల్యేలు, మండల స్థాయి ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు చేస్తున్నారు.

### జిల్లాలో 299 రైతు సమన్వయ సమితులు

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి రైతులకు అందించే పెట్టుబడి సాయం పథకం అమలుకు ఏర్పాటుకు రెవెన్యూ గ్రామ ప్రాతిపదికన రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేయనుంది. దీని ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని 299 రెవెన్యూ గ్రామాల్లో గ్రామ స్థాయి రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయనున్నారు. అదే విధంగా 16 మండల స్థాయి రైతు సమన్వయ, ఒక జిల్లా రైతు సమన్వయ సమితి ఏర్పాటు కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా దాదాపు 6లక్షల ఎకరాల సాగుకు యోగ్యమైన భూమి విస్తీర్ణం ఉన్నట్టుగా అనధికార అంచనా.. జిల్లాలో రెవెన్యూ రికార్డుల ప్రకారం 1-బీ ప్రకారం 2.20లక్షల మంది రైతులు ఉండగా.. వ్యవసాయ శాఖ ఇప్పటి వరకు 1.80లక్షల మంది రైతుల వివరాలను సేకరించింది. ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి జిల్లాలోని సాగు చేస్తున్న పంటల వివరాలను సేకరించిన ప్రకారం ఎకరానికి రూ.4వేల చొప్పున అందించనున్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంట విస్తీర్ణం ప్రకారం రబీలో కూడా ఎకరానికి మరో రూ.4వేలను అందజేస్తారు. అయితే సాగుకు యోగ్యంకాని, వ్యవసాయేతర భూములకు, వివాదాల్లో ఉన్న భూములకు ఈ పెట్టుబడి సాయం పథకం వర్తించదని ప్రభుత్వం ప్రకటించింది.

### పట్టా ఉన్న రైతులకే సభ్యత్వం..

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్న రైతులను ఆదుకోవడానికి ప్రవేశపెడుతున్న ఎకరానికి రూ.4వేల పెట్టుబడి సాయం పథకం అమలుకు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గ్రామస్థాయి రైతు సమన్వయ సమితిలో పట్టాకలిగి, సాగు చేస్తున్న రైతులకే అవకాశం కల్పించాలని మార్గదర్శకాలు విడుదల చేశారు. వ్యవసాయానికి యోగ్యం కాని, వ్యవసాయేతర భూములకు, వివాదాల్లో భూములకు ఈ పథకం వర్తించదని ప్రకటించింది. దీంతో ఇతరుల భూములు సాగు చేసుకుని జీవిస్తున్న కౌలు రైతుల పరిస్థితి ఏమిటనేది స్పష్టం కావడం లేదు. సాగుభూములు కలిగిన వ్యాపారులు, ఉద్యోగులు తాము వ్యవసాయం చేయలేకపోవడంతో.. భూములు లేక, ఇతరత్రా జీవనోపాధి అవకాశాలు లేని రైతులు వారి భూములు సాగుచేసుకుని కౌలు చెల్లించడం జరుగుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటువంటి కౌలు రైతులు దాదాపు 20శాతం వరకు ఉంటారని అంచనా.. వాస్తవానికి కరువు, ప్రకృతి వైపరీత్యం, గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్న రైతుల్లో కౌలుదారు రైతులే అధిక శాతం ఉంటారు.. రైతు ఆత్మహత్యల ఘటనల్లో కూడా కౌలు రైతులే ఎక్కువ అని గణాంకాలు చెబుతున్నాయి.

అయితే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్టం వాటిల్లకుండా.. అప్పుల పాలు కాకుండా ప్రతిష్టాత్మక పథకంగా చేపడుతున్న ఎకరానికి రూ.4వేల పెట్టుబడి సాయం నిజమైన బాధితులకు అందకుండా పోతుండటంపై కౌలు రైతుల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. ప్రభుత్వం ఇప్పటికే ఇన్‌పుట్ సబ్సిడీలు, పంటరుణాలపై కౌలు రైతులపై నిర్లక్ష్యం చేస్తుండగా.. తాజా పెట్టుబడి సాయం పథకంలో కూడా వారిని విస్మరించడం శోచనీయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## క్షేత్రపాలకుడికి శాస్త్రోక్తంగా నాగవల్లీ దళార్చనలు

**యాదాద్రి టౌన్ :** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి నాగవల్లీ దళార్చనలు, లక్ష్మీనృసింహుడికి నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. కొండపైన పుష్కరిణి వద్దనున్న ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు స్వామిని వేదమంత్రాలు, పంచామృతాలతో అభిషేకించారు. సింధూరం, వివిధ పూలమాలలతో అలంకరించి తమలపాకులతో సహస్రనామార్చనలు జరిపారు. వడపప్పు, పానకం, బూరెలు, అరటిపండ్లు నివేదన చేసి భక్తులకు పంచిపెట్టారు. కొండపైన వానరాలకు అరటిపండ్లను ఆహారంగా ఇచ్చారు. అదేవిధంగా వేకువజామున స్వయంభువులను, బాలాలయ కవచమూర్తులను ఆరాధించారు. నిజాభిషేకం, తులసీ అర్చనలు చేసి హోమ పూజలు చేపట్టారు. అనంతరం ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించి నిత్య కల్యాణోత్సవాన్ని ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. అనుబంధ శివాలయంలో ముక్కంటికి నిత్య పూజలు, వ్రత మండపంలో సత్యదేవుడి వ్రతాలు స్మార్త పద్ధతిలో ఆరాధనలు కొనసాగాయి.

### నిత్య ఆదాయం రూ.3.82లక్షలు

స్వామికి మంగళవారం భక్తుల నుంచి రూ.3,82,756 ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.31,368, ప్రత్యేక దర్శనాల ద్వారా రూ.13,100, వ్రతపూజల ద్వారా రూ.17,500, కల్యాణకట్ట ద్వారా రూ.14,000, గదుల విచారణశాఖ ద్వారా రూ.39,090, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.2,05,070, శాశ్వతపూజల ద్వారా రూ.12,000 వచ్చినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.



ఆంజనేయస్వామికి ఆకుపూజ నిర్వహిస్తున్న అర్చకులు

## దినఫలాలు

**అదృష్టసంఖ్యలు : 3, 5**

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

**మిథునరాశి: (మే21-జూన్21):** ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

**సింహరాశి: (జూలై24-ఆగస్ట్23):** పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

**మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20):** ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



మొల్కచెర్ల ప్రాథమికోన్నత పాఠశాల

ఆ పాఠశాల ప్రాంగణంలోకి అడుగుపెట్టగానే పచ్చదనం, పరిశుభ్రత స్వాగతం పలుకుతుంది. ప్రతి చెట్టును ఓ ప్రముఖ రచయిత పేరుతో పిలుచుకుంటూ అపురూపంగా వాటి ఆలనా పాలనా చూసుకోవటం అక్కడి ఉపాధ్యాయులు, విద్యార్థులు అదృష్టంగా భావిస్తుంటారు. గోడలపై చరిత్ర విశేషాలను తెలిపే చిత్రాలు, వృత్తి ధర్మానికి న్యాయం చేసే ఉపాధ్యాయులు, క్రమశిక్షణ గల విద్యార్థులు, సేవాగుణం గల దాతలు ఆ పాఠశాలకే సొంతం. అదే అడవి దేవులపల్లి మండలం మొల్కచెర్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల. మారుమూల గ్రామాల్లో సైతం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు మించి విద్యలో నూతన ఒరవడిని సృష్టిస్తోంది. ప్రధానోపాధ్యాయుడి దృఢ సంకల్పానికి ఉపాధ్యాయులు, గ్రామస్థుల సహకారం తోడవడంతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొంది 2016-17 గాను రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ పాఠశాలగా ఎంపికై జాతీయ స్థాయికి నామినేట్ కావడం విశేషం.

● అడవిదేవులపల్లి(దామరచర్ల)



స్వచ్ఛభారత్‌లో భాగంగా మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

# స్వచ్ఛ పాఠశాల

మొల్కచెర్ల చుట్టుపక్కల గిరిజన తండాలు అధికం. 2011లో పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా వడ్త్యా వెంకట్రాంనాయక్ బాధ్యతలు చేపట్టడంతో పాఠశాల రూపు మారిపోయింది. విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించి తల్లిదండ్రులకు విద్య యొక్క ఆవశ్యకతను వివరించి.. పిల్లల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారు.

## పాఠశాలలో ప్రత్యేకతలు

పాఠశాల గేటు వద్ద నుంచే ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడుతుంది. పరిశుభ్రతను తెలిపే పలు చిత్రాలు పాఠశాల గోడలపై దర్శనమిస్తుంటాయి. పాఠశాల వరండా, తరగతి గదుల్లో ప్రముఖుల చిత్రాలు, విజ్ఞానశాస్త్రానికి సంబంధించిన చిత్రాలు, అత్యవసర ఫోన్ నెంబర్లు, పాఠశాల బాలిక చేతన కమిటీ, పచ్చదనం - పరిశుభ్రత కమిటీ, క్రీడలు సాంస్కృతిక కమిటీ, మధ్యాహ్న భోజన కమిటీలను విద్యార్థులతో ఏర్పాటు చేసి అట్టి కమిటీల పేర్లు గోడలపై పెయింటింగ్ రూపంలో పొందుపర్చారు. పాఠశాలలోకి అడుగుపెట్టగానే ప్రశాంతమైన వాతావరణం చూపరులను ఆకట్టుకుంటోంది.



## విద్యార్థులకు కంప్యూటర్‌లో ప్రావీణ్యం

గత కొన్నేళ్ల క్రితం పాఠశాలకు కంప్యూటర్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో పలువురు విద్యార్థులు కంప్యూటర్ విద్యలో ప్రావీణ్యం సంపాదించారు. విద్యార్థులకు ప్రతిరోజు గంటపాటు కంప్యూటర్ విద్యను అందిస్తున్నారు. దాతల సహకారంతో పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టారు. విద్యార్థులకు సులభంగా విద్యను అందించేందుకు హెచ్‌ఎం.వెంకట్రాంనాయక్ సొంతంగా రూ.16,000 వెచ్చించి ప్రొజెక్టర్‌ను కొనుగోలు చేసి విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు.

## విద్యార్థులు సాధించిన విజయాలు

పాఠశాల విద్యార్థులు చదువు, పచ్చదనం, పరిశుభ్రతలోనే కాకుండా ప్రయోగాలు నిర్వహించడంలోనూ దిట్టే. సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై, పొగతాగడం వల్ల ఊపిరితిత్తులు ఏ విధంగా చెడిపోతాయి. తుఫానులు ఏ విధంగా సంభవిస్తాయనే పలు ప్రయోగాలు నిర్వహించారు. గణితశాస్త్రంపై మక్కువ ఉన్న విద్యార్థులతో ప్రయోగాలు నిర్వహిస్తుంటారు. 2012, 2013లో జిల్లా స్థాయి విజ్ఞాన శాస్త్ర మేళాలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి అవార్డులను సొంతం చేసుకున్నారు. 2015 డిసెంబర్‌లో నిర్వహించిన స్వచ్ఛ పాఠశాల అవార్డుల్లో జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో పాఠశాల నిలిచింది. 2016-17 గాను రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ పాఠశాలగా ఎంపికై జాతీయస్థాయికి నామినేట్ అయింది.

## క్రమశిక్షణ భేష్

విద్యార్థులకు క్రమశిక్షణతోపాటు చదువుల్లోను ఉపాధ్యాయులు తీర్చిదిద్దారు. మధ్యాహ్న భోజనం అమలు పద్ధతి ప్రకారం ఉంటుంది. ప్రతిరోజు విద్యార్థులతో ఉపాధ్యాయులు యోగా చేయిస్తారు. ప్రతిరెండు నెలలకో సారి ఎస్‌ఎంసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారంపై చర్చిస్తుంటారు.

### విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం..



ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలకు తోడు దాతల సహకారంతో విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం. పాఠశాల అభివృద్ధికి అదనపు సమయాన్ని కేటాయిస్తున్నాం. రానున్న రోజుల్లో దాతల సహకారంతో విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకొంటున్నాం.

**- వడ్త్యా వెంకట్రాంనాయక్, ప్రధానోపాధ్యాయుడు.**



పాఠశాల ప్రాంగణంలో చెట్లు



# పూలు ప్రియం

## గతమెంతో నయం



**పుష్పం.. ఫలం.. తోయం ఇవి పూజకు ప్రధాన సాధనాలు. వీటిని దేవుడికి ప్రాణ ప్రదాతలుగా భక్తులు భావిస్తా రు. సాధారణంగా తొలి ఏకాదశితో పండుగల కోలాహలం మొదలవుతోంది. శ్రావణం తర్వాత వచ్చే భాద్రపద మాసం అత్యంత పవిత్రమైందని మహిళలు భావిస్తారు. కుటుంబ ఆయురారోగ్యాలు, సిరిసంపదల కోసం తమ ఆరాధ్య దేవతలను మా సాంతం వరకు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. పూజలో పుష్పం లేకపోతే దేవుడు అనుగ్రహించడని భక్తుల విశ్వాసం. ఇంట్లో, గుడిలో జరిపే ఏ చిన్నపాటి పూజకైనా పూలు ఉండాల్సిందే. ఈ మాసంలో పూజలకు ప్రాధాన్యం ఏర్పడటంతో ఈ మాసం ఆరంభం నుంచే పూల ధరలు కొండెక్కాయి. పూల ధరలు బహి రంగ మార్కెట్లో భగ్గుమంటున్నాయి. మూరెడుపూలు జడలో అలంకరించుకోవడానికి మహిళలు రూ.20 ఖర్చు చేయాల్సి వస్తోంది.**

- మిర్యాలగూడ అర్బన్

### తగ్గిన సాగువిస్తీర్ణం...

హైదరాబాద్, ఖమ్మం, మెదక్ జిల్లాలోని మెట్టప్రాంతాల్లో సాగైన తోటల నుంచి పూలు జిల్లాల ప్రధాన కేంద్రాలకు దిగుమతి అవుతాయి. జూలై, ఆగస్టు మాసాల్లో పూలు మార్కెట్‌కు వస్తాయి. ఈ ఏడాది ఎండల తీవ్రతతో భూగర్భజలాల మట్టం పడి పోవడంతో ఆయా ప్రాంతాల్లో సాగు విస్తీర్ణం తగ్గింది. శ్రావణ మాస డిమాండ్‌కు అనుగుణంగా పూల దిగుమతి లేనందున ధరలు ప్రియమయ్యాయి.

### పొరుగు రాష్ట్రాలనుంచి దిగుమతి

తెలంగాణ ప్రాంతంలో పూల తోటల సాగు విస్తీర్ణం తగ్గిన నేపథ్యంలో వ్యాపారులు ఇతర రాష్ట్రాల పూల దిగుబడులపై ఆధారపడాల్సి వస్తోంది. గుంటూరు, నర్సరావుపేట, కర్ణాటక, బెంగళూరు నుంచి పూలను దిగుమతి చేసుకుంటున్నారు. ప్రస్తుతం శుభ గడియలు ఉండటంతో పూల విక్రయా లు ఊపందుకున్నాయి. సోమ, గురు, శుక్ర, శనివారాల్లో బహిరంగ మార్కెట్లో పూల కొరత అధికంగా ఉంటోంది. ఆయా రోజుల్లో ఇతర ప్రాంతాల నుంచి దిగుమతైన పూలను కొద్ది గంటల వ్యవధిలోనే వ్యాపారులు విక్రయి స్తున్నారు. పూలకు డిమాండ్ పెరగడంతో కావాల్సిన పూలకోసం రెండు, మూడు రోజులు ముందుగానే ఆర్డర్, అడ్వాన్స్ ఇచ్చి పూలను కొనుగోలు చేయాల్సి వస్తోందని వ్యాపారులు తెలిపారు. రూ.15వేల విలువైన పూలను కొనుగోలు చేస్తే వాటిని జిల్లాలోని ప్రధాన పట్టణాలకు తీసుకువచ్చేందుకు రూ.1500 నుంచి రూ.2వేల రవాణా భారం పడుతుందని వ్యాపారులు చెబుతున్నారు. తమకు గిట్టుబాటు కావడం కోసం ధరలు పెంచి అమ్మాల్సి వస్తోందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగల నాటికి పూల ధరలు మరింతగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### బహిరంగ మార్కెట్లో పూల ధరలు ఇలా..

| పూలరకం | ఆషాడంలో | శ్రావణం | భాద్రపదం |
|---|---|---|---|
| 1. గులాబి (20పూలకట్ట) | రూ. 80 | రూ. 110 | రూ.120 |
| 3. చామంతి (50గ్రా.) | రూ. 10 | రూ. 20 | రూ.20 |
| 2. బంతి (కిలో) | రూ. 90 | రూ. 150 | రూ.80 |
| 4. మల్లెపూలు (కిలో) | రూ. 350 | రూ. 500 | రూ.360 |
| 5. కనకాంబరాలు (కిలో) | రూ. 600 | రూ. 800 | రూ.700 |
| 6. సన్న జాజి (కిలో) | రూ. 300 | రూ. 450 | రూ.320 |
| 7. జరబరా (10పూల కట్ట) | రూ. 60 | రూ. 120 | రూ.80 |
| 8. ఆస్పరా (250గ్రా.) | రూ. 25 | రూ. 60 | రూ.30 |
| 9. లిల్లీ (100గ్రా.) | రూ. 45 | రూ. 80 | రూ.65 |

### పెళ్లిపందిళ్ల అలంకరణకు రెట్టింపు ధర..

ఈ మాసంలో ముహూర్తాలు ఎక్కువగా ఉండటంతో పెళ్లిళ్ల సందడి ఎక్కువగా కనిపిస్తోంది. వివాహ వేదికలైన పెళ్లిమండపాలను అలంకరించేందుకు రకరకాల రంగుల అందమైన పుష్పాలను వినియోగిస్తుంటారు. మండపాల అలంకరణకు ప్రధానం గా కనకాంబరాలు, గులాబి, సన్న జాజి, చామంతి, జాజి, లిల్లీ పుష్పాలతో పాటు జరబరా, ఆస్పరాలను ఎక్కువగా వినియోగి స్తారు. ఒకవైపు శ్రావణ మాస పూజలు, మరోవైపు శుభకార్యాల కోలాహలం వెరసి పూల వినియోగం అధికమైంది. దీంతో బహిరంగ మార్కెట్లో పూల కొరత ఏర్పడి పెళ్లిపందిర్ల అలంకరణ ఖరీదైన వ్యవహారంగా మారింది. గతేడాది కల్యాణమండం అలంకరణ కోసం పూలకు రూ.8 వేల నుంచి రూ.10 వేలు ఖర్చయితే ఈ ఏడాది రూ.15 వేల వరకు ఖర్చవుతున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు.



## కడుపుకోతను మిగుల్చుతున్న

# ర్యాగింగ్ భూతం

- **ర్యాగింగ్‌కు నిన్న రిషితికేశ్వరి, నేడు సహస్ర బలి**
- **కోటి ఆశలతో కళాశాలలో అడుగెడుతున్న విద్యార్థులు**
- **కొండంత అండగా ఉండాలంటున్న తల్లిదండ్రులు, యాజమాన్యాలు**
- **సరదా పేరుతో ర్యాగింగ్ చేస్తే అరెస్టులు, శిక్షలు తప్పవంటున్న పోలీసులు**




(కోదాడ)

తెలుగురాష్ట్రాల్లో అక్కడక్కడ జరుగుతున్న ర్యాగింగ్ భూతం అభం శుభం తెలియని విద్యార్థులను బలితీసుకుంటోంది. కోటి ఆశలతో కళాశాలలో అడుగుపెడుతున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ర్యాగింగ్ భూతం ఆందోళకు గురిచేస్తోంది. ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా.. ఏదో ఒకచోట ర్యాగింగ్ విద్యార్థులను బలి తీసుకుంటూనే ఉంది. తల్లిదండ్రులకు కడపుకోతను మిగులుస్తూ.. కన్నీటి ధారలకు నిలయంగా మారుతుంది. రెండేళ్ల క్రితం వరంగల్ జిల్లాకు చెందిన రిషితికేశ్వరి మృతిచెందిన ఉదంతమే ఉదాహరణగా చెప్పవచ్చు. నాగార్జున యూనివర్సిటీలో జరిగిన రిషితికేశ్వరీ ఆత్మహత్య సంఘటన రెండు రాష్ట్రాలను కదలించింది. ఈ సంఘటన తల్లిదండ్రులనే కాకుండా విద్యార్థులకు కన్నీళ్లు తెప్పించింది. విద్యార్థిని ఆత్మహత్యపై ఎందుకిలా జరిగిందని ప్రతిఒక్కరూ ప్రశ్నించుకోవటమే గాక, తమ వంతుగా నిట్టూర్చారు. అలా ఎందుకు చేసిందో అని తపన పడ్డారు. ఈ ప్రశ్నలన్నింటికీ ఒకటే కారణం. అదే ర్యాగింగ్.. ఇదిలా ఉంటే ఆదివారం సంగారెడ్డి జిల్లాలో పాలిటెక్నిక్ విద్యార్థినీ సీనియర్ల ర్యాగింగ్ భరించలేక ఆత్మహత్య చేసుకుంది. ర్యాగింగ్ భూతానికి అడ్డుకట్ట వేయాలని, మేథావులు, నిపుణులు, తల్లిదండ్రులు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ 62 కళాశాలల్లో 18వేల మంది విద్యార్థులు ఉన్నారు.

## ర్యాగింగ్ మొదలైందిలా...


దశాబ్దం కిందటే ర్యాగింగ్ నిరోధక చట్టాలను ప్రభుత్వాలు అమలులోకి తెచ్చినా.. ఏటా ర్యా గింగ్ పెనుభూతం పెరుగుతూనే ఉంది. కొత్త అభ్యర్థులను సిగ్గు, బిడియం పోగొట్టడానికి సైన్యంలో బ్రిటీష్ కాలంలోనే ర్యాగింగ్ జరుగుతుండేది. తర్వాత కాలంలో అది క్రీడారంగానికి పాకినట్లు సమాచారం. అప్పట్లో ర్యాగింగ్ అంటే కేవలం పరిచయం చేసుకుని, సరదాగా మాట్లాడేవారు. అది కాస్త క్రమేపీ విద్యారంగంలోకి వ్యాపించి వికృతరూపం దాల్చింది. దేశంలోనే వివిధ విశ్వవిద్యాలయాల్లో జాతీయస్థాయి విద్యా సంస్థల్లో కూడా ఇది ప్రవేశించింది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక విద్యాసంస్థల్లో ఈ ర్యాగింగ్ శృతిమించింది.





## ర్యాగింగ్ చట్టం

కళాశాలలో ర్యాగింగ్ నిరోధానికి 1997లో ప్రభుత్వం చట్టం చేసింది. విద్యాసంస్థల్లో చేపట్టాల్సిన చర్యలను సూచిస్తూ 1997ఆగస్టు 31న జీవో నెంబర్ 67ను విడుదల చేసింది. ఏ చర్య ద్వారానైనా ఒక విద్యార్థికి అవమానం లేదా భయం కలగడం, అవహేళన చేయడం, మానసిక గాయాలు చేయడాన్ని ర్యాగింగ్ అనే నేరంగా చట్టం పేర్కొంది. ఈ నేరానికి పాల్పడిన వారిపై సెక్షన్-4 ప్రకారం కేసు నమో దు చేస్తారు. ఒక విద్యార్థిని అవమానించి, అత డిని బాధిస్తే ఆరునెలల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తారు. నేరపూర్వక బలవంతం లేదా దాడిచేస్తే నిందితుడికి ఏడాది జైలు, రూ.2 వేల జరిమానా విధిస్తారు. ఒక విద్యార్థిని అక్రమంగా నిర్బంధానికి గురిచేసి గాయపరిస్తే నిందుతుడికి రెండేళ్ల జైలు. రూ.5వేల జరిమానా విధిస్తారు. అంతేగాక ర్యాగింగ్ వల్ల విద్యార్థి మరణిస్తే, ఆ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా... నేరస్తుడికి జీవితఖైదు లేదా పదేళ్ల జైలుశిక్ష, రూ.50వేల జరిమానా విధిస్తారు.



## ఫిర్యాదు ఇలా...

ప్రాణం మీదకు తెచ్చేవి అంటే హాస్టల్ పైఅంతస్తు పిట్టగోడపై నడవమనడం, సిగరెట్, లైటర్‌తో ఒంటిని లేదా వస్త్రాలను అంటిస్తుంటే.. కత్తి, తుపాకీతో భయంపెడుతుంటే.. లైంగికంగా వేధిస్తూ ఎవరన్నా.. ర్యాగింగ్‌కు పాల్పడితే పోలీసులకే కాకుండా జిల్లా న్యాయసేవాధికార సంస్థలకు బాధితులు నేరుగా ఫిర్యాదుచేయవచ్చు.

# 'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

## భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది. ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

### మోడల్ - 1
### పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

**టైప్ 1:** నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

**టైప్ 2:** నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

### టైప్ 1

**1.** ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: సి
**వివరణ:** భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

**2.** ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: బి
**వివరణ:** నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

**3.** ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: ఎ
**వివరణ:** ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

**4.** ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: డి
**వివరణ:** పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

**5.** ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: డి
**వివరణ:** గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

**6.** ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: ఎ
**వివరణ:** బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

**7.** ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: బి
**వివరణ:** జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

**8.** ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: సి
**వివరణ:** నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

**9.** ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: ఎ
**వివరణ:** గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

**10.** ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: ఎ



Panditi Meenakshi Pavan
Senior Faculty

**Competitive Exams Special**

**వివరణ:** ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

**11.** ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: సి
**వివరణ:** తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

**12.** ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: డి
**వివరణ:** కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

**13.** ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: డి
**వివరణ:** లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

**14.** ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: బి
**వివరణ:** గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

**15.** ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: డి
**వివరణ:** వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

**16.** ఎ) బైకాల్ బి) థాల్ సి) చిలక డి) థార్
సమాధానం: డి
**వివరణ:** థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

**17.** ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: సి
**వివరణ:** ఎల్లోరా మినహా మిగిలివన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

**18.** ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: బి
**వివరణ:** ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. అయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

**19.** ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: ఎ
**వివరణ:** గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

**20.** ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: డి
**వివరణ:** డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

**21.** ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: బి
**వివరణ:** వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

**22.** ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: ఎ
**వివరణ:** నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

**23.** ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: సి
**వివరణ:** మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

**24.** ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: డి
**వివరణ:** బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

**25.** ఎ) పాదరసం బి) ఆక్సిజన్ సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: ఎ
**వివరణ:** నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

**26.** ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: ఎ
**వివరణ:** కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

**27.** ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: సి
**వివరణ:** కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

**28.** ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: డి
**వివరణ:** ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

**29.** ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: సి
**వివరణ:** అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

**30.** ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: డి
**వివరణ:** గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

**31.** ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతావన్ డి) ఫారడే
సమాధానం: సి
**వివరణ:** బీతావన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

**32.** ఎ) క్యారట్ బి) అల్లం సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: డి
**వివరణ:** ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

**33.** ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: ఎ
**వివరణ:** గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

**34.** ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: బి
**వివరణ:** బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

**35.** ఎ) దాద్రానగర్ హవేలి బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి డి) జార్ఖండ్
సమాధానం: డి
**వివరణ:** జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

**36.** ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: సి
**వివరణ:** బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

**37.** ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్ సి) అబుల్ ఫజిల్ డి) తాన్‌సేన్
సమాధానం: బి
**వివరణ:** ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

**38.** ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: బి
**వివరణ:** అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

**39.** ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: ఎ
**వివరణ:** మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

## JOBS ఉద్యోగాలు

### సిడాక్

నోయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

**మొత్తం ఖాళీలు: 67**

**ప్రాజెక్ట్ మేనేజర్** **ఖాళీలు:** 2
**అర్హత:** బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
**వయసు:** 50 ఏళ్లు మించరాదు

**ప్రాజెక్ట్ ఇంజనీర్** **ఖాళీలు:** 65
**అర్హత:** బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
**వయసు:** 37 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ టెస్ట్:** సెప్టెంబరు 23
**దరఖాస్తు ఫీజు:** రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:**సెప్టెంబరు 18
**చిరునామా:** Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
**వెబ్‌సైట్:** http://cdac.in/

### ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం ఖాళీలు: 66**

**టెక్నికల్ సూపరింటెండెంట్** **ఖాళీలు:** 3
**అర్హత:** డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** 30 ఏళ్లు మించరాదు.

**వర్క్‌షాప్ సూపరింటెండెంట్** **ఖాళీలు:** 1
**అర్హత:** బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 30 ఏళ్లు మించరాదు.

**సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్)** **ఖాళీలు:** 1
**అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
**వయసు:** 30 ఏళ్లు మించరాదు.

**మెడికల్ అటెండెంట్** **ఖాళీలు:** 34
**అర్హత:** 10వ తరగతి
**వయసు:** 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

**లేడీ మెడికల్ అటెండెంట్** **ఖాళీలు:** 15
**అర్హత:** 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
**వయసు:** 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

**కన్జర్వేషన్ అసిస్టెంట్** **ఖాళీలు:** 2
**అర్హత:** 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

**జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ ఖాళీలు:** 9
**అర్హత:** 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
**వయసు:** 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

**ఎవల్యూషన్ అసిస్టెంట్** **ఖాళీలు:** 1
**అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
**ఎంపిక:** రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:**సెప్టెంబరు 24
**దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ:** అక్టోబరు 4
**వెబ్‌సైట్:** www.sscsr.gov.in

# రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

## భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

## జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ట సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణానంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

| సమాధానాలు | | | | | |
|---|---|---|---|---|---|
| | | 15) ఎ | 24) ఎ | 33) సి | 42) బి |
| 1) సి | 8) బి | 16) బి | 25) సి | 34) ఎ | 43) సి |
| 2) ఎ | 9) సి | 17) సి | 26) బి | 35) డి | 44) బి |
| 3) ఎ | 10) బి | 18) బి | 27) ఎ | 36) సి | 45) డి |
| 4) డి | 11) ఎ | 19) సి | 28) డి | 37) బి | 46) ఎ |
| 5) ఎ | 12) సి | 20) డి | 29) డి | 38) ఎ | 47) బి |
| 6) సి | 13) సి | 21) ఎ | 30) ఎ | 39) సి | 48) సి |
| 7) బి | 14) డి | 22) సి | 31) సి | 40) డి | 49) ఎ |
| | | 23) ఎ | 32) బి | 41) సి | 50) సి |

## అడ్మిషన్స్

### జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
**పీజీ కోర్సులు:** ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
**టెస్ట్ పేపర్స్ - కోడ్స్:** బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
**అర్హత:** గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
**జామ్ 2018 జరిగే తేదీ:** 2018 ఫిబ్రవరి 11
**ఫలితాల విడుదల:** 2018 మార్చి 20
**ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** సెప్టెంబరు 5
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** అక్టోబరు 10
**వెబ్‌సైట్:** www.jam.iitb.ac.in

### ఉస్మానియా యూనివర్సిటీ


ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
**కోర్సు వ్యవధి:** ఏడాది
**అర్హత:** 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్‌ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 16
**వెబ్‌సైట్:** www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

# తాతయ్య కోసం.. ఓ యాప్




**ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.**

క్లిక్ అండ్ ఫైండ్




కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.




'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్స్, బయోకెమిస్ట్స్, ఎపిడెమియోలజిస్ట్స్, న్యూరో సైంటిస్ట్స్‌లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'

**- కావ్య**

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'

- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

## టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

## నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో
డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?
రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

## సూక్తి

పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

## రంగులు వేయండి




## పదాలు గుర్తించండి

shoe
duck
doll
globe
block
green

| | | | | | |
|---|---|---|---|---|---|
| x | k | c | o | l | b |
| l | n | e | e | r | g |
| l | g | l | o | b | e |
| o | q | n | c | w | c |
| d | n | s | h | o | e |
| u | w | k | c | u | d |

## ఔనా!

నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.



## చెప్పగలరా?


జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

## మీకు తెలుసా?




అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

## చుక్కలు కలపండి




## దారి కనుక్కోండి



## జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ..............
2. LDOR ▶ ..............
3. ALPM ▶ ..............
4. TLAL ▶ ..............

## జంతర్ మంతర్


1. రాయంజకీ ▶ ..............
2. అన్నతంత్యు ▶ ..............
3. నీతఅవి ▶ ..............
4. నంవమార్త ▶ ..............

## జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL
జంతర్‌మంతర్ : 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం
చెప్పగలరా? : జాతీయం

"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

# SUPER HIT... నేడే చూడండి




## శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

**తారకరామ** - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
**సత్యం** - అమీర్‌పేట్ 11.30,2.30,6.30,9.30
**వైజయంతి** - నాచారం 10.45,2.00,5.45,9.00
**భ్రమరాంబ** - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
**రాజధాని** కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

**గణేష్** ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 Fully Renovated with 2K Projectionతో గొప్ప ప్రారంభ చిత్రం

PRASADS ఎ/సి - 9.15,10.30,12.45,4.00, 6.45,10.15 బిగ్‌స్క్రీన్: 7.30PM
PVR 10.00,10.55,1.25,4.45,7.05,11.00
PVR బంజారాహిల్స్ 10.15,4.00,7.10,11.10
PVR పంజాగుట్ట 10.00,1.10,4.40,7.55,11.00
PVR 10.00,11.00,12.45,3.45,4.15,6.45,7.15,10.20,11.00
INOX 10.25,12.50,3.55,6.10,7.15,10.00
INOX 10.05,1.45,3.35,6.10,9.50
అమీర్‌పేట్ 10.00,1.50,7.20,10.55
శామీర్‌పేట్ 10.05,1.40,4.25,10.50
Cinépolis 10.30,1.30,4.30,7.20,10.30
Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10
Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10
TIVOLI 10.00,1.25,4.10,7.20,10.45
Cine Planet 9.50,1.25,4.05,7.15,10.35
దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.00,7.30,11.00
ఇ.సి.ఐ.ఎల్ రోడ్ 10.45,2.00,5.45,9.00
ASIAN 9.50,1.15,4.00,7.05,10.15,10.30
మూసాపేట్ - 11.30,2.30,6.30,9.30
ASIAN 9.50,1.15,4.05,7.15,10.45
ASIAN 10.00,1.25,4.10,7.00,10.30
ASIAN RADHIKA 9.50,1.25,4.00,7.00,10.35
ASIAN దిల్‌సుఖ్‌నగర్-10.45,2.15,5.45,9.15
Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15
MULTIPLEX BVK ఎల్.బి.నగర్ - 10.30,1.15,4.30,7.15,10.45
ASIAN SHAH చింతల్ - 10.45,5.45,9.30
ASIAN హన్మకొండ 9.50,1.00,4.10,7.00,10.30
GEETHA ASIAN నిజామాబాద్ 9.50,1.15,4.00,7.25,10.45
ప్రతీమ మల్టీప్లెక్స్ - కరీంనగర్
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

**శ్రీలక్ష్మి** ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.45,3.00,6.45,10.00
**శ్రీరాములు** ఎ/సి - మూసాపేట్ 11.15,2.30,6.15,10.00
**సూపర్** ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
**శ్రీదేవి/శ్రీలత** కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
**రాఘవేంద్ర** కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
**రాజ్యలక్ష్మి** 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
**శ్రీరామా** - బహుదూర్‌పుర 11.15,2.30,5.45,9.00
**స్వప్న** కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15
**BRహైటెక్** - మాదాపూర్ 11.00,2.45,6.00,9.45
**విమల్** ఎ/సి - బాలానగర్ 10.45,2.15,5.45,9.15
**ప్రశాంత్** ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.00,5.45,9.00
**గెలాక్సి** 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
**సాయిరంగ** - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
**శ్రీరమణ** కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
**మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.006.00,9.00
**ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
**శ్రీదేవి** ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
**శ్రీలక్ష్మి** కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
**సెన్సేషన్** సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00
INIARA CINEMAS **రామకృష్ణ** 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30
**శ్రీసాయిపూజ** - సూరారం 11.00,2.00,6.00,9.00
MUKTA A2 **రామకృష్ణ** 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15
**రుక్మిణి** ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15
**సంతోష్** - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
**శివరంజని** - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
**జ్యోతి** ఎ/సి - ఐడిఎంబొల్లారం 11.00,2.00,6.00,9.00
**రంగా** ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
**శ్రీప్రేమ** ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
**ముకుంద్** ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
**సుష్మ** ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
**కళ్యాణి** ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

**దేవి** 70 ఎ/సి - వరంగల్
**నర్తకి** 70 ఎ/సి - ఖమ్మం
**నటరాజ్** - ఆదిలాబాద్
**రాజా** ఎ/సి - కరీంనగర్
**గంగినేని** ఎ/సి - మెదక్
**వెంకటాద్రి** - మహబూబ్‌నగర్
**రామకృష్ణ** - బెల్లంపల్లి
**తిరుమల** - సిసిసి క్రాస్ రోడ్స్
**శ్రీనివాస** ఎ/సి - జగిత్యాల
**రాజేష్** ఎ/సి - గోదావరిఖని
**లక్ష్మి** 70 ఎ/సి - సిరిసిల్లా
**హరిహర** ఎ/సి - జమ్మికుంట
**సాయికృష్ణ** ఎ/సి - మెట్‌పల్లి
**కిన్నెర** 70 ఎ/సి - కోరుట్ల
**నటరాజ్** - హుజూరాబాద్
**మహేశ్వరి** - కొత్తగూడెం
**శాంతి** ఎ/సి - పాల్వంచ
**విజయ్‌భాస్కర్** - భద్రాచలం
**బాలాజీ** ఎ/సి - సత్తుపల్లి
**సీతారామ** ఎ/సి - ఇల్లందు
**రామకృష్ణ** ఎ/సి - తొర్రూర్
**సత్యభాస్కర్** - మణుగూరు
**వాసవి** ఎ/సి - మధిర
**సితార** ఎ/సి - సంగారెడ్డి
**శ్రీనివాస** ఎ/సి - నర్సాపూర్
**మహేశ్వరి** - సదాశివపేట్
**యాదగిరి** ఎ/సి - గజ్వేల్
**బృందావన్** ఎ/సి - వనపర్తి
**సాయిబాబా** - షాద్‌నగర్
**సత్యలక్ష్మి** ఎ/సి - అచ్చంపేట్
**నవరంగ్** ఎ/సి - గద్వాల్
**శ్రీరామ** - నాగర్‌కర్నూల్
**మనోహర్** - నారాయణ్‌పేట్
**శ్రీదేవి** ఎ/సి - కొత్తకోట
**శ్రీనివాస** ఎ/సి - జడ్చర్ల
**వెంకటేశ్వర** - కొల్లాపూర్
**పార్థసారథి** - కల్వకుర్తి
**భువనేశ్వరి** ఎ/సి - ఐజా
**రఘునాథ** - దేవరకద్ర
**రాఘవేంద్ర** - మక్తాల్
**వెంకటేశ్వర** - నారాయణ్‌ఖేడ్
**ముకుంద్** ఎ/సి - మేడ్చల్
**శ్రీనివాస** ఎ/సి - కోదాడ
**నవ్య** ఎ/సి - సూర్యాపేట
**రామకృష్ణ** - నకిరేకల్
**సాయిబాబా** - హుజూర్‌నగర్
**శ్రీనివాస** - చౌటుప్పల్
**దేవి** ఎ/సి - నిజామాబాద్
**ప్రియా** ఎ/సి - కామారెడ్డి
**బృందావన్** - ఆర్మూర్
**శైలజా** ఎ/సి - వికారాబాద్
**శాంతమహల్** - తాండూర్
**లక్ష్మి** ఎ/సి -శంకర్‌పల్లి
**మణికంఠ** ఎ/సి - చేవెళ్ళ
**స్వర్ణ** కళామందిర్ - జనగాం
Fully Renovated with 2K Projection with Luxury seats
**భవాని** ఎ/సి - ఖాజీపేట్
**రాంరాజ్** - నర్సంపేట్
**ఆనంద్** - భూపాల్‌పల్లి
**వెంకటరామ** - మహబూబాబాద్
**మహాలక్ష్మి** - స్టేషన్‌ఘన్‌పూర్
**లక్ష్మి** 70 ఎ/సి - మర్రిపెడ
**కాకతీయ** - పరకాల
**సందీప్** ఎ/సి - గంగావతి
**బాలాజీ** ఎ/సి - సత్తుపల్లి
**యాదగిరి** ఎ/సి - గజ్వేల్
**సంగీత** 70 ఎ/సి - పెద్దపల్లి
**మహేశ్వరి** ఎ/సి - ఆర్మూర్
**శ్రీనివాస** ఎ/సి - భీంగల్
**రాజశ్రీ** 70 ఎ/సి - రాయకల్
**శ్రీదేవి** 70 ఎ/సి - చర్ల
**వెంకటేశ్వర** - తిరుమలగిరి

# లంబోదరుడికి విశేష పూజలు



దేవరకొండలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న డీఎస్పీ రవికుమార్ తదితరులు

**దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని వాసవీ కన్యాకపరమేశ్వరి దేవాలయంలో మంగళవారం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన శ్రీవేమా సుబ్రమణ్యంగుప్తా, జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ, డీఎస్పీ రవికుమార్, సీఐ రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పానగంటి మల్లయ్య, నీల పాండరయ్యలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు అతిధులను ఘనంగా సన్మానించారు. ఖిల్లా బజార్‌లో నెలకొల్పిన గణేష్ విగ్రహానికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఖిల్లాలోని చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో చాపల శ్రీనివాస్, అశోక్‌రావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**చండూరు:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా మంగళవారం ఐదో రోజున మంటపాల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. తాస్కానిగూడెంలో వంగూరి నగేష్‌యాదవ్ దంపతులు, భవానీనగర్‌లో కల్లెట్ల బిక్షమయ్య దంపతులు, అయ్యప్పనగర్‌లో వడ్డెపల్లి గోపాల్ గౌడ్ దంపతులు పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా పలు మంటపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో బోయపల్లి రోషయ్య, బోయపల్లి హన్మంతు, పాలకూరి సత్తయ్య, పాలకూరి శంకర్, బొమ్మగోని సైదులు పాల్గొన్నారు

**మునుగోడు రూరల్ :** మునుగోడు మండలంలోని చీకటిమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్‌లో సూర్యయూత్ క్లబ్ లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోలగోని భాస్కర్ గౌడ్, మాదగోని యాదయ్య గౌడ్, పోలగోని స్వామి గౌడ్, గండు వెంకన్న గౌడ్, మాదగోని సైదులు గౌడ్, పోలగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.

**నాంపల్లి:** గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని గ్రామాల్లో నెలకొల్పిన లంబోదరుడు విశేష పూజలు అందుకున్నాడు. నిర్వాహకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. దామెర గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లోని మండపాల వద్ద రాత్రివేళల్లో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తుల సందడి నెలకొంది. కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు దామెర రమేష్, వెంకన్న, ఉత్తరయ్య, మంగి మహేష్, నక్క కృష్ణ, తల్లోజు నర్సింహాచారి, దామెర ఇలేంధర్, వీరమళ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



చండూరులో గణేష్ విగ్రహం వద్ద పూజలు చేస్తున్న మహిళలు



మునుగోడులో పూజలు చేస్తున్న భక్తులు



నాంపల్లి మండలం దామెరలో అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

# పెండ్లిపాకల ప్రాజెక్టును పరిశీలించిన ఆర్డీవో



ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఆర్డీవో

**కొండమల్లేపల్లి :** గణేష్ నిమజ్జనానికి కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామపంచాయతీలో మంగళవారం దేవరకొండ ఆర్డీవో లింగ్యానాయక్ కొండమల్లేపల్లి తహసీల్దార్ కిరణ్మయితో కలిసి పెండ్లిపాకల ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ, కొండమల్లేపల్లి మండల పరిధిలో నెలకొల్పిన గణేష్ విగ్రహాలను పెండ్లిపాకల ప్రాజెక్టులో నిమజ్జనం చేయడానికి సన్నహాలు చేస్తున్నామని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులు చూపించిన ప్రాంతాల్లో గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ ప్రకాష్, కానిస్టేబుల్ మంగ్యానాయక్ తదితరులు ఉన్నారు.

## పనిచేసిన ఉద్యోగులకు గుర్తింపు ఉంటుంది

**దేవరకొండ :** ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, పదవీ విరమణలు సహజమని, కాని అంకితభావంతో పనిచేసినపుడు ప్రజల్లో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ఆర్డీవో లింగ్యానాయక్ అన్నారు. బదిలీపై కేతేపల్లికి మండలానికి వెళ్తున్న తహసీల్దార్ గణేష్‌నాయక్‌ను స్థానిక విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ దేవరకొండ తహసీల్దార్‌గా గణేష్‌నాయక్ ఉత్తమ సేవలు అందించాడని తెలిపారు. అనంతరం గణేష్‌నాయక్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవరకొండ నూతన తహసీల్దార్ వెంకటేశ్వర్లు, గణేష్‌నాయక్, డిప్యూటీ తహసీల్దార్ హర్షద్, రెవెన్యూ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు ఎండీ అయూబ్, సిరాజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



సన్మానసభలో మాట్లాడుతున్న ఆర్డీవో లింగ్యానాయక్

# గణేష్ మండపాల నిర్వాహకులతో నేడు సమావేశం

**నల్లగొండ కల్చరల్:** సెప్టెంబర్ 3న నల్లగొండ పట్టణంలో జరిగే గణేష్ నిమజ్జన యాత్ర ప్రశాంతం గా నిర్వహించుకునేందుకు విగ్రహ కమిటీ నిర్వాహకులతో బుధవారం సాయం త్రం 4గంటలకు స్థానిక బండారు గార్డెన్‌లో సమావేశం ఏర్పాటు చేసినట్లు గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు బం డారు ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఉత్సవ సమితి కార్యాలయం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం, రాబోయే రోజుల్లో మరింత విస్తృతంగా మట్టి గణనాథులను ప్రతిష్ఠించే విధంగా ప్రోత్సహించడం, మట్టి గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించిన మండప నిర్వాహకులకు రూ.3016 ప్రోత్సహక బహుమతి అందించనున్నట్లు తెలిపారు. సమావేశానికి కలెక్టర్ గౌరవ్ ఉప్ప ల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీశ్రీనివాస్, పర్యావరణ వేత్తలు హాజరవుతున్నారని, విగ్రహ కమిటీ సభ్యులు హాజరై విజయవం తం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు కంకణాల నాగిరెడ్డి, బొజ్జ శేఖర్, మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, బొజ్జ నాగరాజు, రావుల శ్రీనివాస్‌రెడ్డి, మాతం గి అమర్, మజ్జి శంకర్, గుండగోని వెంకన్న, దినేష్, శ్రీనివాస్‌గౌడ్, వీరాచారి పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పనులు పూర్తిచేయాలి : ఎమ్మెల్యే



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**దేవరకొండ :** మిషన్ భగీరథ పనులు నవంబర్ నాటికి పూర్తిచేసి నియోజకవర్గ ప్రజలకు ఇంటింటికి సురక్షిత తాగునీరు అందించాలని ఎమ్మెల్యే రమావతు రవీంద్రకుమార్ అధికారులను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గంలోని 455 ఆవాసాలకు నీరు అందించేందుకు రూ.88 కోట్ల వ్యయంతో మిషన్ భగీరథ పనులు జరుగుతున్నాయన్నారు. పనులు వేగవంతంగా జరిగేలా సమగ్ర యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి అమలుపరచాలని అధికారులను కోరారు. ఇప్పటివరకు 80 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ సంపత్‌రెడ్డి, డీఈ శ్రీధర్‌రెడ్డి, ఏఈలు లింగం, సురేష్ పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

## సీఎం సహాయనిధి పేదలకు వరం

ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరమని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండలో చందంపేట మండలం కొత్తతండాకు చెందిన రమావతు సోమికి మంజూరయిన సీఎం సహాయనిధి చెక్కును అందజేసి మాట్లాడారు. ఆపదలో ఉన్న వారికి వైద్యచికిత్సలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సిరందాసు కృష్ణయ్య, బోయపల్లి శ్రీనివాస్, మల్లారెడ్డి, వెంకట్రాములు, వేములరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాక్షర భారత్ ఉద్యోగుల వేతనాలు విడుదల చేయాలి

**నిడమనూరు:** సాక్షర భారత్‌లో పని చేస్తున్న ఎంసీవో, వీసీవోల వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఉద్యోగుల సం ఘం జిల్లా ఉపాధ్యక్షుడు, ఎంసీవో బత్తిని రామలింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట రాష్ట్ర క మిటీ పిలుపు మేరకు వయోజన విద్య, సాక్షర భారత్ ఆధ్వర్యంలో ఎంసీవో, వీసీవోలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీసీవోలు జానయ్య, రూపని శ్రీనయ్య, ఈదయ్య, ప్రవీణ్, విజయలక్ష్మి, జ్యోతి, లక్ష్మి, స్వాతి, రాధ, ఆయా గ్రామాల సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలకు ఆధార్ తప్పనిసరి

**నాగార్జునసాగర్:** సీఎం కేసీఆర్ దసరా కానుకగా ఆడపడుచులకు ఇస్తున్న బతుకమ్మ చీరల కోసం 18 సంవత్సరాలు నిండిన మహిళలు రేషన్ దుకాణాల్లో ఆధార్ నంబర్‌ను నమోదు చేసుకోవాలని జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షుడు భోనగిరి దేవేందర్ అన్నారు. మంగళవారం ఆయన సాగర్ పైలాన్‌కాలనీలో రేషన్ దుకాణంలో మహిళలు ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దసరా కానుకగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందించడంతో చేనేత కార్మికులకు చేతి నిండా పని దొరుకుతుందన్నారు. నేతన్నలకు ఉపాధి కల్పించాలనే ఉద్ధేశంతోనే కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఆయన వెంట టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్‌జీ ఉన్నారు.

## ● కరాటేలో గౌతమి విద్యార్థుల ప్రతిభ



నకిరేకల్‌లో విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

**నకిరేకల్:** హైదరాబాద్ అంబర్‌పేట జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో ఈనెల 27న జరిగిన 33వ జాతీయ షోటోకాన్ కరాటే పోటీల్లో పట్టణంలోని గౌతమి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. టి.లక్ష్మి, శ్రీహర్షిణి, సాత్విక్‌లు బంగారు, సాయిపూజిత, సాహితి, అంజి, సింధులు వెండి పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ బత్తుల వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ షేక్ ఉమర్, జిల్లా కరాటే అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అంతటి సోములు, మాస్టర్ రాచకొండ విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ● బాలల హక్కుల కార్పొరేషన్ చైర్మన్ పూజలు



చెర్వుగట్టులో అంజన్‌రావుకు ఆశీర్వచనం చేస్తున్న ప్రధానార్చకుడు

**చెర్వుగట్టు (నార్కట్‌పల్లి):** మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కార్పొరేషన్ చైర్మన్ పోనుగోటి అంజన్‌రావు, వనస్థలిపురం కార్పొరేటర్ జిట్ట రాజశేఖర్‌రెడ్డిలు మంగళవారం పూజలు చేశారు. మహామంటపంలో ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ స్వామివారి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు పాశం అనంతరెడ్డి, వంగాల యాదగిరిరెడ్డి, పాశం వెంకటరమణారెడ్డి, దేవస్థాన ఈవో సైకం అంజనారెడ్డి, దేవాలయ సిబ్బంది ఉన్నారు.

## ● పీఆర్టీయూ మండల నూతన కార్యవర్గం



వెంకట్‌రెడ్డి



శ్రీనివాస్

**కేతేపల్లి:** పీఆర్టీయూ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కార్యదర్శిగా తన్నీరు శ్రీనివాస్ గౌరవాధ్యక్షుడిగా ఓలేటి రాధాకృష్ణమాచార్యులు, అసోసియేట్ అధ్యక్షులుగా అక్కెనపల్లి ఆంజనేయులు, కన్నె శివయ్య, ఉపాధ్యక్షుడిగా ఒగ్గె కృష్ణ, టి.డేవిడ్, కార్యదర్శులుగా నిమ్మశెట్టి భిక్షమయ్య, అంబటి గోపి, మహిళా ఉపాధ్యక్షురాళ్లుగా ఎ.నాగమణి, వి.సునీత, మహిళా కార్యదర్శిగా కొండ లక్ష్మి, ప్రచార కార్యదర్శి కోనేటి వెంకటయ్యలు ఎన్నికైనట్లు సంఘం జిల్లా నాయకుడు ఎం.నిరంజన్‌రెడ్డి తెలిపారు.

## ● గణేష్ నిమజ్జనం స్థలాన్ని పరిశీలించిన అధికారులు

**శాలిగౌరారం:** వినాయక నిమజ్జనం కోసం శాలిగౌరారం ప్రాజెక్ట్‌ను మంగళవారం తహసీల్దార్ ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ శ్రీరాముల అయోధ్య పరిశీలించారు. శాలిగౌరా రం ప్రాజెక్ట్ కుడివైపున అలుగు వద్ద నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. విద్యుత్ లైట్లు, గజఈతగాళ్లను అందుబాటులో ఉంచుతామన్నారు. బైరవునిబండ రోడ్డులో యాదవుల గుడి వద్ద స్థలాన్ని ఎం పిక చేశారు. నిబంధనలు పాటించి గణేష్ శోభాయాత్రను ప్రశాం తం గా నిర్వహించు కోవాలని కోరారు. ట్రాన్స్‌కో ఏఈ కట్ట సంజీవ, సర్పంచ్ గుండ్ల వెంకన్న, ఆర్ఐ నరేష్, మత్స్య పారిశ్రామిక సంఘం కార్యదర్శి పడాల రాములు, డైరెక్టర్ పడాల సైదులు వారి వెంట ఉన్నారు.

## ● యువజన సంఘాల నియోజకవర్గ కన్వీనర్‌గా నవీన్



నవీన్

**శాలిగౌరారం:** తుంగతుర్తి నియోజకవర్గ తెలంగాణ యువజన సంఘాల సమితి కన్వీనర్‌గా శాలిగౌరారం మండలం గురజాల గ్రామానికి చెందిన భట్టు నవీన్‌ను నియమించినట్లు ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షు డు లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ జిల్లాలో యువజన సంఘాల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలుతెలిపారు.

# మురికి గుంతలతో పరేషాన్









నల్లగొండ పట్టణంలోని సూర్యవంశీ కాలనీ, చైతన్యపురి, నీలగిరి కాలనీల్లో వర్షపునీరు వెళ్లడానికి డ్రెయినేజీలు లేక ఖాళీ స్థలాల్లో వరదనీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. ఇక్కడే పందులు కూడా తిరుగుతున్నాయి. అందమైన భవంతుల మధ్య అపరిశుభ్ర వాతావరణం చూడడానికి స్థానికులకు ఇబ్బందిగా అనిపిస్తోంది. అధికారులు పట్టించుకుని డ్రెయినేజీలు నిర్మించాలని, పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని స్థానికులు కోరుతున్నారు. విష జ్వరాలనుంచి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులతో నేడు సమావేశం





సమావేశంలో మాట్లాడుతున్న ఉత్సవ సమితి అధ్యక్షుడు బండారు ప్రసాద్

**నల్లగొండ కల్చరల్:** సెప్టెంబర్ 3న నల్లగొండ పట్టణంలో జరిగే గణేష్ నిమజ్జన యాత్ర ప్రశాంతం గా నిర్వహించుకునేందుకు విగ్రహ కమిటీ నిర్వాహకులతో బుధవారం సాయంత్రం 4గంటలకు స్థానిక బండారు గార్డెన్‌లో సమావేశం ఏర్పాటు చేసినట్లు గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు బండారు ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఉత్సవ సమితి కార్యాలయం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం, రాబోయే రోజుల్లో మరింత విస్తృతంగా మట్టి గణనాథులను ప్రతిష్ఠించే విధంగా ప్రోత్సహించడం, మట్టి గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించిన మండప నిర్వాహకులకు రూ.3016 ప్రోత్సాహక బహుమతి అందించనున్నట్లు తెలిపారు. సమావేశానికి కలెక్టర్ గౌరవ్ ఉప్ప ల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీశ్రీనివాస్, పర్యావరణ వేత్తలు హాజరవుతున్నారని, విగ్రహ కమిటీ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు కంకణాల నాగిరెడ్డి, బొజ్జ శేఖర్, మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, బొజ్జ నాగరాజు, రావుల శ్రీనివాస్‌రెడ్డి, మాతం గి అమర్, మజ్జి శంకర్, గుండగోని వెంకన్న, దినేష్, శ్రీనివాస్‌గౌడ్, వీరాచారి పాల్గొన్నారు.

### చర్లపల్లిలో అన్నదానం

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చర్లపల్లిలోని 40వ వార్డులో గల మార్కండేయ ఆలయం వద్ద గల గణేష్ మండపంలో మంగళవారం పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బండారు ప్రసాద్, కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు బద్దం నగేష్, నాయకులు రాపోలు భాస్కర్, సుధాకర్, టి.రాజు, విజయ్, రవి, మురళి పాల్గొన్నారు.

### ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

**రామగిరి:** ప్రస్తుతం ప్రతి ఒక్కరూ బిజీగా మారిన ఈ రోజుల్లో ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని 5వ వార్డు కౌన్సిలర్ మొరిశెట్టి నాగేశ్వర్‌రావు అన్నారు. ఆ వార్డులో విజయ గణపతి దేవాలయ ఆవరణలో ప్రతిష్ఠించిన వినాయకుడి మండపం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు నంద్యాల వీరబ్రహ్మానందరెడ్డి, శివ, రాము, వెంకన్న, సతీష్, శ్రీరాములు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

**తిప్పర్తి :** ప్రతి ఒక్కరూ భక్తి భావం, క్రమ శిక్షణను పెంపొందించుకుంటే సమాజానికి మేలు జరుగుతుందని ఎస్ఐ శివకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని నూకలవారిగూడెంలో జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జనని పౌండేషన్ అధ్యక్షుడు బద్దం సుధీర్, నాగరాజు, శివ, సత్యానారాయణ, జావెద్, సంతోష్, వెంకన్న, సైదులు, రమేష్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## రైతుల పరిహారం పైరవీకారుల అకౌంట్లకు మళ్లింపుపై చర్యలు

నల్లగొండ రూరల్ : చండూరు మండలం గట్టుప్పల్ గ్రామంలో 2013-14లో అతివృష్టి కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించడంలో అక్రమాలు జరిగాయని మంగళవారం జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండా శ్రీశైలంలు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు చెల్లించాల్సిన నష్ట పరిహారం పైరవీకారుల బ్యాంక్ అకౌంట్లలోకి మళ్లించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొల్లు వసంతకుమార్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేటు అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

**నల్లగొండ రూరల్:** ప్రైవేటు అధ్యాపకుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని టీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ చుక్కా సైదులు అన్నారు. మంగళవారం లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని వినాయకునికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కర్నె శ్రీనివాస్, బొజ్జ విష్ణువర్ధన్, యాదగిరి, వినయ్ పాల్గొన్నారు.

## నిధుల మంజూరుపై హర్షం

**నల్లగొండ రూరల్:** నల్లగొండ మండలంలోని పలు గ్రామాల అభివృద్ధికి నిధుల మంజూరికు కృషి చేసిన ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బాక నర్సింహారెడ్డికి జడ్పీటీసీ రాధాలింగస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.3కోట్ల81లక్షలతో బీటీ రోడ్డుగా చర్లపల్లి-రాములబండ వరకు 8.2 మీటర్లు, రూ.1కోటి30లక్షలతో గుండ్లపల్లి-అనంతారం వయా దైదవారిగూడెం మీదుగా నల్లగొండకు 3 కిలో మీటర్లు, రూ.1కోటి82లక్షలతో బుద్ధారం-అన్నెపర్తికి 4.6 మీటర్లు బీటీ రోడ్డుగా, రూ.2కోట్ల13లక్షలతో తొరగల్లు-ముశంపల్లి వరకు 5.7 కిలో మీటర్లు రోడ్లు వేసేందుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు.

## వెంకట్‌రెడ్డి మృతికి సీపీఐ సంతాపం

**నల్లగొండ విద్య:** సీపీఐ సీనియర్ నాయకుడు పీఏపల్లి మండలం పులిచర్ల గ్రామ నివాసి కంకణాల వెంకట్‌రెడ్డి మృతికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి పల్లా నర్సింహారెడ్డిలు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాల్లో వెంకట్‌రెడ్డి ముందుండేవారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.

## బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి : ముత్తినేని వీరయ్య





సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్య

**రామగిరి:** రాష్ట్రంలోని 31 జిల్లాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులన్ని వికలాంగ సంక్షేమ శాఖ ద్వారా భర్తీ చేయాలని టీపీసీసీ వికలాంగుల విభాగ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా ఖాళీలను భర్తీ చేస్తే నిరుద్యోగ వికలాంగులకు న్యాయం జరగడంతోపాటు దళారుల చేతుల్లో మోసపోయే అవకాశముండదన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ లతీఫ్, విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్ గౌడ్, నాయకులు కిన్నెర శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, శంకర్, కిరణ్, నాగిరెడ్డి, గురుస్వామి ఉన్నారు.

# ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



గణేష్ మార్కెట్‌లో మూషిక వాహన సేవ నిర్వహిస్తున్న దృశ్యం

**మిర్యాలగూడ టౌన్ :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం గణేష్ మార్కెట్‌లో స్వామివారిని మూషిక వాహనసేవలో పూజించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ చైర్మన్ తిరుగనరు శ్రవన్‌కుమార్ మాట్లాడుతూ 42వ వార్షికోత్సవం సందర్బంగా నవరాత్రులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాగబండి విశ్వనాథం, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర అపార్టుమెంట్‌లో..

మంగళవారం మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరి దేవి పూజ నిర్వహించి వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొడిదల శివరాంరెడ్డి, దండ పిచ్చిరెడ్డి, అత్తి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, చవ్వా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## అన్నదానం

వినాయక చవితి వేడుకల్లో భాగంగా పట్టణంలోని 10వ వార్డులో స్థానిక కౌన్సిలర్ నూకల కవిత వెణుగోపాల్ రెడ్డి, తిప్పర్తి పరిపూర్ణాచారి-నిర్మల, బోయపల్లి నర్వోత్తంరెడ్డి-లహరి, కంచర్ల విద్యాసాగర్-భారతి, మామిడాల శ్రీనివాస్-గీతాదేవి, మాలి రమేష్-గౌతమి పాల్గొనగా ఎదుళ్ల జాన్‌రెడ్డి రాగిణి దంపతులు, వెంకట్‌రెడ్డి విజితలు అన్నదానం చేశారు. శాంతినగర్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ కరీమ్ హాజరయ్యారు.

## గణేష్ లడ్డుకు పెరిగిన డిమాండ్

**మిర్యాలగూడ :** పట్టణంలోని 1వ వార్డు సరస్వతినగర్ సిద్ది వినాయక లడ్డుకు ప్రతి ఏటా రూ. 20వేల నుంచి 30వేల వరకు ధర పలికే గణేష్ లడ్డుకు ఈ సారి మరింతగా పోటీ నెలకొంది. మంగళవారం నిర్వహించిన లడ్డు వేలం పాటలో రెసిడెన్సీకి చెందిన యాగంటి ధనలక్ష్మి శ్రీనివాసులు చౌదరి గణేష్ లడ్డును రూ.33వేలకు దక్కించుకున్నారు. వినాయక కలశం వేలానికి సైతం పోటీ పెరగడంతో కలశం రూ. 19వేలకు 1వ వార్డు కౌన్సిలర్ శాగ జయలక్ష్మి జలందర్‌రెడ్డి దక్కించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శాగ జలందర్ రెడ్డి, కమిటీ నిర్వహకులు పాదూరి లింగారెడ్డి, అల్లుబెల్లి కృష్ణారెడ్డి, పూనాటి తిరుపతిరావు, కొండయ్య, రమణయ్య, నాగేశ్వరరావు, ప్రకాశ్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, రెడ్డి పాల్గొన్నారు.

**నిడమనూరు:** మండల కేంద్రంలోని గండయ్యబజార్‌లో మహాగణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉత్సవ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. పంచమ రాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మందడి నాగార్జున్‌రెడ్డి, ఆర్ఐ కల్పన, ఏఎస్ఐ జయానందం, ఉత్సవ కమిటీ నిర్వాహకులు కాలె మస్తాన్‌రావు, మంచికంటి శాంతికుమార్, గాయకవాడ లక్ష్మినారాయణ, బొమ్ము ఉపెందర్, మిట్టపల్లి రాంబాబు, సోమ జానయ్య, ప్రసాద్, మేకల శంకర్, మాదగోని శివ, చిన్ని, సుగుణమ్మ ఉన్నారు.



నిడమనూరులో..

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**గుర్రంపోడు:** హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్ సేవలు క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని పిట్టెలగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం హిమజ అన్నారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల పీఈటీ వాడపల్లి రవీందర్, చిట్టిపోలు సదానందం, శ్రీనివాస్, కోటిరెడ్డి, పద్మావతి, సుమలత పాల్గొన్నారు.

# సీపీఎస్ ధర్నాను విజయవంతం చేయాలి



మండల కేంద్రంలో పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

**తిరుమలగిరి(సాగర్):** సీపీఎస్ ఫించన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు షేక్ జలీల్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో రాహెల్‌కుమారి, సీతాకళ్యాణి, సుహాసీని, చంద్రకళ, కళ్యాణి, పార్వతమ్మ, జానీ పాషా, నరేందర్, రమేష్, నగేష్‌నాయక్, జానీమియా పాల్గొన్నారు.

# దశరథ మృతి విద్యార్థులకు తీరని లోటు

**మిర్యాలగూడ :** ఉపాధ్యాయ, పాఠశాలల సమస్యల పరిష్కారానికై విశిష్ట సేవలందించిన దశరథనాయక్ అకాల మరణం విద్యారంగానికి తీరని లోటని పీఆర్‌టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. పీఆర్‌టీయూ నాయకులు ఆయన మృతిపై సంతాపాన్ని తెలియజేశారు. దశరథ భౌతికఖాయాకి మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు నివాళులర్పించారు. ఆయన వెంట పీఆర్‌టీయు రాష్ట్ర నాయకుడు రేపాల నరేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, ఉపేందర్‌రెడ్డి తదితరులున్నారు.

# వైద్యులు సమయ పాలన పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రవీనా

**మాడ్గులపల్లి :** పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు సమయ పాలన పాటించి గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని వేములపల్లి ఎంపీపీ రవీనా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాములపాడు గ్రామంలో ఆరోగ్య అభివృద్ధి విషయంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అభివృద్ధిలో భాగంగా 2016-17 సంవత్సరానికి రూ.85వేలు కేటాయించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పద్మ వీరమల్లు, ముత్తమ్మ, వైద్యులు ముస్తాక్ అహ్మద్, శ్రవణ్, ప్రదీప్, ఉపసర్పంచ్ కృపాకర్ రావు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన

**మాడ్గులపల్లి :** మండల పరిధిలోని బొమ్మకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గణపతివారిగూడెంలో రూ.5 లక్షలతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్ పనులకు సర్పంచ్ మారుతి వెంకట్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రోడ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు.

# బతుకమ్మ చీరల కోసం ఆధార్ తప్పనిసరి



ఆధార్ నమోదు కార్యక్రమంలో దేవేందర్

**నాగార్జునసాగర్:** సీఎం కేసీఆర్ దసరా కానుకగా ఆడపడుచులకు ఇస్తున్న బతుకమ్మ చీరల కోసం 18 సంవత్సరాలు నిండిన మహిళలు రేషన్ దుకాణాల్లో ఆధార్ నంబర్‌ను నమోదు చేసుకోవాలని జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షుడు భోనగిరి దేవేందర్ అన్నారు. మంగళవారం ఆయన సాగర్ ఫైలాన్ కాలనీలో రేషన్ దుకాణంలో మహిళలు ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దసరా కానుకగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందించడంతో చేనేత కార్మికులకు చేతి నిండా పని దొరుకుతుందన్నారు. నేతన్నలకు ఉపాధి కల్పించాలనే ఉద్ధేశంతోనే కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఆయన వెంట టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్‌జీ ఉన్నారు.

# ఎంఆర్ టీకా వేయించాలి



బొమ్మకల్‌లో విద్యార్థులకు ఎంఆర్ టీకా వేస్తున్న దృశ్యం

**మాడ్గులపల్లి :** తొమ్మిది నెలల నుంచి పదిహేను సంవత్సరాలలోపు పిల్లలకు ఎంఆర్ టీకాలను వేయించాలని బొమ్మకల్ హెచ్‌ఎం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తట్టు వ్యాధి ప్రాణాంతకమైందని, దాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# అర్హులేన మహిళలను గుర్తించాలి



వివిధ శాఖల అధికారులతో సమీక్షిస్తున్న తహసీల్దార్

**హాలియా:** గ్రామాల వారిగా అర్హులైన మహిళలను గుర్తించి, వారికి సంబంధించిన సమాచారాన్ని అందజేయాలని తహసీల్దార్ హరికృష్ణ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. దసరా సందర్భంగా తెలంగాణ ఆడపడుచులకు సీఎం కేసీఆర్ అందిస్తున్నబతుకమ్మ చీరల పంపిణీపై మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, ఏపీవో వరలక్ష్మి, రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు, మహిళాసమాఖ్య సభ్యురాళ్లు పాల్గొన్నారు.

# సాక్షర భారత్ ఉద్యోగుల వేతనాలు విడుదల చేయాలి



ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న దృశ్యం

**నిడమనూరు:** సాక్షర భారత్‌లో పని చేస్తున్న ఎంసీవో, వీసీవోల వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, ఎంసీవో బత్తిని రామలింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వయోజన విద్య, సాక్షర భారత్ ఆధ్వర్యంలో ఎంసీవో, వీసీవోలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలు, బిల్లులు చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి నెలనెలా వేతనాలు ఇవ్వాలన్నారు. అనంతరం సమస్యలపై ఎంపీడీవో తుంగతుర్తి వెంకటాచారికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వీసీవోలు జానయ్య, రూపని శ్రీనయ్య, ఈదయ్య, ప్రవీణ్, విజయలక్ష్మి, జ్యోతి, లక్ష్మి, స్వాతి, రాధ, ఆయా గ్రామాల సమన్వయకర్తలు పాల్గొన్నారు.




## శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

- మూసాపేట్ 2.40,9.00
- కూకట్‌పల్లి 1.40,10.25
అత్తాపూర్ 1.15,10.20
రాధికా - కాప్రా 1.40PM
- ఉప్పల్ 10.50,4.40,7.25
మల్టీప్లెక్స్ - 2.40,7.15
మాదాపూర్ - 10.40PM
పంజాగుట్ట - 4.00PM

కూకట్‌పల్లి - 10.00,7.30PM
బంజారాహిల్స్ - 7.05PM
కాచిగూడ - 2.05PM
అమీర్‌పేట్ - 1.40PM
కూకట్‌పల్లి - 7.40PM
మల్కాజ్‌గిరి - 4.30PM
అత్తాపూర్ - 4.30PM
- 1.20,7.00,10.15
కోంపల్లి 1.10,7.25PM

దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
ఎల్.బినగర్ - 4.15PM
హన్మకొండ 7.40, 10.40
- నిజామాబాద్ 4.35PM
- వరంగల్ 12.10,3.35,6.45PM
ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

## సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల




రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

పద్మావతి సినీప్లెక్స్ ఎ/సి - కాచిగూడ

మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి

మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
రాధిక ఎ/సి - కాప్రా
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సినీటౌన్ - మియాపూర్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా - చింతల్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఉషాప్రసాద్ - నిజామాబాద్
స్వప్నమాల్ ఎ/సి - బీదర్

షమా సినిమా - జహనుమా
ప్రియా 70 ఎ/సి - మల్లేపల్లి
శ్రీసాయిరాజా - ముషీరాబాద్
యాదగిరి - సంతోష్‌నగర్

సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్
మెట్రో ఎ/సి - బహదూర్‌పుర
యాకుత్ మహల్ డీలక్స్ - యాకుత్‌పుర
మరియు మీ అభిమాన థియేటర్లలలో

**INDRA FILMS RELEASE**

## సూపర్ హిట్ బొమ్మ... 2వ వారం




## దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

ఎ/సి - 1.15,4.15,10.45
ఎ/సి - 1.35,7.20,10.20
బంజారాహిల్స్ 1.50,7.45,11.00
- పంజాగుట్ట 1.45,4.30,10.20
10.30,2.20,4.30,7.35,10.45
ఎ/సి - 2.00,4.35,10.15
ఎ/సి - కాచిగూడ 1.55,8.10
అమీర్‌పేట్ - 1.40,7.40
ఎ/సి - శామీర్‌పేట్ 7.40
కూకట్‌పల్లి 11.30,5.00,10.20
ఎ/సి - 10.35,4.50,11.00
ఎ/సి - 1.30,10.20

కొంపల్లి 10.50,7.00,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ఉప్పల్ 1.20,4.40,10.20
- కూకట్‌పల్లి 4.50,7.50
- అత్తాపూర్ 1.30,10.20
రాధిక - కాప్రా 4.45,10.30
ఎల్.బి.నగర్ - 11.00,4.30
శ్రీదేవి - హన్మకొండ
ఎ/సి - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 షెహెన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

| | | |
|---|---|---|
| జెమిని కాంప్లెక్స్- వరంగల్ | సీతారామా - మణుగూరు | కేజేఆర్ ఎ/సి భువనగిరి |
| సుందర్ మ్యాక్స్ - ఖమ్మం | విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం | విమల్ ఎ/సి - సిరిసిల్ల |
| సాయికృష్ణ - కరీంనగర్ | అలంకార్ - సూర్యాపేట | మురళీ డీలక్స్ - జమ్మికుంట |
| శ్రీనివాస - మహబూబ్‌నగర్ | వెంకటేశ్వర - నల్గొండ | దేవి 70 ఎ/సి - జడ్చర్ల |
| శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్ | రంగా 70 ఎ/సి - వనపర్తి | మహేశ్వరి - నారాయణ్‌పేట్ |
| కృష్ణప్రియ ఎ/సి - కోదాడ | భవాని 70 ఎ/సి - పరిగి | కళాంజలి ఎ/సి - ఇల్లందు |

## SUPER HIT... నేడే చూడండి




## సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
కాచిగూడ - 12.35,5.10,10.00PM
ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
11.10, 8.00 తమిళ్: 4.50,10.30
ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
- కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
షెహన్ షా - చింతల్ 11.30,2.45
- హన్మకొండ 10.30,4.40,7.05
- నిజామాబాద్ 10.40, 4.40PM
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
మహాలక్ష్మి - కొత్తపేట 11.15,2.15
సప్న - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా - కాప్రా 11.00,2.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్
కిన్నెరసాని - ఖమ్మం
సాయికృష్ణ ఎ/సి - కోదాడ
శాంతి ఎ/సి - కామారెడ్డి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శాంతి ఎ/సి - మర్రిపెడ

సాయికృష్ణ ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల
వెంకటేశ్వర - తొర్రూర్
సినీమ్యాక్స్ - జహీరాబాద్
శ్రీనివాస ఎ/సి - తాండూర్

అశోకా - నిజామాబాద్
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
రాజశ్రీ ఎ/సి - రాయకల్
పద్మనాభ - రాయచూర్
శివే 70 ఎ/సి - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్

అపర్ణ 70 ఎ/సి - మాన్వి
శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
లక్ష్మి - మహబూబాబాద్
కృష్ణ టాకీస్ - సత్తుపల్లి

## విజయవంతమైన 6వ వారం




## అంజలి - సికింద్రాబాద్

- కూకట్‌పల్లి
- అమీర్‌పేట్
- కూకట్‌పల్లి
- కొంపల్లి

అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం

శ్రీదేవి మల్టీప్లెక్స్ - హన్మకొండ
గీతా మల్టీప్లెక్స్ - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి




| | | |
|---|---|---|
| లక్ష్మణ్ ఎ/సి - వరంగల్ | జయశ్రీ - నర్సంపేట్ | వెంకటేశ్వర- జోగిపేట్ |
| నర్తకి ఎ/సి - ఖమ్మం | సుజన ఎ/సి - చిట్యాల | సాయిరాం - రామయంపేట్ |
| కళాంజలి - ఇల్లందు | శ్రీనివాస - పెద్దపల్లి | శ్రీనివాస - హుజూర్‌నగర్ |
| మమత - కరీంనగర్ | అంజిరెడ్డి - చౌటుప్పల్ | వెంకట్రామ - నేరేడుచర్ల |
| బాలాజీ - మహబూబ్‌నగర్ | లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి | శ్రీనివాస - కడ్తాల్ |
| వెంకటేశ్వర - కోదాడ | లక్ష్మి ఎ/సి - కోరుట్ల | కమల ఎ/సి - భైంసా |
| SVC దేవి - జనగాం | అచ్చిరెడ్డి - హాలియా | బాలాజీ ఎ/సి - చేర్యాల |

## విజయవంతమైన 6వ వారం




**సుదర్శన్** 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

| | | |
|---|---|---|
| PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.00PM | - కోంపల్లి 4.00PM | - కాప్రా 1.10 |
| PVR - మాదాపూర్ 5.10PM | ఎ/సి - ఉప్పల్ 1.40 | - ఎల్‌బినగర్ 1.30 |
| PVR - పంజాగుట్ట 10.40PM | ఇసిఐఎల్ - 9.15PM | - మియాపూర్ 2.45PM |
| PVR - కూకట్‌పల్లి 12.45,10.30 | INOX - బంజారహిల్స్ 1.50PM | శ్రీదేవి - హన్మకొండ |
| Cinepolis - కూకట్‌పల్లి 2.00PM | - కూకట్‌పల్లి 1.10PM | గీతా - నిజామాబాద్ |
| Cinepolis - మల్కాజ్‌గిరి 2.05PM | - అత్తాపూర్ 10.30 | ఎస్2 సినిమాస్ - వరంగల్ |
| Cinepolis - అత్తాపూర్ 4.00PM | | |

**లక్ష్మీకళా** సినీప్రైడ్ మల్టీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్ 2.30
**మెగా** 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
**జ్యోతి** 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
**విశ్వనాథ్** 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
**శ్రీసాయిరాం** 70 ఎంఎం ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
**వెంకటసాయి** 70 ఎంఎం ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | SVC రామకృష్ణ - షాద్‌నగర్

**వరంగల్**
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
భారతీయ - వర్ధన్నపేట్

**ఖమ్మం**
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల

**కరీంనగర్**
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
రాజశ్రీ ఎ/సి - రాయకల్

**నిజామాబాద్**
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి

**మహబూబ్‌నగర్**
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
బాబా - నారాయణ్‌పేట్
పరమేశ్వరి - కొత్తకోట

**నల్గొండ**
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
VRDRతిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి

**ఆదిలాబాద్**
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

**మెదక్**
సీతారామ ఎ/సి- సిద్దిపేట

**రంగారెడ్డి**
లక్ష్మి ఎ/సి - తాండూర్




**సప్తగిరి** 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
**రాఘవేంద్ర** 35 - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
**కుమార్** - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
**శ్రీరమణ** కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
**సంతోష్** - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
**అంబ** - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
**విజేత** - బోరబండ 11.00,2.00,6.00,9.00
SVC **మహాలక్ష్మి** - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
**శారద** 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
**SV సినీస్క్వేర్** - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
**సెన్సేషన్** సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
**సెన్సేషన్** ఇన్‌సోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM
**నర్తకి** 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
**ఆరాధన** 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

| | | |
|---|---|---|
| 11.15,2.30,6.15,9.30 | PVR - పంజాగుట్ట 12.00,7.45PM | ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM |
| ఉప్పల్ 10.30,7.30,10.30 | PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40 | కాటేదాన్11.00,2.00,6.00,9.00 |
| కూకట్‌పల్లి 10.00,7.40PM | INOX బంజారాహిల్స్ 11.00,7.40PM | ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM |
| - అత్తాపూర్ 10.30,7.40 | INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM | ఎ/సి - మియాపూర్ 2.30,6.00 |
| ఎ/సి - కాప్రా 7.35PM | ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30 | ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30 |
| - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM | ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20 | హన్మకొండ 10.25,7.40PM |
| ఎ/సి - చింతల్ 2.30 PM | Cinepolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00 | నిజామాబాద్ 1030,7.35,10.40 |
| PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15 | Cinepolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM | SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్ |
| PVR - మాదాపూర్ 11.00,7.45 | Cinepolis అత్తాపూర్ 11.00,5.05PM | ఎస్2 సినిమాస్ - వరంగల్ |
| PVR - బంజారాహిల్స్ 1.00,11.00 | TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM | |
| | Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40 | |

| | | |
|---|---|---|
| తిరుమల - కరీంనగర్ | విశ్వరూ ప - కొత్తగూడెం | అలంకార్ - సూర్యాపేట్ |
| ప్రతిమ - కరీంనగర్ | వేణుగోపాల్ - పాల్వంచ | వెంకట్రామ - వరంగల్ |
| దుర్గ ఎ/సి - జగిత్యాల | సాగర్ డీలక్స్ - మెదక్ | శాంభవి ఎ/సి - కాజీపేట్ |
| శ్రీనివాస - గోదావరిఖని | సంతోష్ - రామాయంపేట | GLOBAL CINEMAS |
| ఆదిత్య ఎ/సి - ఖమ్మం | అశోక ఎ/సి - కల్వకుర్తి | |

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

## సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల




**అంజలి** 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్


| | | |
|---|---|---|
| PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్ | Cinepolis CCPL - మల్కాజ్‌గిరి | రాధిక ఎ/సి - కాప్రా |
| PVR ఎ/సి - మాదాపూర్ | Cinepolis ఎ/సి - అత్తాపూర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| PVR ఎ/సి - బంజారాహిల్స్ | TIVOLI - సికింద్రాబాద్ | సినీటౌన్ - మియాపూర్ |
| PVR ఎ/సి - పంజాగుట్ట | Cine Planet ఎ/సి - కొంపల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| PVR ఎ/సి - కూకట్‌పల్లి | మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ | షా షహెన్‌షా - చింతల్ |
| INOX - బంజారాహిల్స్ | ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ | శ్రీదేవిమాల్ - హన్మకొండ |
| INOX ఎ/సి - కాచిగూడ | సినీస్క్వేర్ఎ/సి - ఉప్పల్ | ఉషాప్రసాద్ - నిజామాబాద్ |
| ఎ/సి - అమీర్‌పేట్ | లక్ష్మీకళ - మూసాపేట్ | ప్రతీమ - కరీంనగర్ |
| ఎ/సి - శామీర్‌పేట్ | జిపిఆర్ - కూకట్‌పల్లి | ఎస్2 ఎ/సి - వరంగల్ |
| Cinepolis ఎ/సి - కూకట్‌పల్లి | ఎంక్యూబ్ - అత్తాపూర్ | |

| | | |
|---|---|---|
| కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం | మయూరి - మంచిర్యాల | భువనేశ్వరిఎ/సి - ఐజా |
| మహేశ్వరి - మహబూబ్‌నగర్ | వెంకటేశ్వర ఎ/సి - మర్రిపెడ | రామకృష్ణ - నాగర్‌కర్నూల్ |
| మహేశ్వరి - నారాయణ్‌పేట్ | రంగా 70 ఎ/సి - వనపర్తి | రాఘవేంద్ర ఎ/సి - మక్తల్ |
| | | మరియు మీ అభిమాన థియేటర్లలో |

శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279

"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హర్రర్ కామెడీ థ్రిల్లర్"

## సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల




| | |
|---|---|
| లక్ష్మీకళ - మూసాపేట్ | PVR సెంట్రల్ - పంజాగుట్ట |
| విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | PVR ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్ |
| మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | ఎ/సి - అమీర్‌పేట్ |
| PVR ఫోరం - కూకట్‌పల్లి | INOX జి.వి.కె. - బంజారాహిల్స్ |

| | | |
|---|---|---|
| రామకృష్ణ ఎ/సి - వరంగల్ | భువనేశ్వరి ఎ/సి - ఐజా | తిరుమల ఎ/సి - ఉట్నూరు |
| శ్రీకృష్ణ 70 ఎ/సి - సత్తుపల్లి | మహేశ్వరి - మహబూబ్‌నగర్ | రాఘవేంద్రా ఎ/సి - మక్తల్ |
| రంగా 70 ఎ/సి - వనపర్తి | లక్ష్మి 70 ఎ/సి - అచ్చంపేట్ | మరియు మీ అభిమాన థియేటర్లలో |

CONTACT: 9154578901

## సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల




| | |
|---|---|
| PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ | ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ |
| PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ |
| PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ |
| PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట | జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ |
| INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్ | రాధిక ఎ/సి - కాప్రా |
| INOX ఎం.పి మాల్ - కాచిగూడ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ | సినీటౌన్ ఎ/సి - మియాపూర్ |
| లియోనియో - శామీర్‌పేట్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| Cinepolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా ఎ/సి చింతల్ |
| Cinepolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి | శ్రీదేవిమాల్ - హన్మకొండ |
| Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ | ఉషాప్రసాద్ - నిజామాబాద్ |
| TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ | ప్రతిమ ఎ/సి - కరీంనగర్ |
| Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి | ఎస్2 సినిమాస్ - వరంగల్ |
| మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో |

# తాగునీటికి ప్రత్యామ్నాయం

**నల్లగొండకు సాగర్ నుంచి, హైదరాబాద్‌కు సింగూరు జలాలు**

**మంగళవారం రాత్రి నుంచే పాటించాలని సీఎం ఆదేశం**

**డిసెంబర్‌కు ఉదయసముద్రం సిద్ధం చేయాలి : మంత్రి హరీష్‌రావు**

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

నాగార్జునసాగర్‌లో నీటి నిల్వలు గణనీయంగా పడిపోయాయి. కర్ణాటక నుంచి నీటి విడుదల లేకపోవడం, సీజన్ ముగుస్తున్నా కృష్ణా పరివాహక ఎకువ ప్రాంతాల్లో భారీ వర్షాలు లేకపోవడంతో తాగునీటి కోసం తహతహలాడే పరిస్థితి. సాగర్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 500 అడుగులకు నీటి నిల్వలు పడిపోవడం, పైనుంచి జలాల రాక జాడలు లేకపోగా, నిత్యం 800 క్యూసెక్యులు బయటికి వెళ్తుండటంతో పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. దీనిపై జిల్లాలోని విపక్షాలు క్రమంగా ఆందోళన బాట పడుతుండగా, మంత్రి జగదీష్‌రెడ్డి రెండు రోజులుగా తాగునీటి సమస్యపై సంబంధిత శాఖాధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారానికి సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్, నల్లగొండ జిల్లాలకు మంచినీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం మంగళవారం సాయంత్రం ఆదేశించారు. సింగూరు నుంచి హైదరాబాద్‌కు నీటిని వదలాలని, నాగార్జునసాగర్ నుంచి అక్కంపల్లి ద్వారా ఉదయసముద్రానికి తాగునీరు ఇవ్వాలని నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు, ఈఎన్‌సీ మురళీధర్‌రావును ఆదేశించారు. సింగూరు నుంచి హైదరాబాద్‌కు, అక్కంపల్లి నుంచి ఉదయసముద్రానికి మంగళవారం రాత్రి నుంచే నీటి విడుదల జరగాలన్నారు. కృష్ణా నదికి ఈసారి వరద నీరు రాలేదని, నాగార్జునసాగర్‌లో నీటి నిల్వ డెడ్ స్టోరేజీ కంటే తక్కువగా ఉందని, ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరముందని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్‌కు సింగూరు నుంచి తాగునీటిని ఇస్తే కృష్ణా జలాలపై ఒత్తిడి తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**డిసెంబర్‌కు ఉదయసముద్రం**

ఉదయసముద్రం ప్రాజెక్టును డిసెంబర్ నాటికి ఎట్టి పరిస్థితుల్లోనైనా పూర్తి చేయాలని అధికారులను మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. 24 గంటలు పనిచేస్తేనే ఈ ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. మంగళవారం జలసౌధలో ఉదయసముద్రంపై ఆయన సమీక్షించారు. పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపి స్పెషల్ డ్రైవ్ చేస్తేనే ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. దీన్ని పూర్తి చేసి 50వేల ఎకరాలకు సాగునీరు అందించాలని, 60 చెరువులను నింపాలన్నారు. అదే విధంగా డిండి బ్యాలెన్సింగ్, పెండ్లిపాకల రిజర్వాయర్లకు చెందిన భూసేకరణ, నిర్మాణ పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. డిండికి మొత్తం 9,800 ఎకరాలు అవసరం కాగా, 5వేల ఎకరాలు సేకరించినట్లు అధికారులు తెలిపారు. రెండు వారాల్లో మిగిలిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి అన్నారు. పెండ్లిపాకల రిజర్వాయర్ పనుల్లో పెండింగ్‌లో ఉన్న భూసేకరణకు సంబంధిత ఏజెన్సీలు ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాలన్నారు. భూసేకరణ వేగవంతానికి ఇరిగేషన్ జేఈ ఒకరికి బాధ్యతలు ఇవ్వాలన్నారు. ప్రతి వారం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమావేశాల్లో పాల్గొనాలని మంత్రి ఆదేశించారు. అవసరం మేరకే భూసేకరణ జరగాలని, అవసరానికి మించి భూసేకరణ జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని మంత్రి తెలిపారు. భూసేకరణ, డిజైన్లు తదితర పనులపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీఈ సునీల్‌ను ఆయన ఆదేశించారు. సమావేశంలో నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ మురళీధర్‌రావు, సాగర్ ప్రాజెక్టు సీఈ సునీల్ పాల్గొన్నారు.



నల్లగొండ ఓల్డ్ సిటీ రహదారిలోని సిమెంటు రోడ్డు చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన మండపంలో అక్కా చెల్లెళ్లతో కొలువుదీరిన గణనాథుడు



కనగల్ మండలం తిమ్మాజీపురంలో పిచుక గూళ్ల గడ్డితో ఇంటర్ విద్యార్థి పెరిక ప్రశాంత్ రూపొందించిన మూడు ఫీట్ల వినాయక విగ్రహం

# మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్

**నల్లగొండ టౌన్:** మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ కాంట్రాక్టర్లు, అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ పథకాన్ని నిర్ణీత సమయానికి ప్రతి ఇంటికీ మంచి నీరు అందించేలా పనులు వేగవంతం చేయాలని సూచించారు. మిషన్ భగీరథ పనుల్లో ఆలస్యం చేస్తే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకునేందుకు సిఫారసు చేస్తానని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. పైప్‌లైన్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, ఓహెచ్‌ఆర్‌ఎస్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు సమన్వయంతో స్ట్రక్చర్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉదయ సముద్రం, టెయిల్ పాండ్, ఏకేబీఆర్, సెగ్మెంట్ల వారీగా పనుల ప్రగతిని ఆయన సమీక్షించారు. సమావేశంలో మిషన్ భగీరథ ఈఈలు సంజీవరెడ్డి, మధుబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పాపారావు, డీఈలు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## • నీలగిరిని ముంచెత్తిన వాన









నల్లగొండను మంగళవారం రాత్రి వర్షం ముంచెత్తింది. ఉదయం నుంచే అడపాదడపా జల్లులు కురవగా, రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో కొద్ది సేపు భారీ వర్షం పడింది. దీంతో వీధులన్నీ జలమయమయ్యాయి. వరద నీటితో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. కొద్దిసేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.